సమావేశము - VI
వాల్యూము - I
సెం. 2

వెల : రూ. 17-00
17 డిసెంబర్, 2016
శనివారం,
(శక సం. 1938,
మార్గశిరం - 4)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


I. ప్రశ్నోత్తరాలు ... 1

II. సభా కార్యక్రమం : ... 14

1. ప్రత్యేక ప్రస్తావన
2. వాయిదా తీర్మాన తిరస్కరణ

III. లఘు చర్చ : ... 15

పెద్దనోట్ల రద్దు - రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము – రెండవ రోజు)

## శనివారం, డిసెంబర్ 17, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: గౌరవ సభ్యులందరికీ నమస్కారం, సభకి స్వాగతం. ఇప్పుడు క్వశ్చన్ అవర్ టేకప్ చేద్దాం.

### I. ప్రశ్నోత్తరాలు

#### రాష్ట్రంలో విషజ్వరాలు

ప్రశ్న నెం.1417(11)

సర్వశ్రీ/శ్రీమతి మహమ్మద్ అలీ షబ్బీర్, ఎం. రంగారెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఆకుల లలిత, ఎం.ఎల్.సి.లు:– గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో వైరల్, డెంగ్యూ, టైఫాయిడ్, ఇతర విషజ్వరాలు కేసుల సంఖ్య పెరుగుతున్న విషయం వాస్తవమేనా ;

(ఆ) ప్రతి సంవత్సరం 10లక్షల తీవ్ర అతిసార వ్యాధి(ఎ&డి) కేసులను నివేదించడం జరుగుతున్న విషయం; సరియైన చికిత్స అందని కారణంగా చాలా మంది రోగులు ప్రాణాలను కోల్పోతున్న విషయం కూడా వాస్తవమేనా ;

(ఇ) అయితే, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి.లక్ష్మారెడ్డి):– (అ) లేదండీ.

(I) 2015లో 2,57,997 టైఫాయిడ్ అనుమానిత కేసులను పరీక్షించడం జరిగింది. వీటిలో 82,987 కేసులను నిర్ధారించడం జరిగింది. 2016లో 2,56,908 టైఫాయిడ్ అనుమానిత కేసులను పరీక్షించడం జరిగింది. వీటిలో 80,240 కేసులను నిర్ధారించడం జరిగింది.

(II) 2016లో ముమ్మర నిఘా కారణంగా, 2015లోని 1,831కేసులతో పోల్చుకుంటే 2,725 డెంగ్యూ కేసులను కనుగొనడం జరిగింది.

(ఆ) లేదండీ. 2016, నవంబరు 30వ తేదీ వరకు మొత్తం 3,51,788 కేసులు నమోదుఅయ్యాయి. ఈ కేసులలో మెదక్ జిల్లాలో ఒక మరణం సంభవించింది.

(ఇ) వివరాలు సభా సమక్షంలో ఉంచడమయింది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు సాధారణంగా ఎప్పుడూ చెప్పిన రీతిగానే లేదండీ, లేదండీ అనట్లుగానే చెప్పారు. ఇది చాలా ముఖ్యమైన విషయం. ప్రభుత్వాసుపత్రుల్లో జ్వరాల విషయంలో గానీ, లేదంటే కార్పోరేట్ ఆసుపత్రుల్లో చేస్తున్న దౌర్జన్యాల పరిస్థితులు, అలాగే గ్రామాల్లోని కార్పోరేట్ ఆసుపత్రులు ఏజెంట్లుగా ఉన్నటువంటి విషయంలో గానీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్ని డెలివరీలు అవుతున్నాయి? ప్రైవేటు ఆసుపత్రుల్లో డెలివరీలు ఎన్ని అవుతున్నాయనే విషయంలో గానీ, ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది చేతులు లేపేస్తున్న సందర్భం. ఆరోగ్య అంశాన్ని మానవతా దృక్పథంతో చూడాల్సిన అంశమని తెలియజేస్తున్నాను. ఉదాహరణకు గాంధీ ఆసుపత్రిలో చూసుకుంటే నిన్ననే సెలైన్ బాటిల్‌లో పురుగు వచ్చిన విషయాన్ని మనం గమనించడం జరిగింది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా) : (ఉపాధ్యాయ నియోజక వర్గం- మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) అధ్యక్షా, ఆరోగ్యానికి సంబంధించిన అంశం మీద లఘు చర్చ పెట్టండి, పూర్తిగా వివరంగా చర్చిద్దాం. అంతేగానీ........... లేదంటే ఆరోగ్యం మీద లఘు చర్చ పెట్టమనండి దానిమీద మాట్లాడుదాము.

మిస్టర్ ఛైర్మన్ : ఆరోగ్యానికి సంబంధించిన ప్రశ్న వచ్చినప్పుడు ఒకటి, రెండు విషయాలు అటూ, ఇటూగా వస్తూ ఉంటాయి. అంత మాత్రం చేత...... దయచేసి ఓపిక పట్టండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఫీవర్ ఆసుపత్రి ఫిగర్స్ ఇచ్చారు. దానికి సంబంధించిన కొన్ని ఫిగర్స్ మాదగ్గర కూడా ఉన్నాయి, వాటిని తమరికి పంపించబోతున్నాను. గాంధీ ఆసుపత్రిలో 1000 పడకలు ఉన్నాయి. కానీ, ప్రతిరోజు దాదాపు 2000 మంది పేషెంట్స్ ఆ ఆసుపత్రికి రావడం జరుగుతోంది. అందులో ఇంటెన్సివ్ కేర్‌లో 24 పడకలు మాత్రమే ఉన్నాయి. కానీ, ప్రతిరోజూ 70 మంది రోగులు ఇంటెన్సివ్ కేర్‌లోకి వస్తుంటారు. అక్కడ డాక్టర్స్ లేరు, పడకల కొరత ఉంది. కనీసం 50 పడకల అవసరం ఉంది. మిగతా 25 పడకలు ఇస్తారని ఇంతకు ముందు ఇదే సభలో చెప్పారు. కానీ, ఇంతవరకూ ఇవ్వలేదు. అలాగే నాల్గవతరగతి ఉద్యోగుల కొరత చాలా ఎక్కువగా ఉంది. రాత్రయితే ఎవరూ ఉండరు. ఎందుకంటే వారి రిక్రూట్‌మెంట్ లేదు. ఈ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినప్పటికీ డాక్టర్స్, నాల్గవతరగతి ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ జీరో. మీరు కూడా ఉద్యోగులకు అధ్యక్షత వహించారు. వీరిని తీసుకోవడం చాలా అవసరం. ఎలాంటి సౌకర్యాలు లేకపోవడం వలన వందలాది రోగులు చనిపోతున్నారు. జనరేటర్స్ పనిచేయడంలేదు. ఒకప్పుడు జనరేటర్స్ పనిచేయకపోవడం వలన ఇంటెన్సివ్ కేర్‌లో ఉన్న 21 మంది చనిపోయారు. అది అందరికీ తెలిసి, అంతర్జాతీయ వార్త అయ్యింది. ఫీవర్ ఆసుపత్రిలో గాని, జజ్జిఖాన, డెలివరీస్ చేసే ఆసుపత్రులలో గాని సౌకర్యాలేమీ లేవు. మీరు త్రీస్టార్ బెడ్స్, కొత్తగా దుప్పట్లు వస్తున్నాయని, ఇంటెన్సీవ్‌కేర్‌ను మారుస్తాము, డాక్టర్స్‌ను, సిబ్బందిని రిక్రూట్ చేస్తామన్నారు. కానీ, అలాంటివేమీ జరుగలేదు. గిరిజన ప్రాంతాలలో జ్వరాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. డాక్టర్స్ ఏమీ పట్టించుకోవడం లేదు. ఎవరూ మందులు ఇవ్వడంలేదు. డాక్టర్స్ వచ్చి పి.జి. పరీక్షలు వ్రాస్తున్నామని సంతకాలు పెట్టి వెళ్లిపోతున్నారని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలియజేయడం జరిగింది. మత్తు డాక్టర్స్ లేక పోవడం వలన ఆపరేషన్స్ అన్నీ వాయిదా వేస్తున్నామన్నారు. ఇది మనందరికి సంబంధించిన విషయం. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకునే ఈ విషయం రాజకీయ కోణంలో ఆలోచించవద్దని ముందే మీకు రెక్వెస్టు చేశాను.

اس کو آپ سیاست سے مت دیکھو۔ ایک انسانی جان کی قیمت کو پہچانو۔ آج انسان مر رہا ہے۔ غریب مر رہا ہے۔ پیسے والے کے لئے تو Corporate Hospitals ہیں، لیکن غریب کے لئے دواخانہ کہاں ہے؟ غریبوں کے لئے یہی دواخانہ ہے۔ تلنگانہ آنے کے بعد یہ دواخانے سنہری دواخانے بنیں گے، لوگ بہت آس لگا کر بیٹھے ہوئے ہیں۔ آج 40% deliveries بھی سرکاری دواخانوں میں نہیں ہو رہی ہیں۔ سے جا کر چیزرنگ کر رہے ہیں اس کا ایک بڑا scandal ہو گیا ہے۔ ہر ایک common lady کو بھی چیزرنگ کر رہے ہیں جس سے اس کے لئے کم سے کم 15,000-20,000 روپے کا بل ہو رہا ہے ہیں۔ لیکن سرکاری دواخانوں میں beds نہیں ہیں تو اسی لئے میں یہ چاہ رہا ہوں کہ آپ اس کے اوپر elaborate discussion کریں اور اگر ضرورت پڑے تو اس کو short discussion میں convert کریں اور فوراً ہاسپٹل کا دورہ کریں۔ وہاں medicines نہیں ہیں، ڈاکٹرس نہیں ہیں۔ دواخانوں میں cleaning نہیں ہے۔ آج ہم کو معلوم ہوا کہ آپ پورا ہاسپٹل گھومتے ہوئے کہاں کچرا ہے، hygenic طور پر دیکھئے۔ شکریہ آپ کا۔ اس لئے منسٹر کو ہم سب لوگوں کو چاہئے کہ تمام بیگلوری میں سرکاری دواخانے جہاں گے، وہاں جا کر دیکھیں کہ کتنی بھیڑ ہوتی ہے کہ patient جا نہیں سکتا۔ Patient کے ساتھ attendant بھی ہے، بیمار ہو جا رہا ہے۔ اس کے لئے آپ اس میں سوچئے۔

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : తమరి కామెంట్స్‌తో ఏకీభవిస్తున్నాను. ఇది చాలా గంభీరమైనటువంటి సమస్య. ముఖ్యంగా విష జ్వరాలైన డెంగ్యూ, మలేరియా వీటిపై ఇచ్చినటువంటి ప్రశ్నకు మంత్రిగారు ఇచ్చిన సమాధానం అది రొటీన్ ప్రాక్టీస్‌లో లేదండి, కాదండి అనే నేపథ్యం. కానీ, ఇది చాలా సీరియస్ ఇష్యూ, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకూ ఏదైనా రికార్డు ఉందంటే అది అత్యధిక విష జ్వరాల రికార్డు. గౌరవ మంత్రిగారికి అనేక సార్లు లెటరు వ్రాయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారి నుండి రిప్లై వచ్చింది గానీ, మంత్రి గారి నుండి రిప్లై రాలేదు. ఇప్పుడు సమయం తక్కువ ఉంది కాబట్టి, ఇవన్నీ చూసి తేదిలతో సహా వారికి పంపిస్తాను. ముఖ్యమంత్రిగారి కార్యాలయం నుండి we are taking measures on this అని సమాధానం వచ్చింది.

జవాబులో డెంగ్యూ మరణాలు ఏమీ లేదండి, కాదండి అని అన్నారు. బోనకల్లు మండలం, రావి నూతల ఊరిలో ప్రపంచ వ్యాప్తంగా సంభవించిన మరణాలు పెద్ద వార్త అయ్యింది. అది చాలా సీరియస్ అంశం, స్థానిక కలెక్టర్ 30 రోజుల వరకు వెళ్లలేదు. అక్కడ ఎలాంటి శుభ్రత పాటించే ప్రోగామ్ లేదు. హెల్త్ క్యాంప్ పెట్టలేదు. ముందస్తు చర్యలు లేవు. రక్త పరీక్షలు లేవు. ఇలాంటివి అనేక పరిస్థితులు ఖమ్మం జిల్లా, బోనకల్లుతో పాటు ఇతర ప్రాంతాలలో కూడా ఉన్నాయి. నేను తరచుగా మూడు, నాలుగు సార్లు స్వయంగా వెళ్లి అధికారులతో మాట్లాడాను. చివరకి అక్కడ నుండి సోనియాగాంధీ గారికి టెలిగ్రామ్ ఇస్తే, ఆమె డైరెక్షన్‌తో మా టీమ్ ఏ.ఐ.సి.సి. నుండి పోవడం జరిగింది. ఇది చాలా సీరియస్ ఇష్యూ కాబట్టి, మీరు చెప్పేది వినాలా, వారు చెప్పేది వినాలా అనేది కాకుండా, ఇది ఒక ఉదాహరణగా ఉండాలని సమాచార హక్కు చట్టంలోకి పోకుండా మీ ద్వారా కోరడం జరిగింది. ఇక్కడ వెల్ టేక్ అనే ఒక స్వచ్ఛంద సంస్థ హైకోర్టులో పిటీషన్ వేస్తే హైకోర్టు మందలించింది.

711 విష జ్వరాల మరణాలు యమ్.జి.యమ్ ఆసుపత్రిలో జరిగితే లేదండీ, కాదండీ... రాష్ట్ర ప్రభుత్వం యొక్క గౌరవం పోతుందనే ఉద్దేశంతో కావచ్చు, కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చే నివేదికలో 36 మాత్రమే ఇస్తారు. నేను ఆ అంకెలలోకి పోవడం లేదు. ఖమ్మం జిల్లాలో సంభవించిన విషజ్వరాలు, డెంగ్యూ మరణాల నిజానిజాలను వాస్తవంలోకి తీసుకురావాలని నేను ఈ సభ ద్వారా వెల్లడిస్తున్నాను. హౌస్ కమిటీ లేదా విజిలెన్స్ ఎంక్వైరీ గానీ వేయండి. వాస్తవాలను మేము రుజువు చేస్తాం. ఒక్క మరణమే జరిగిందని, కాంగ్రెస్ వారు రాజకీయాలు చేస్తున్నారనేటువంటి మాటలు మాట్లాడవద్దు. ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున కేసులు నమోదయ్యాయి. మొత్తం ఈ మూడు నెలల ప్రాసెస్‌పై మీరు విజిలెన్స్ కమిటీ వెయ్యండి. తప్పేమీ లేదు కదా? ఎన్ని మరణాలు జరిగినవి, ఎందుకు జరిగినవి, ఎవరి నిర్లక్ష్యం, డి.ఎమ్. అండ్ హెచ్.ఓ. పరిస్థితి ఏమిటి? కలెక్టర్ ఏమి చేశారు, అధికారులు వెళ్లారా, లేదా అనేదానిని అక్కడ జరిగినటువంటి పరిస్థితుల మీద విచారణ జరిపించండి.

మేము ప్రశ్న ద్వారా వచ్చింది ఎందుకంటే గౌరవ ఛైర్మన్ గారు చెప్పినట్లు రాష్ట్రానికి మేలు జరగాలని. ఆరోగ్య శాఖ ఎప్పుడూ రోగులకు చికిత్స చేయాలి. కానీ, ఆరోగ్య శాఖనే రోగి అయితే మేము ఎవరికి చెప్పుకోవాలి. దయచేసి రోగులను దృష్టిలో ఉంచుకుని స్పష్టంగా సమాధానం చెప్పండి. ఆరోగ్య శాఖనే రోగి అయితే, రోగులకు చికిత్స భగవంతుడు ఇవ్వాలా? మీరు ఉన్నది ఎందుకు? ఈ రాష్ట్రంలో ఆరోగ్యశాఖనే పేషెంట్ అయ్యింది.

(అంతరాయం)

శ్రీమతి ఆకుల లలిత: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్స్, సిబ్బంది లేరు. ఇప్పుడు గిరిజన ప్రాంతాలలో చాలా విష జ్వరాలు వస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా సిబ్బంది ఎవరూ లేకుండా, మందులు లేకుండా ఖాళీగా ఉన్నాయి. పరిస్థితి చాలా దారుణంగా ఉంది. బీద వారైన స్త్రీలు డెలివరీకు వెళ్లితే ఆపరేషన్ చేయ్యాలని చెప్పడం జరుగుతుంది. వారు ఆర్థికంగా తట్టుకునే పరిస్థితి లేదు. దీని మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి: అధ్యక్షా, ఈ రోజు ప్రైవేటు ఆసుపత్రులలో మందులు ఇవ్వడం విషయం గానీ, పరీక్షలు చెయ్యడం విషయాలు చాలా దారుణంగా ఉన్నాయి. కనీసం రోగులను అడ్రస్ చేసే పరిస్థితులైతే ప్రభుత్వ ఆసుపత్రులలో పర్వాలేదు. కానీ, ప్రైవేటు ఆసుపత్రిలో అయితే ఆ విధంగా లేదు. నేను గాల్ బ్లాడర్‌లో రాళ్లు తీయించుకోవడానికి ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లితే, సర్జరీ చేయడానికి తొమ్మిది నెలలు పట్టింది. కోలుకోవడానికి చాలా పరీక్షలు చేయవలసి వచ్చింది. ఆరోగ్య శాఖా మంత్రి గారికి ఎన్నో సందర్భాలలో చెప్పాము. ఏదైనా ఆపరేషన్ థియేటర్లలో స్టెరిలైజేషన్ తరువాతనే ఉపయోగించాలి.

రోగులు అంతా బాగుండనే ఉద్దేశ్యంతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లితే నియంత్రణ లేకుండా పోయింది. డబ్బు విషయంలో ప్రైవేటు ఆసుపత్రులలో పది రూపాయలతో బాగయ్యేది ఉంటే పదివేలకు తక్కువ తీసుకోవడంలేదు. ఇదొక దోపిడి వ్యవస్థగా మారిపోయింది. ఇంతకు ముందు కూడా తమరి దృష్టికి తీసుకొచ్చాం. ప్రైవేటు ఆసుపత్రుల మీద ఒక కమిటీ వేసి విచారణ జరిపించమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులకు ప్రభుత్వం భూములు ఇచ్చింది. ఉదాహరణకు అపోలో ఆసుపత్రికి 35 ఎకరాల భూమి ఇచ్చింది.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు: (స్థానిక సంస్థలు, హైదరాబాద్) అధ్యక్షా, మీకందరికీ తెలుసు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ అనేవి వాతావరణ పరిస్థితులు మారినప్పుడు చాలా చోట్ల వస్తుంటాయి. ఈ డెంగ్యూ ఫీవర్‌కు ముందు జాగ్రత్త చర్యలు ఏమి తీసుకుంటున్నారనేది మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. Prevention is better than cure అన్నారు. సాధారణంగా వాతావరణ పరిస్థితులు మారినప్పుడు, వర్షాకాలం వచ్చినప్పుడు ఇలాంటి విషజ్వరాలు వస్తుంటాయి.

కాబట్టి ప్రభుత్వం ఏవిధంగా ముందు జాగ్రత్త చర్యలు చేపడుతుందనేది ముఖ్యం. మిత్రులు చెప్పినట్లు ఖమ్మం జిల్లా, బోనకల్లు మండలంలో సుమారు 12 మంది చనిపోయారు. కేవలం తప్పుడు మందులు ఇవ్వడం వలన చనిపోయారు. అక్కడ ఉన్న ఆర్.యమ్.పి. డాక్టర్స్ లేదా స్థానికంగా ఉన్న హోమియోపతి డాక్టర్లు గానీ wrong medication, wrong administration of steroids ఇచ్చినందువల్ల వారు చనిపోయారు. పదవతరగతి కూడా ఉత్తీర్ణులు కాకపోయినా, ఎలాంటి విద్యార్హతలు, రిజిస్ట్రేషన్స్ లేకుండా ఆర్.యమ్.పి. డాక్టర్లుగా విచ్చలవిడిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఇలాంటి వారి వలన ప్రజల ప్రాణాలకు హాని జరుగుతుంది. ఇప్పటికే వారి నిర్లక్ష్యం వలన నలుగురైదుగురు ప్రాణాలు కోల్పోయారు. వారిని అరెస్టు చేశారా? ఇలాంటి వారి పైన ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటుందని మీ ద్వారా నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ: (స్థానికసంస్థలు, ఖమ్మం) అధ్యక్షా, ఇప్పటి వరకు చాలా మంది మిత్రులు మాట్లాడినారు. సుమారు గత రెండు నెలల క్రితం ఖమ్మం జిల్లా, బోనకల్లు మండలంలో విషజ్వరాల

వలన చాలా మంది ఊర్లు వదలి వెళ్లిన మాట వాస్తవమే. ప్రభుత్వం దాని మీద వెంటనే స్పందించి, దానికి తగిన విధంగా మెడికల్ టీమ్‌ని పంపించి తగు చర్యలు తీసుకోవడం జరిగింది. బోనకల్లులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చాలా చిన్నది. అందువల్ల అక్కడ స్థలం సరిపోకపోవడం వలన ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లిన వారే చనిపోవడం జరిగింది. బోనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం చేయించుకున్న వారు ఆరోగ్యంగా ఇంటికి వెళ్లారే తప్ప, ఎవరూ చనిపోలేదనే వాస్తవాన్ని మనం గ్రహించవలసి ఉంది. ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవడం వలన ఇప్పుడు పరిస్థితి అదుపులో ఉంది. అప్పుడు అంత పెద్ద ఇన్సిడెంట్ జరిగింది కాబట్టి దానిని అదుపులోకి తీసుకురావడానికి అన్ని ఆసుపత్రులను 24 గంటలు నడిపారు. కానీ, ఇప్పుడు తీసేసారు. ఇప్పుడు ఎవరినైనా మెడికల్ ఆఫీసర్‌ను పెట్టి కంటున్యూ చేయవలసి ఉంది. సిబ్బంది కంటున్యూగా ఎప్పుడూ ఉండవలసిన వారు ఉండవలసిన అవసరం ఉంది. ఇన్సిడెంట్ జరిగి అదుపులోకి వచ్చిందని మంత్రిగారు ఆ అంశాన్ని మూసివేయడం అనేది కరెక్టు కాదు.

రెండవ విషయం భద్రాచలంలో ఉన్న ఏరియా ఆసుపత్రికి మన రాష్ట్రంతో పాటు ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా రోగులు వస్తుంటారు. అక్కడ ఇప్పటికే మెడికల్ టీమ్ మంచి సేవలు అందిస్తున్నది. ఇంకా పెద్ద ఎత్తున సేవలు అందించడానికి ఒక స్పెషలిస్టును, మెడికల్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ ఫారూక్ హుస్సేన్ :(నామినేటెడ్) అధ్యక్షా, సలహాలు ఇస్తే సంతోషం. కానీ, గౌరవ సభ్యులు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు, పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు, రంగారెడ్డి గారు, శ్రీమతి ఆకుల లలిత గారు మాట్లాడుతూ, కొన్ని అంశాలను లేవనెత్తారు. నిన్నటివరకు 2014దాకా అధికారంలో ఉన్నటువంటిది వారి ప్రభుత్వం, వారి పార్టీ.

10.20 ఉ. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు శ్రీ యం. రంగారెడ్డి గారు గాల్‌బ్లాడర్‌లో స్టోన్ తీయించుకోవడానికి ఒక ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లినప్పుడు వారి నిర్లక్ష్యం వలన unconscious కి వెళ్లడం జరిగింది. వారి కూతురు హాస్పిటల్‌కి వచ్చి చూసి చాలా బాధపడడం జరిగింది. నేను కూడా వెళ్లి పరామర్శించాను. కానీ గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి నాయకత్వంలో టిఆర్‌యస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ మంత్రిగారికి, అధికారులకు ఆదేశాలిచ్చి ఆసుపత్రులను బాగు చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

శ్రీ సభావత్ రాములు నాయక్ : (నామినేటెడ్) అధ్యక్షా, తమరి ద్వారా మంత్రి వర్యులకు తెలియజేసేదేమంటే, ట్రైబల్ ఏరియాలలో డయేరియా, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తుంటాయి. ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ఏజెన్సీ ఏరియాలలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వలన చాలా మంది రోగాలబారినపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ మధ్యనే పేపర్లో చూడడం జరిగింది. అందువల్ల ఈ విషయాన్ని తమరి ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. కాబట్టి ఆ ఏరియాలలో మంత్రిగారు పర్యటించి, రోగాల బారిన పడ్డ వారికి తగిన వైద్య సదుపాయం అందించే విధంగా డాక్టర్లను ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పురాణం సతీష్‌కుమార్ : (స్థానిక సంస్థలు – ఆదిలాబాద్) అధ్యక్షా, ధన్యవాదాలు. గతంలో ఆదివాసి గిరిజన ప్రాంతాలలో ఇటువంటి విషజ్వరాల సంఖ్య 250 నుంచి దాదాపు ఈ సంవత్సరం 10, 15 సంఖ్యకు తీసుకు వచ్చినటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి, ఆరోగ్యశాఖ మంత్రిగారికి ఆదిలాబాద్ జిల్లా ప్రజల తరఫు నుంచి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఏజెన్సీ ప్రాంతమైనటువంటి జైనూరుకు గౌరవ మంత్రివర్యులు వచ్చినప్పుడు పిహెచ్‌సి ని, సిహెచ్‌సిగా అప్‌గ్రేడ్ చేసి అక్కడ ఉన్నటువంటి గిరిజనులకు వైద్య సేవలను అందిస్తామని చెప్పి దాదాపు సంవత్సరం కావొస్తుంది. ఎందుకు ఆలస్యమైందో గాని, దయచేసి జైనూరు పిహెచ్‌సిని, సిహెచ్‌సిగా అప్‌గ్రేడ్ చేసినట్లయితే అక్కడ ప్రబలుతున్న విషజ్వరాల వల్ల చనిపోయే మరణాల సంఖ్యను జీరో సంఖ్యకు తీసుకురావడానికి అవకాశముంటుంది.

ఇంకొక విషయమేమంటే, మన రాష్ట్రం బైఫర్‌కేషన్ అయిన తరువాత కొత్త జిల్లాలను ఏర్పాటు చేసుకున్నాం. కొత్త జిల్లాలలోని హెడ్ క్వార్టర్స్‌లో ఉన్నటువంటి ఆసుపత్రులను జిల్లా ఆసుపత్రులుగా మార్చే ప్రతిపాదన ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా? ఒకవేళ ఉన్నట్లయితే, ఆ జిల్లా ఆసుపత్రులలో 500 పడకలు గల గదులు ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందుతాయని, తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ వి. భూపాల్ రెడ్డి :(స్థానిక సంస్థలు – మెదక్) ధన్యవాదాలు అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో హెల్త్ సెక్టార్ చాలా అభివృద్ధి చెందింది. ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రులలోని సర్వీసు సెక్టార్‌లో చాలా అభివృద్ధి జరిగి, డెలివరీస్ గాని, ఓ.పి. గాని చాలా పెరగడం జరిగింది. వైరల్ ఇన్‌ఫెక్షన్ వలన చనిపోయే వారి సంఖ్య కూడా చాలా వరకు తగ్గింది. తమరి ద్వారా

గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే, మా నిజామాబాద్ జిల్లాలో ఒక మెడికల్ కాలేజి ఉంది. ఈ మధ్యనే ఐ.ఎం.సి. (ఇండియన్ మెడికల్ కౌన్సిల్) వారు ఇన్స్‌పెక్షన్ చేసి అందులో కొన్ని డెఫిషియన్సీస్ ఉన్నాయని, అవి పూర్తి చేస్తే గాని వంద సీట్లు ఇవ్వమని చెప్పడం జరిగింది. ఆ విషయం మీద ఏమేమి చర్యలు తీసుకున్నారు? దయచేసి మా నిజామాబాదు జిల్లాకు వంద సీట్లు ఖచ్చితంగా వచ్చే విధంగా చూడాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా ఎం.ఎస్ చేసిన వారు సీనియర్ రెసిడెన్సీ ఎవరైతే ఉన్నారో, వారిలో చాలా మంది అటెండ్ కావడం లేదనే సమాచారం మా దగ్గర ఉన్నది. కాబట్టి వారి పైన ఏమేమి చర్యలు తీసుకుంటారని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి ః అధ్యక్షా, గౌరవ ఎల్‌ఓపి గారితో పాటు చాలా మంది సభ్యులు ఆరోగ్య శాఖ గురించి చాలా సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా గౌరవ ఎల్‌ఓపి గారు గాంధీ ఆసుపత్రి మరియు మిగతా ఆసుపత్రుల గురించి మాట్లాడడం జరిగింది. అలాగే శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు ఆరోగ్యశాఖ కేర్ సెంటర్‌గా మారిందని అన్నారు. నిజమే అధ్యక్షా. వాళ్ల ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశాఖను ఐసియుకి పంపించారు. ఐసియులో ఉన్న ఆ శాఖను కష్టపడి ఇప్పుడిప్పుడే జనరల్ వార్డుకు తీసుకురావడం జరిగింది.

(అంతరాయం)

ప్రజలకు ఇప్పుడిప్పుడే ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం పెరుగుతోంది. ఈ సంవత్సరం జాతీయ స్థాయిలో మన రాష్ట్రానికి అవార్డు రావడం జరిగింది. ఒక సంవత్సరంలోనే 20 శాతం మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రులలో పెరగడం జరిగింది. అలాగే రిక్రూట్‌మెంట్ విషయంలో ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రిగారు క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకొని స్పష్టత ఇవ్వడం జరిగింది. 2,118 పోస్టుల విషయంలో జిల్లాల ఏర్పాటు వల్ల కొంత ఇబ్బంది ఎదురైంది. ఇప్పుడు అది స్పష్టతకు వచ్చింది. తొందరలోనే రిక్రూట్‌మెంట్ చేసి పోస్టులను భర్తీ చేయడం జరుగుతుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రిక్రూట్‌మెంట్ చేస్తే, ఈ ప్రభుత్వం తీసేసిందని మాట్లాడుతున్నారు. గత పది సంవత్సరాలుగా ఒక డాక్టర్‌ను గాని, ఒక నర్స్‌ను గాని రిక్రూట్‌మెంట్ చేయడం జరగలేదు. ఇప్పుడిప్పుడే ఆసుపత్రులను ఏర్పాటు చేసి అందులో ఐసియులను సిద్ధం చేస్తున్నాం.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః మంత్రిగారు మాట్లాడేటప్పుడు దయచేసి అడ్డు తగలకండి. వారిని సమాధానం చెప్పనివ్వండి. వారు చెప్పిన తరువాత అబ్జెక్షన్ ఉంటే మీరు మాట్లాడండి.

డా. సి. లక్ష్మారెడ్డి ః అధ్యక్షా, దేశంలోని అన్ని రాష్ట్రాలలో సీజనల్ డిసీజెస్ వలన విష జ్వరాలు వస్తాయన్న మాట వాస్తవం. మిగతా రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రంలో అది అదుపులో ఉన్నది. గతంలో ఏజెన్సీ ఏరియాలలో వర్షాకాలం వచ్చిందంటే వేలాది మంది రోగులకు విష జ్వరాలు రావడం, అందులో కొంతమంది చనిపోవడం మనం చూశాం. మన గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఈ ఏజెన్సీ ఏరియాలపై దృష్టి పెట్టాలని చెప్పడం జరిగింది. 2016 సంవత్సరం మే నెలలో నాతోపాటు గౌరవ మంత్రులు, శాఖ అధికారులతో కలిసి ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాలలో పర్యటించి ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించి, డాక్టర్లను అప్రమత్తం చేసి పూర్తిగా అదుపు చేయడం జరిగింది.

ఏజెన్సీ ప్రాంతాలలో విషజ్వరాలు రాకుండా అదుపు చేశామని వారికి తెలుసు. ఆ ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలు కాబట్టి ఆదివాసులు ఎక్కువగా మూఢనమ్మకాలను నమ్ముతారు. జ్వరాలు వచ్చినప్పుడు కనీసం ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితిలో లేరు. వారికి అవగాహన కల్పించడానికి కళాకారుల బృందాలతో మూడు ప్రాంతాలలో ఒకనెల రోజులు ఆ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అలాగే ప్రతి గ్రామంలో కూడా టెస్టింగ్ కిట్స్ ఏర్పాటు చేసి జ్వరం వచ్చినప్పుడు టెస్ట్ చేసి వాళ్లను ఆసుపత్రికి తీసుకెళ్లి వందశాతం ట్రీట్‌మెంట్ చేయించడం జరిగింది. దానితో 2016 సంవత్సరం ఏజెన్సీ ప్రాంతాలలో ఒక్కరు కూడా చనిపోవడం జరగలేదు.

అదేవిధంగా బోనకల్ మండలం మైదాన ప్రాంతం కాబట్టి అక్కడ విష జ్వరాలు, మలేరియా వంటి వ్యాధులు వచ్చాయని మనందరికీ తెలుసు. ఒక్క ఆరోగ్య శాఖతో పూర్తయ్యేది కాదు. అన్ని శాఖలు కలిసి ఈ శానిటేషన్ వ్యవస్థను పరిరక్షించుకోవలసిన అవసరముంది. కొన్ని కారణాల వల్ల బోనకల్ మండలంలోని కొన్ని గ్రామాలలో విషజ్వరాలు వచ్చిన మాట వాస్తవమే. కొన్ని డెంగ్యూ కేసులు కూడా నమోదైనాయి. గతంలో ఆ ప్రాంతాలలో వాటివల్ల 21 మంది చనిపోయారని కొంతమంది మాట్లాడడం, మీడియాలలో చెప్పడం జరిగింది. ఆ 21 మంది మరణాలకు సంబంధించి డెత్ ఆడిట్ చేయించడం కూడా జరిగింది. దాంట్లో రెండు కేసులు మాత్రం డెంగ్యూ వ్యాధితో చనిపోతే, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసులు, గుండెపోటుతో చనిపోయిన కేసులు, కిడ్నీ ఫెయిలై చనిపోయిన కేసులను కూడా దీంట్లో నమోదు చేశారు. డెత్ ఆడిట్ రిపోర్టు కూడా తమరికి ఇస్తాను.

అలాగే శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు గారు చెప్పినట్లు అక్కడ కొంతమంది ప్రైవేటు ప్రాక్టీషనర్స్ ట్రీట్‌మెంట్ సరిగా చేయలేదనే వాస్తవం తెలిసింది. కాబట్టి వారిపైన చర్యలు కూడా తీసుకోవడం

జరుగుతోంది. అదేవిధంగా శ్రీ బలసాని లక్ష్మీనారాయణ గారు చెప్పినట్లు బోనకల్ మండలంలో further continuation of treatment కూడా అందించడం జరుగుతోంది. ఆసుపత్రులను కూడా ఇంప్రూవ్‌మెంట్‌చేయడం జరుగుతోంది. అలాగే శ్రీమతి ఆకుల లలిత గారు చెప్పినట్లు నిజామాబాద్ జిల్లాలో మెడికల్ కాలేజీకి సంబంధించి గానీ, అక్కడ డెలివరీస్‌కి సంబంధించి గానీ వందశాతం పూర్తిగా institutional deliveries జరగడానికి ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు చేపట్టడం జరుగుతోంది. దాంట్లో 70 శాతం ప్రైవేటు ఆసుపత్రులలో, 30 శాతం ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీస్ జరుగుతున్నాయి. ఖచ్చితంగా ఇంప్రూవ్ చేసి 50 శాతం ప్రభుత్వ ఆసుపత్రులలోనే డెలివరీస్ జరిగే విధంగా టార్గెట్ పెట్టుకున్నాము. నిజామాబాద్ జిల్లా చాలా ఇంప్రూవ్ అయింది. అక్కడ 50 శాతం వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీస్ జరుగుతున్నాయి.

గతంలో ఆర్మూర్ సిహెచ్‌సిలో సంవత్సరానికి పది కేసులు మాత్రమే డెలివరీస్ జరుగుతుండేవి. 2016 సంవత్సరంలో ఒకనెలకు 120 కేసుల వరకు డెలివరీస్ జరుగుతున్నాయి. ఆ విధంగా అన్ని చర్యలు చేపడుతున్నాం. ఇంప్రూవ్‌మెంట్ కనిపిస్తోంది. తప్పకుండా ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి :(శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, బోనకల్‌మండలంలో జరిగిన ఒకసీరియస్ ఇష్యూని గురించి రోడ్డు ప్రమాదాలలో చనిపోయిన కేసులను విషజ్వరాలతో చనిపోయిన కేసులతో చూపించారు. అక్కడ డెంగ్యూవ్యాధి వల్ల ఇద్దరే చనిపోయారని అన్నారు. ఈ యొక్క సమాధానం చాలా నిరాశ కల్పించింది. వారు విజిలెన్స్ ఎంక్వైరీకి ఏమి చెప్పడం లేదు. కనీసం ఒక హౌస్ కమిటి వేసి దాని గురించి దర్యాప్తు చేయలేదు. మేము అడిగిన దానికి సరైన రిప్లై రానందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాం.

(గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.)

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం. 1548 సభ్యుల కోరికమేరకు వాయిదా వేయడం జరిగింది.

## సైబర్ భద్రతా విధానం

ప్రశ్న నెం.1529(13)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గత 2 సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో సైబర్ నేరాల రేటు పెరుగుతున్న విషయం వాస్తవమేనా ?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

(ఇ) సైబర్ నేరాలను నియంత్రించడం కోసం 2016 సైబర్ భద్రత విధానాన్ని తీసుకొని రావాలని ఉద్దేశించిన విషయం వాస్తవమేనా ?

(ఈ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహా రెడ్డి):- (అ) లేదండి.

(ఆ)2014 సంవత్సరంలో 407 కేసులను నివేదించడ మయింది.

2015 సంవత్సరంలో 370 కేసులను నివేదించడమయింది.

2016 సంవత్సరంలో (2016, నవంబరు 30 వరకు) 282 కేసులను నివేదించమయింది.

(ఇ) అవునండి. 2016, నవంబరు 15వ తేదీన సైబర్ విధానాన్ని విడుదల చేయడమయింది.

(ఈ) దిగువ పేర్కొన్న ఆరు లక్ష్యాలను ప్రతిపాదించి, వాటిని సాధించాలని ఉద్దేశించడమయింది.

1. పౌరులలో సైబర్ భద్రత, సురక్షిత సైబర్ కార్యకలాపాల గురించి అవగాహనను కల్పించడం.

2. సైబర్ నేరాలను ఎదుర్కొనడానికి అవసరమైన సంస్థలు, న్యాయపరమైన వ్యవస్థలను ఏర్పాటు చేయడం.

3. సామర్థ్యాన్ని నిర్మించి, మన కీలక సమాచార మౌలిక సదుపాయాలను పరిరక్షించడం.

4. అవసరమైన సైబర్ భద్రత నైపుణ్యాలు, పరిజ్ఞానంతో వృత్తి నిపుణులను సన్నద్ధం చేసి రాష్ట్రంలో పని చేయడానికి "సైబర్ యోధుల" బృందాన్ని ఏర్పాటు చేయడం.

5. సైబర్ భద్రత ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి సైబర్ భద్రత సంస్థలు, స్టార్ట్‌అప్‌ల కోసం ఒక ఆదర్శ గమ్యస్థానంగా రాష్ట్రాన్ని పెంపొందించడం.

6. సమాచారాన్ని పంచుకోవడం, సహకార పరిశోధన ప్రయత్నాలను పెంపొందించేందుకు రాష్ట్రాల మధ్య, అంతర్ సంస్థల భాగస్వామ్యాలను ప్రోత్సహించడం.

(వాకౌట్ చేసిన గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తిరిగి వచ్చి తమ తమ సీట్లలో ఆసీనులయ్యారు.)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, సైబర్ క్రైమ్ నివారణ అనేది చాలా ముఖ్యమైన అంశం. ఇప్పుడున్న prevailing conditionsలో దేశ వ్యాప్తంగా డీమానిటైజేషన్ అయిన తరువాత విశ్వ వ్యాప్తంగా వస్తున్నటువంటి సమాచారం ప్రకారం women character assassination కి పాల్పడుతున్నారు. ఫేస్‌బుక్ అకౌంట్స్ మీద హ్యాకర్స్ దాడి చేయడం జరుగుతోంది. కాబట్టి గౌరవ మంత్రిగారిని నేను కోరేదేమిటంటే, మన పోలీస్ వ్యవస్థ చాలా పటిష్టమైన యంత్రాంగం. ఇటీవల ఎన్ఐఏ (నేషనల్ ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీ)కి తెలియని సైబర్ క్రైమ్ విషయాలను కూడా మన హైదరాబాద్ పోలీస్ బృందం తెలుసుకొని హ్యాకర్స్‌ని పట్టించిన సందర్భాలున్నాయి. కాబట్టి ఈ ప్రభుత్వం తప్పనిసరిగా ఒక సైబర్ సెక్యూరిటీ పాలసీని తీసుకొచ్చే ఆలోచనలో ఏమైనా ఉన్నదా? తీసుకొస్తే ఎప్పటిలోపు తీసుకొస్తారు?

పెద్ద నోట్ల రద్దు తరువాత అనేక అనర్థాలకు దారి తీసే పరిస్థితుల్లో ప్రజలకు అభద్రత భావం ఉన్న మాట వాస్తవం. అనేక అకౌంట్లు హ్యాక్ అవుతున్నాయి. చైనా, నైజీరియా, అమెరికాలోని ఫెడరల్ బ్యాంకుల్లో, బంగ్లాదేశ్ వంటి దేశాలలో సైబర్ క్రైమ్ నేరాలు జరుగుతున్నాయి. మన రాష్ట్ర ప్రజలను కాపాడ వలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది. వారు జరగడం లేదని అంటున్నారు. కానీ మన రాష్ట్రంలో అనేక సైబర్ నేరాలు పెరిగినాయి. వారు సైబర్ సెల్ ద్వారా ఏ దేశం నుంచి సైబర్ క్రైమ్ జరిగిందో మాత్రమే చెప్పగలమని శాఖ తరఫున అఫీషియల్స్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పడం జరిగింది. పోయిన డబ్బులను ఎలా రికవరీ చేయాలనేది మాత్రం చెప్పలేక పోతున్నారు. కాబట్టి సైబర్ సైనికుల యొక్క ఎస్టాబ్లిష్‌మెంట్ ఎప్పటిలోపు పూర్తవుతుంది? State to State Inter Institutional Partnership ఎట్లా అవుతోంది? ప్రమోటింగ్ డేటా ఎలా ఉంది? Critical Information Infrastructure యొక్క మెథడాలజీ ఏంటి?

సైబర్ క్రైమ్స్ వలన ప్రజలలో భయాందోళనలు ఏర్పడ్డాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు క్యాష్‌లెస్ టెక్నాలజీని వాడదామని అన్నారు. కానీ ఇంటర్‌నెట్‌ని దుర్వినియోగం చేస్తూ, మన పాస్‌వర్డ్‌లను, కోట్లాది అకౌంట్లను హ్యాక్ చేసే పరిస్థితి ఉంది. కాబట్టి రాబోయే రోజులలో గౌరవ మంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రిగారు, రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి మాకు అవకాశమిచ్చినట్లయితే ఈ సైబర్ పాలసీకి సంబంధించి అనేక సూచనలు, సలహాలు ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

**10.40 ఉ.** దీని మీద ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని పార్టీల అధికారుల అభిప్రాయాలను తీసుకోండి. సైబర్ సెక్యూరిటీ పాలసీని తీసుకురావలసిన అవసరం ఉంది. ఇది చాలా ముఖ్యమైనది. CERT (Computer Emergency Responsive Team) ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. ఇది ఎప్పటిలోగా పూర్తి అవుతుంది? నోట్ల మార్పిడి జరుగుతున్న తరుణంలో దీనిని తీసుకురావలసిన అవసరం ఉంది. సైబర్ క్రైమ్‌లు ఎక్కువగా జరుగుతున్న ఈ సమయంలో వీటి మీద ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ప్రజలకు ఇస్తున్న భరోసా ఏమిటి? తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, సైబర్ సెక్యూరిటీ పాలసీని ప్రభుత్వం సెప్టెంబర్ 2016 నాడు విడుదల చేయడం జరిగింది. దానికి సంబంధించి 'డి' సమాధానంలో వివరించడం జరిగింది. దీనికి కావలసిన పరికరాల కోసం దాదాపు రూ.30.00 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. దీని గురించి ఒక చట్టాన్ని కూడా తీసుకొచ్చాం. దాని కోసం ఇంజనీరింగ్ కళాశాలలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. నోట్ల మార్పిడి తరువాత సైబర్ నేరాలు పెరిగే అవకాశం ఉంది. సైబర్ నేరాలు మరియు మహిళల వేధింపులు జరగకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. తప్పకుండా మా ఐటి మినిస్టర్ రామారావుగారితో సమావేశం ఏర్పాటు చేయిస్తాను. మీకు ఎటువంటి అనుమానాలున్నా నివృత్తి చేస్తారు.

### రాష్ట్రంలో అనర్హ వైద్యులు

ప్రశ్న నెం. 1519 (14)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం. ఎల్.సి.:- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో అనేక మంది అర్హతలేని వైద్యులు ప్రాక్టీసు చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

(ఆ) అయితే, గత రెండున్నర సంవత్సరాలలో గుర్తించిన సదరు మెడికల్ ప్రాక్టీషనర్ల సంఖ్య ఎంత?

(ఇ) సదరు ప్రాక్టీషనర్ల పై తీసుకున్న చర్యల వివరాలు ఏమిటి?

గౌ.న ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. లక్ష్మారెడ్డి):- (అ) అవునండి.

(ఆ) గత ఒక సంవత్సరంలో 14 మంది మెడికల్ ప్రాక్టీషర్లను గుర్తించడమయింది.

(ఇ) 2016 జనవరి నుండి ఆధునిక వైద్య విధానం, సర్జరీని అనైతికంగా ప్రాక్టీసు చేస్తున్నట్టి 14 మంది ఆర్ఎంపిలు, పిఎంపీలను చేర్చుతూ సుమారు 5 ఫిర్యాదులు అందాయి. కౌన్సిల్ ఇద్దరు (2)

వైద్యులపై చర్యను చేపట్టి, ఈ విషయాన్ని ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్, స్టేషన్ హౌజ్ అధికారికి పంపడమయింది. ఇతర ఫిర్యాదులు దర్యాప్తు దశలో ఉన్నాయి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, సిద్ధిపేట జిల్లా, హుస్నాబాద్ మండలంలో నకిలీ డాక్టర్స్ కేవలం వైద్యం చేయడమే కాకుండా, నకిలీ వైద్యశాలలను నిర్వహించడంతోపాటు ఆపరేషన్లు కూడా చేస్తున్నారు. ఈ విషయం మీ దృష్టికి వచ్చిందా అని అడుగుతున్నాను.

కేవలం వైద్యశాలలను నిర్వహించడమే కాకుండా దాని ప్రక్కన ఉండేటువంటి మందుల షాపులను కూడా అర్హత లేనివారు నడుపుతున్నారు. ఇది వాస్తవమేనా? అక్కన్న పేట మండలంలో చదువురాని వారిని, గిరిజనులను మోసం చేస్తూ RMP, PMPలు కనీసం ఇంటర్‌మీడియట్ కూడా చదువుకోని వారు వైద్యం చేస్తున్నారు. ఇది నిజమేనా? ఈ విషయానికి సంబంధించి జిల్లా వైద్య శాఖాధికారిని అనుమతి లేకుండా వైద్యం ఎలా చేస్తున్నారు అని అడిగాను. వారు వైద్యశాలలను నిర్వహించడానికి మా అనుమతి ఉండదు అనేటటువంటి మాట చెప్పారు.

ఒక ఆసుపత్రి ఏర్పాటు చేయాలంటే ఎవరి అనుమతి తీసుకోవాలి? అసలు ఆ అనుమతి ఎలా ఇస్తున్నారు? అనేటటువంటి వివరాలను తెలియజేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఎస్. ప్రభాకర్ రావు: రూరల్ ఏరియాలలో RMPల వల్ల జరిగింది అంటే o.k. సార్. చదువుకున్న క్వాలిఫైడ్ డాక్టర్ హైదరాబాదులో గ్లోబల్ ఆసుపత్రిలో ఎత్తు పెరగడానికి చికిత్స చేశారు. అది ఖచ్చితంగా తప్పు, ఎత్తు పెరగడం అనేది సిస్టమ్‌లోనే లేదు అంటున్నారు. ఒక అమాయకుడైన యువకుడికి ఎత్తుకు సంబంధించిన చికిత్స చేయడం ద్వారా అతడు ఎన్నో ఇబ్బందులు పడుతున్నాడు. ఆ డాక్టర్ పైన ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వారి మీద క్రిమినల్ కేసు పెడుతున్నారా అనే విషయాలను తెలియజేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో వైద్యుల అర్హతను నిర్ణయించుటకు మెడికల్ కౌన్సిల్ ఉంటుంది. దీనిలో అల్లోపతి, ఆయుష్ విభాగాలుంటాయి. యునైటెడ్ స్టేట్‌లో 93,689 మంది రిజిస్టర్డ్ ప్రాక్టీషనర్లు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అల్లోపతిలో 45,266 మంది, ఆయుష్‌లో 20,678 మంది రిజిస్టర్ చేసుకున్నవారు ఉన్నారు. వీరు కాకుండా గ్రామీణ ప్రాంతాలలో RMP, PMP అనే వ్యవస్థ కూడా ఉంది. వారికి ప్రభుత్వ పరంగా శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్‌ను కూడా జారీ చేస్తాము. వారిని కమ్యునిటీ ప్యారామెడికోగా గుర్తించాలని ఒక జీ.ఓ ను కూడా ఇవ్వడం జరిగింది. దాని క్రింద రూ. 46.00 లక్షల నిధులను కూడా విడుదల చేయడం జరిగింది.

అదే విధంగా రిజిస్టర్ కాకుండా ప్రాక్టీస్ చేసే ప్రాక్టీషనర్ల మీద మెడికల్ కౌన్సిల్ వారు చర్యలు తీసుకున్నారు. కరీంనగర్ మరియు మరికొన్ని జిల్లాలలో ఇలా ప్రాక్టీస్ చేసే వారి మీద చర్యలు తీసుకోవడం జరిగింది. వారు జైలులో ఉన్నారు.

అలాగే సుధాకర్‌రెడ్డిగారు అడిగిన దానికి సమాధానంగా - ప్రాక్టీస్ చేసే ఆసుపత్రులకు, నర్సింగ్ హోమ్ వారికి DME లైసెన్సులు ఇవ్వడం జరుగుతుంది. దేశం మొత్తంలో ప్రైవేటు ఆసుపత్రుల మీద కంట్రోల్ చేయడం అనే దాని మీద ఒక స్పష్టత లేదు. దాని మీద చర్చ జరగవలసిన అవసరం ఉంది. నేషనల్ లెవల్‌లో దాని మీద ఒక పాలసీని తీసుకురావలసిన అవసరం ఉంది. లైసెన్స్ ఇచ్చే బాధ్యత DME లదే గాని, అథారిటీ, కంట్రోల్, సిస్టమ్ అనేవి ఇంకా డెవలప్ కాలేదు. అవసరం లేని ఆపరేషన్లు కూడా జరుగుతున్నాయి. ఇది చాలా దురదృష్టకరమైనటువంటి విషయం. సభ్యురాలైన శ్రీమతి ఆకుల లలిత గారు చెప్పినట్లు మహిళల్లో సిజేరియన్లు ఎక్కువగా జరుగుతున్నాయి. దానితోపాటు గర్భసంచులను కూడా తీసేస్తున్నారు. అత్యవసర పరిస్థితులల్లోనే ఆ ఆపరేషన్ చేయాలి. కొంత మంది డాక్టర్లు అనైతికంగా డబ్బుల కొరకు ఆపరేషన్లు చేస్తున్నారు. దీని మీద ఒక చర్చ జరిపి అన్ని రకాల చర్యలు తీసుకుంటాము.

సభ్యులు ప్రభాకర్ రావు గారు అడిగినదానికి సమాధానంగా గ్లోబల్ ఆసుపత్రిలో పనిచేసే 8 మంది మీద చర్యలు తీసుకోవడం జరిగింది. అర్హత లేని RMPల మీద పోలీసు కేసులు పెట్టడం జరిగింది. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

### ఇ.ఎస్.ఐ. ఆసుపత్రుల్లో అత్యవసర పరికరాల కొరత

ప్రశ్న నెం. 1511 (15)

సర్వశ్రీ సభావత్ రాములు నాయక్, ఎం.ఎస్. ప్రభాకర్‌రావు, ఎం.ఎల్.సి.లు.:- గౌరవనీయులైన హోం, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని ఇఎస్ఐ ఆసుపత్రులలో పరికరాల కొరత వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

(ఆ) ప్రభుత్వం ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తుందా?

(ఇ) అయితే, ఈ విషయంలో తీసుకోవాల్సిన ప్రతిపాదిత చర్యలు ఏమిటి?

గౌ.న హోం, జైళ్ల, అగ్నిమాపక సర్వీసులు, సైనిక సంక్షేమం మరియు కార్మిక ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహారెడ్డి):- (అ) లేదండీ.

(ఆ) అవునండీ.

(ఇ) పరికరాలస్థానే కొత్త పరికరాలను ఏర్పాటు చేయడం కోసం ఇఎస్ఐ కార్పోరేషన్‌కు ఆవశ్యకతలను సమర్పించడమయింది.

శ్రీ సబావత్ రాములు నాయక్: అధ్యక్షా, ఇఎస్ఐ ఆసుపత్రికి నేను వారానికి రెండు సార్లు వెళతాను. అక్కడ వెంటిలేటర్లు సరిగా పనిచేయడం లేదు. 1969వ సంవత్సరంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూగారు ప్రధానిగా ఉన్నప్పుడు ఉన్న మిషన్లను ఇప్పటికీ కూడా వాడటం జరుగుతుంది. ఇఎస్ఐ యొక్క డైరెక్టర్‌గారు కూడా ఇక్కడే ఉన్నారు. ఒకసారి వాటిని తనిఖీ చేస్తే బాగుంటుంది.

ఒక పేషంట్ ఆసుపత్రికి వెళితే ఇతను ఇఎస్ఐకి అర్హుడా? కాడా? అని చెక్ చేసుకోవడానికి ఇరవై నిమిషాలు సమయం పడుతుంది. తరువాత సంబంధించిన డాక్టర్ ఉండడు. సూపరింటెండెంట్ వచ్చే సరికి గంట సమయం పడుతుంది. రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మంత్రిగారు ఒకప్పుడు కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. వారికి అన్ని విషయాలు తెలుసు. పరికరాల కొరత చాలా ఎక్కువగా ఉంది. ఒక్కసారి ఇఎస్ఐకి వెళ్లి చూస్తే బాగుంటుందని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి: అధ్యక్షా, అత్యవసర పరికరాలు లేక కార్మికులు ఎటువంటి ఇబ్బందులు పడటం లేదు. కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరో సర్జరీ మొదలగు సేవలను రోగులకు క్యాష్‌లెస్ వైద్యంకొరకు ఇఎస్ఐతో ఒప్పందం కుదుర్చుకున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌కు పంపించడం జరుగుతోంది. కార్మికులకు ఏ ఇబ్బందులు కలుగకుండా అక్కడికి పంపించడం జరుగుతుంది. అధునాతన పరికరాలను కూడా వాడటం జరుగుతుంది. రూ.25,000 దాటిన పరికరాల కొనుగోలు స్టేట్ మెడికల్ కమీషనర్ ఇఎస్ఐ కార్పోరేషన్ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉండటం వలన కావలసిన పరికరాల కొనుగోలు చేసి ఇఎస్ఐ ఆసుపత్రికి పంపమని కోరడం జరిగింది. స్టేట్ మెడికల్ కార్పోరేషన్ ఇఎస్ఐ ఆసుపత్రికి పంపించే పరికరాల కొనుగోలుకు సంబంధించిన లావాదేవీలు జరుగుతున్నాయి. తొందరగా ఆ పరికరాలను పంపించే ఏర్పాట్లు చేస్తున్నాం .

కార్మికులకు ఇబ్బందులు కలుగకుండా మేము చూస్తున్నాం. సనత్‌నగర్‌లో ఇఎస్ఐ ఆసుపత్రి ఉంటే అక్కడ మెడికల్ కాలేజీ వచ్చింది. మెడికల్ కాలేజీకి ఆసుపత్రి లేకపోతే పర్మిషన్ రాదు. మెడికల్ కాలేజీలో 30 శాతం కార్మికుల పిల్లలకు రిజర్వేషన్ ఇప్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవడం జరిగింది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి దత్తాత్రేయ గారు రిక్వెస్ట్ చేస్తే నాచారంకు మార్చడం జరిగింది. ఇక్కడ మెడికల్ కాలేజీ అమలులోకి వచ్చింది. ఎటువంటి అవసరాలు ఉన్నా కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుంది. స్థలం చూపిస్తే దానిలో సూపర్ స్పెషాలిటీ నిర్మాణ కోసం దత్తాత్రేయగారు ఒప్పుకున్నారు. కార్మికులకు ఏ ఇబ్బందులు రాకుండా చూస్తానని తెలియజేస్తున్నాను. అవసరమైతే రాములు నాయక్‌గారితో వెళ్లి ఎక్కడెక్కడ ఏ ఇబ్బందులు ఉన్నాయో చూసి సరైన చర్యలు తీసుకుంటానని తెలియజేస్తున్నాను.

**11.00 ఉ.** శ్రీ ఎం. ఎస్. ప్రభాకర్ రావు: పేషెంట్లను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు రెఫర్ చేస్తామంటున్నారు. ఇఎస్ఐ కేసులలో చాలా మటుకు ఆ విధంగా, ఉద్దేశ్యపూర్వకంగా రెఫర్ చేయడం జరుగుతున్నది. వారు అలా చేయడం వలన ప్రైవేట్ హాస్పిటల్స్‌కు లాభం కలిగిస్తున్నాము. ఇఎస్ఐ ఆసుపత్రులలో అన్ని వసతులు, వైద్యపరికరాలు, రోగులను హ్యాండిల్ చేసే నైపుణ్యము కలిగిన వైద్యులు, అన్ని రకాల మందులు ఉన్నప్పటికీ, ఈ విధంగా ఎందుకు రెఫర్ చేయడం జరుగుతున్నది? వారికి లాభం జరుగుతున్నది కాబట్టి, ప్రతి కేసుని బయటకు రెఫర్ చేస్తున్నారు. స్పెసిఫిక్ మరియు ఎమర్జెన్సీ కేసులను రెఫర్ చేస్తే ఫరవాలేదు. కాని రోగుల తాలుకు వ్యక్తులు మమ్మల్ని అపోలోకి రెఫర్ చెయ్యండి, యశోదాకి రెఫర్ చెయ్యండి అని అడిగి చేయించుకుంటున్నారు. దాని వలన రోగులకంటే, ప్రైవేటు ఆసుపత్రుల వాళ్లు ఎక్కువ లాభపడుతున్నారు. ఐదు వేలు బిల్లు అయ్యే చోట ఇరవై వేల రూపాయలు బిల్లు వేస్తున్నారు.

మరొక అంశం ఏమిటంటే మధ్యాహ్నం రెండు గంటల తరువాత సీనియర్ డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదు. ఎమర్జెన్సీ కేసులు వచ్చినప్పుడు పేషెంట్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి సీనియర్ డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి: అధ్యక్షా, అవసరమైనప్పుడు మాత్రమే రోగులను బయట ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరుగుతుంది. సాధ్యమయినంత వరకు ఆసుపత్రి స్థాయిలోనే చికిత్స చేయించే ప్రయత్నం జరుగుతుంది. నిజంగా అవసరమైనప్పుడు, కార్మికుడి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, కేసులను బయటి ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరుగుతుంది. సీనియర్ డాక్టర్లు

ఉండడం లేదని ప్రభాకర్ గారు చెప్పారు. అనుభవజ్ఞులైన డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉంటున్నారు. వారి పర్యవేక్షణలోనే చికిత్సలు జరుగుతున్నాయి. ఎక్కడా, ఏ లోపాలు లేకుండా ఇఎస్ఐ ఆసుపత్రులు కార్మికులకు సేవలందిస్తున్నాయి. అవసరమైతే సనత్‌నగర్‌లో ఇఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉన్నది. అక్కడికి రెఫర్ చేయడం జరుగుతుంది. నిమ్స్‌తో కూడా ఒప్పందం జరిగింది. అవసరమైతే కొన్ని ఎమర్జెన్సీ కేసులను అక్కడికి కూడా రెఫర్ చేయడం జరుగుతుంది. కార్మికులకు ఏ విధమైనటువంటి అన్యాయము జరుగదు. ఎక్కడైనా లోపాలు ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకువస్తే వెంటనే చర్యలు తీసుకుంటాము. రాములునాయక్ గారితో పాటు ప్రభాకర్‌గారు కూడా వచ్చినట్లయితే ఇఎస్ఐ ఆసుపత్రులను చూపిస్తాము.

## చారిత్రక దేవాలయాల అభివృద్ధి

ప్రశ్న నెం.1482(16)

డా.ఆర్.భూపతిరెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన గృహ నిర్మాణ, న్యాయ మరియు దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మక దేవాలయాలను పునర్నిర్మించడానికి ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా?

(ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

(ఇ) దేవాలయాలను అభివృద్ధి పర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెటు కేటాయింపులను చేస్తుందా?

(ఈ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

గౌ.న గృహ నిర్మాణ, న్యాయ మరియు దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి):-(అ) అవునండీ.

(ఆ) ఈ ప్రయోజనం కోసం ఏర్పాటైన అభివృద్ధి సంస్థల ద్వారా యాదగిరిగుట్ట, వేములవాడ దేవాలయాలు, వాటి చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధిని చేపట్టడం జరుగుతున్నది.

(ఇ) అవునండీ.

(ఈ) పైన పేర్కొన్న అభివృద్ధి సంస్థల కోసం 2016-17 బడ్జెటు అంచనాలో ఒక్కొక్క దానికి రూ.100 కోట్లను కేటాయింపు చేయడమయింది.

డా. ఆర్. భూపతిరెడ్డి: (స్థానిక సంస్థలు - నిజామాబాద్) అధ్యక్షా, మంత్రిగారి జిల్లా నిజామాబాద్‌లో ప్రసిద్ధ సరస్వతీ దేవాలయం ఉన్నది. బాసరకు వయా నిజామాబాద్ వెళతారు. ఆ దారిలో డిచ్‌పల్లి రామాలయం ఉంటుంది. అది 500 సంవత్సరాల క్రితం నిర్మించబడిన చాలా ప్రముఖమైన దేవాలయము. అది టూరిజం వారి పర్యాటక కేంద్రాల జాబితాలో కూడా ఉన్నప్పటికీ, ఎక్కువ మంది యాత్రికులు రావడం లేదు. అదే దారిలో జానకం పేటలో కూడా ఒక దేవాలయం, మరొకటి యామిషాలలో వెంకటేశ్వర స్వామి దేవాలయం ఉంది. ఇవన్నీ బాసర రూట్లో ఉంటాయి. వీటికి కూడా నిధులు కేటాయించి, అభివృద్ధి చేసి, కాపాడుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ పురాణం సతీష్‌కుమార్: అధ్యక్షా, పాత ఆదిలాబాద్ జిల్లా, నేడు కొత్తగా ఏర్పడిన కొమరం భీమ్ జిల్లాలో రెబ్బెం మండలం, గంగాపూర్‌లో బాలాజీ దేవాలయం ఉంది. మంచిర్యాల జిల్లా, దండేపల్లిలో సత్యనారాయణ స్వామి దేవాలయం ఉంది. ఈ రెండూ కూడా చారిత్రకంగా చాలా పేరు పొందాయి. గంగాపూర్ దేవాలయానికి మంత్రిగారు గత సంవత్సరం రావడం జరిగింది. మార్గశుద్ధ పౌర్ణమి రోజు ఇక్కడ పెద్ద జాతర జరుగుతుంది. ఈ రోజున వెంకటేశ్వర స్వామి తిరుపతి నుండి ఈ దేవాలయానికి వస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం మరియు నమ్మకం. మా చిన్నప్పుడు ఆ రోజున తిరుపతి టెంపుల్ మూసివేస్తారని విన్నాము. ఇప్పటికి కూడా కొన్ని ఘడియలు ఆ రోజున తిరుపతి దేవాలయాన్ని మూసి ఉంచుతారు. తెలిసిన భక్తులు ఆ రోజున తిరుపతికి వెళ్లరు. అంత విశిష్టత కలిగిన దేవాలయం ఈ గంగాపూర్ బాలాజీ టెంపుల్. కాని గత పాలకుల నిర్లక్ష్యము మరియు వారికి అంత నమ్మకం లేని కారణంగా గంగాపూర్ దేవాలయ అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. గత మార్గశుద్ధ పౌర్ణమి రోజున మంత్రిగారు వచ్చినప్పుడు దేవాలయ అభివృద్ధి కొరకు ఐదు కోట్ల రూపాయలను కేటాయిస్తామని చెప్పారు. దయచేసి ఒక స్థపతిని పంపించి, వాస్తు ప్రకారం గుడిని అభివృద్ధి చేయవలసిందిగా కోరుతున్నాను.

ఈ టెంపుల్‌కి ఉన్న మరొక ప్రత్యేకత ఏమిటంటే గుడి ముందు నీళ్లు ప్రవహిస్తుంటాయి. కాబట్టి గుడిలోకి వెళ్లే భక్తులెవరూ ప్రత్యేకంగా కాళ్లు కడుక్కోవలసిన అవసరం లేదు. ప్రతి కాలంలోనూ నీళ్లుంటాయి. వాగు దాటి ఆ గుడికి వెళ్లవలసి ఉంటుంది. ఇక రెండో అన్నవరంగా చెప్పుకుంటున్న గూడెం సత్యనారాయణ స్వామివారి గుడి. ఇది కూడా అభివృద్ధికి నోచుకోకుండా, నిర్లక్ష్యానికి గురి కాబడుతున్నది. కాబట్టి ఈ రెండిటినీ డెవలప్ చేసినట్లయితే తిరుపతి, అన్నవరం మన దగ్గరే ఉంటాయి. మన తెలంగాణలోనే ఆ రెండు దేవాలయాలు ఏర్పాటవుతాయని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్: (నామినేటెడ్) అధ్యక్షా, హైదరాబాద్‌కి అతి సమీపంలో రాచకొండ అనే చారిత్రాత్మక ప్రాంతం ఉన్నది. నాలుగు సంవత్సరాల క్రితం అక్కడ అతి పెద్ద శివలింగం బయటపడటం జరిగింది. అక్కడ ఉన్న స్థానికులు తమ స్వంత ఖర్చుతో ఒకషెడ్డుని ఏర్పాటు చేసి, నిత్యపూజలు జరగడానికి ఏర్పాటు చేశారు. మీ ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే అక్కడ ఒక దేవాలయ నిర్మాణానికి నిధులు కేటాయించినట్లయితే చరిత్రలో నిలిచిపోతుంతదనే విషయం ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పూల రవీందర్: (ఉపాధ్యాయ నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం, నల్గొండ) అధ్యక్షా నల్గొండ మున్సిపల్‌పరిధిలో ఉన్నటువంటి ఛాయా సోమేశ్వరస్వామి వారి ఆలయం సుమారు 11వ శతాబ్దకాలం నాటిది. నిత్యం వేలాది మంది భక్తులు ఈ దేవాలయాన్ని దర్శిస్తుంటారు. కాబట్టి ఈ గుడిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. అలాగే మా స్వంత గ్రామం చెరుకుపల్లి. ఇది నేషనల్ హైవే విజయవాడ రోడ్డుకి 10 కి.మీ. దూరంలో ఉంది. ఇది 12వ శతాబ్ద కాలం నాటి గొప్ప శివాలయం. ఇది నేడు పూర్తిగా శిథిలావస్థలో ఉంది. దీని అభివృద్ధి కొరకై నేను, మన డెప్యూటి ఛైర్మన్‌గారు ప్రభుత్వానికి లేఖలు రాయడం జరిగింది. దయచేసి మంత్రిగారు ఈ రెండు విషయాల పట్ల చొరవ తీసుకోవలసిందిగా కొరుతున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్: (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ఇంతకుమునుపు డా. భూపతిరెడ్డిగారు చెప్పినట్లు డిచ్‌పల్లిలోని ఖిల్లా రామాలయం కాకతీయులు నిర్మించిన చాలా ప్రసిద్ధిగాంచిన దేవాలయం. అదే విధంగా ఇందర్‌వాయిలోని సీతారామస్వామి ఆలయంతో పాటు, శీలం జానకీబాయి సంస్థవారు నిర్మించిన ఆలయం కూడా ఉంది. ఈ రెండూ కూడా చాలా పురాతనమైనవి. డిచ్‌పల్లి దేవాలయం వాస్తుకి కొంత విరుద్ధంగా ఉన్నది. దాని విషయమై ఒక ప్రతిపాదన కూడా మంత్రిగారికి సమర్పించడం జరిగింది. తూర్పు దిశలో రోడ్లు, మెట్లను నిర్మించడంతో పాటు, ఆ దేవాలయానికి శిఖరం కూడా లేదు కాబట్టి, ఈ రెండు ఆలయాల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే భక్తులకు మంచి పుణ్య క్షేత్రాలను అందించినవాళ్లమవుతాము కాబట్టి, మంత్రిగారు ఈ విషయంలో చొరవ చూపవలసిందిగా మీ ద్వారా నేను వారిని కోరుతున్నాను.

శ్రీ టి.భానుప్రసాదరావు: (స్థానిక సంస్థలు – కరీంనగర్) అధ్యక్షా, కొత్తగా ఏర్పడిన పెద్దపల్లి జిల్లాలో కాళేశ్వరం చాలా ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం. భక్తులకు అక్కడ బసచేయడానికి సరైనటువంటి వసతిగాని, మంచి కాటేజీలు గాని లేవు. కాబట్టి వాటి నిర్మాణం చేపట్టవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా పెద్దపల్లి జిల్లాలో ఓదెల మల్లికార్జునస్వామి దేవాలయం ఉంది. అక్కడ ఒక కొలను నిర్మించాలని చాలా కాలంగా ప్రజలు కోరుతున్నారు. కాబట్టి మంత్రిగారు కొలనును ఏర్పాటుచేసి, గుడిని అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, డా. భూపతిరెడ్డిగారు ప్రసిద్ధ దేవాలయాల గురించి అడగడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు మన తెలంగాణ దేవాలయాల పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రతి ఒక్కరికీ తెలుసు. మనం గొప్పగా చెప్పుకునే స్థాయిలో తెలంగాణలో ఒక్క దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేయడం జరగలేదు. ఎంతసేపటికీ తిరుపతి, శ్రీకాళహస్తి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం వంటి దేవాలయాల గురించే ఆలోచించేవారు. అటువంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ తిరుపతిగా తయారుచేయడానికి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని కొత్తగా నిర్మించడానికి పునాదులు వేయడం జరిగింది. అందులో భాగంగానే యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. దానికి ఛైర్మన్‌గా గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం కొరకు అనేక పనులు వేగంగా జరుగుతున్నాయి. నగరానికి అతి చేరువలో ఉండడం వల్ల, సెలవురోజుల్లో ఎక్కువ సంఖ్యలో భక్తులు అక్కడికి వెళ్లడం జరుగుతున్నది. ప్లాన్లు రూపొందించడం జరిగింది. ల్యాండ్ స్కేపింగ్‌గాని, రోడ్లు గాని, పార్కులుగాని పూర్తిస్థాయిలో తయారు చేయడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగింది. ఇందుకొరకు దాదాపు రెండువేల ఎకరాల భూసేకరణ జరపడానికి ప్రభుత్వం సంకల్పించింది. అందులో ప్రభుత్వ భూమి దాదాపు 565 ఎకరాలు, టెంపుల్ ల్యాండ్ 166 ఎకరాలు, అటవీ భూమి 467 ఎకరాలు, పట్టా భూములు దాదాపు 371 ఎకరాలు కలిపి మొత్తం 2,000 ఎకరాలు యాదగిరిగుట్ట దేవాలయ అభివృద్ధి కొరకు సేకరించడం జరుగుతుంది.

అందులోభాగంగా యాదగిరి పల్లి, సిద్ధాపూర్, మల్లాపూర్, దాసరపల్లి, గార్లపల్లి మరియు రాయగిరి వంటి గ్రామాలనుండి ఈ భూమిని సేకరించడం జరుగుతుంది. ప్రస్తుతానికి ఈ ఆలయ అభివృద్ధి కొరకు రూ.100 కోట్ల గ్రాంటుని ఇవ్వడం జరిగింది. ఈ డబ్బుని పి.డి. అకౌంట్‌లో డిపాజిట్ చేయడం జరిగింది. టెంపుల్ గుట్టమీద దాదాపు 14 ఎకరాల భూమి ఉంది. అక్కడ ఉన్న దుకాణదారులను ఒప్పించి, కొత్త నిర్మాణాలు జరిపిన తరువాత వారికి

దుకాణాలు కేటాయిస్తామని చెప్పి, వారిని ఖాళీ చేయించడం జరిగింది. నిర్మాణపనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. ఒక సంవత్సరం లోపల గుడిని పూర్తిచేసి, భక్తులు దర్శించుకునే విధంగా ప్రయత్నం చేస్తాము.

అదే విధంగా అక్కడ చౌల్ట్రీస్ మరియు కళ్యాణ మండపం వంటి పనులు జరుగుతున్నాయి. రాయగిరి నుండి యాదగిరి గుట్ట వరకు రోడ్డు వెడల్పు చేసి, four-lane రోడ్డుగా చేయడానికి పనులు జరుగుతున్నాయి. ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో రూ.80 కోట్ల వ్యయంతో ఈ పనులు జరుగుతున్నాయి. హైదరాబాద్ నుండి యాదగిరిగుట్ట వరకు ప్రత్యేకంగా రైల్వే లైను వేయడానికి, హెలీప్యాడ్ ఏర్పాటుచేయడానికి పనులు జరుగుతున్నాయి.

అదే విధంగా సిరిసిల్ల జిల్లాలో ఉన్న వేములవాడ అతి పురాతనమైన దేవాలయం. చాలామంది భక్తులు అక్కడికి వెళుతుంటారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా ఈ దేవాలయ అభివృద్ధి కొరకు ఒక కమిటీ వేయడం జరిగింది. ఒక స్పెషల్ ఆఫీసర్‌తో పాటు, ఎం.పి. కరీంనగర్, ఎమ్మెల్యే వేములవాడ, ఎమ్మెల్యే సిరిసిల్ల ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. వారితోపాటు జిల్లా కలెక్టరు మరియు ఎస్.పి. కూడా సభ్యులుగా ఉంటారు. ఈ దేవాలయ అభివృద్ధి కొరకు 2015-16లో కోటి రూపాయల వ్యయంతో కొన్ని పనులు చేపట్టడం జరిగింది. 2016-17 సంవత్సరంలో రూ.100 కోట్లను కేటాయించి, రూ.50 కోట్లను పి.డి. అకౌంట్‌లో డిపాజిట్ చేయడం జరిగింది. మాస్టర్‌ప్లాన్ క్రింద భూసేకరణ పనులు మొదలైనాయి. మిషన్ కాకతీయ కార్యక్రమంలో భాగంగా రూ.62 కోట్లతో గుడి చెరువుని అభివృద్ధి చేయడం జరుగుతుంది. వేములవాడకు సామాన్య భక్తులు చాలా ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. ఈ దేవాలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి రూ.400 కోట్ల వ్యయంతో ప్రణాళికలను రూపొందించడం జరుగుతుంది. ఈ విషయంలో శృంగేరి పీఠం వారి ఆమోదం తీసుకుని ముందుకుపోవడం జరుగుతుంది.

డిచ్‌పల్లి రామాలయం మరొక మూడు దేవాలయాల గురించి డా.భూపతిరెడ్డిగారు చెప్పడం జరిగింది. ఇవన్నీ దేవాదాయ శాఖ పరిధిలోకి వస్తాయి. రాష్ట్రంలో ఉన్న 1805 దేవాలయాలలో ధూపదీపనైవేద్యాల కొరకు నెలకు రూ.6000 కేటాయించడం జరిగింది. దేవాలయాలకు ఎటువంటి ఆదాయం లేదు. అయినప్పటికీ గౌరవ ముఖ్యమంత్రిగారు మొట్టమొదటిసారిగా సిజిఎఫ్ నుండి రూ.50 కోట్లు కేటాయించిన తరువాత ఈ దేవాలయాల కొరకు మరిన్ని ఎక్కువ నిధులు కేటాయించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

**11.20 ఉ.** అదేవిధంగా పురాణం సతీష్‌గారు కొమురంభీం జిల్లాలో రెబ్బెన గంగాపూర్ వెంకటేశ్వరస్వామివారి దేవాలయం, గూడెం సత్యనారాయణ దేవాలయాల గురించి అడిగారు. ఆ దేవాలయాల నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తున్నాము.

అదేవిధంగా బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రధాన దేవాలయమైన బుగ్గ శివాలయం, రాచకొండ శివాలయంలో బయటపడిన శివలింగానికి పూజల నిర్వహణ గురించి కర్నె ప్రభాకర్‌గారు అడిగారు. తప్పకుండా సంబంధిత అధికారులను పంపించి తాత్కాలికంగా ఏర్పాట్లు చేసి అన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకుపోవడం జరుగుతుంది.

పూల రవీందర్‌గారు నల్గొండలోని సోమేశ్వర దేవాలయం గురించి, చెర్లపల్లి శివాలయం గురించి, భానుప్రసాద్ రావు గారు కాళేశ్వరం దేవాలయం గురించి మాట్లాడడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు మేడిగడ్డ వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభిస్తున్న సందర్భంగా రూ.25కోట్లతో కాళేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగింది. దాని ప్రకారంగా ఆ కార్యక్రమం చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఓదేలు మల్లికార్జునస్వామి దేవాలయం గురించి, గంగాధరగౌడ్‌గారు రామాలయం గురించి చెప్పడం జరిగింది. భద్రాచలం విషయంలో కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు అక్కడ స్వయంగా పరిశీలించి ప్రణాళికలు రూపొందించిన విధంగానే కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. భద్రాచలం, బాసర, కొండగట్టు, ధర్మపురి క్షేత్రాలను అభివృద్ధి చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నాము. ఏదేమైనా కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం భక్తిభావన బాగా పెరిగింది. ఏ దేవాలయాంలో చూసినా బ్రహ్మాండమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేవాలయాలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు ఐదుగురు మంత్రులతో కలిపి ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ ఇచ్చే సూచనల మేరకు దేవాలయాల అభివృద్ధికి, పునరద్ధరణకు తప్పకుండా ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

### మత్స్య పరిశ్రమ అభివృద్ధి

ప్రశ్న నెం.1553(18)

సర్వశ్రీ నారదాసు లక్ష్మణరావు, కర్నె ప్రభాకర్, సంకూరి రాజు ఎమ్మెల్సీలు:- గౌరవనీయులైన పశు సంవర్ధక శాఖ, పాడి

పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో చేపల పెంపకాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఈవిషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

(ఇ) ఈ సంవత్సరంలో చేప పిల్లల సరఫరా నిమిత్తం ఖర్చు చేయాలని ప్రతిపాదించిన మొత్తం ఎంత? దాని వల్ల ప్రయోజనం పొందే కుంటుంబాల సంఖ్య ఎంత?

గౌ.న పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్):- (అ) అవునండీ

(ఆ) ప్రభుత్వ చేప పిల్లల కేంద్రాలను పటిష్టపరచడం, పంజర సంస్కృతిని ప్రోత్సహించడానికి నూటికి నూరు శాతం సబ్సిడీపై చేప పిల్లల సరఫరా నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరంలో రూ.104.01కోట్ల బడ్జెటును కేటాయించింది.

(ఇ) మత్స్య పరిశ్రమ అభివృద్ధి పథకం క్రింద 'నూటికి నూరు శాతం సబ్సిడీపై చేప పిల్లల సరఫరా' కోసం దాదాపు రూ.25కోట్ల వ్యయమవుతుందని అంచనా వేయడమయింది. ఈ కార్యక్రమం వల్ల 2.4లక్షల కుటుంబాలు ప్రయోజనం పొందే అవకాశం ఉంది.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మనకి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని బడుగు బలహీన వర్గాలు, వెనకబడిన తరగుతుల వాళ్లు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ మధ్య కాలంలో జరిగిన పరిణామాలు, ప్రభుత్వం చేపట్టిన ఆయా పథకాలను మీరు కూడా చూశారు. కాబట్టి ఈ క్వశ్చన్‌పై ఎక్కువ మంది సభ్యులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని మిమ్ములను కోరుతున్నాను అధ్యక్షా! వాళ్లందరూ మాట్లాడి మంచి సూచనలు చేస్తే భవిష్యత్తులో ఈవిషయంలో ఇంకా ఎక్కువ చేయడానికి అవకాశం ఉంటుంది. గంగపుత్రులు, ముదిరాజులు, ఇతర కమ్యూనిటీస్ వాళ్లు ఈ వృత్తిపై ఆధారపడి బతుకుతున్నారు. 1947 నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ఏ ప్రభుత్వాలు కూడా వీరిని ప్రాపర్‌గా ఎంకరేజ్ చేసిన సందర్భాలు లేవు. భవిష్యత్తులో వాళ్లు సామాజికంగా, ఆర్థికంగా ముందుకెళ్లడానికి, విద్యాపరంగా వాళ్లపిల్లలు ముందుకెళ్లడానికి ఇది చాలా దోహదం చేస్తుంది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చాలా పెద్ద ఎత్తున అమలు చేయడం జరుగుతోంది కాబట్టి ఇక్కడ సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు గారు, కర్నె ప్రభాకర్ గారు, సంకూరి రాజు గారు .. ఈముగ్గురూ ప్రశ్న వేశారు. కానీ ఇప్పుడు టైము చాలా తక్కువగా ఉందంటున్నారు. దయచేసి వారిని ఎక్కువ సేపు మాట్లాడడానికి అనుమతించండి. వాళ్లు సజెషన్స్ ఇస్తే ప్రభుత్వం స్వీకరిస్తుంది. ఈ చేపల వృత్తి మీద ఆధారపడి బతుకుతున్న వాళ్లంతా భవిష్యత్తులో తలెత్తుకొని తిరిగేలా ప్రభుత్వం ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

మిస్టర్ ఛైర్మన్: సభ్యులకు నా విజ్ఞప్తి ఏమంటే - సమయం లేదు, మినిస్టర్‌గారు మీ ప్రశ్నకి సమాధానం ఇచ్చారు, దాంతో సంతృప్తి చెందండి. ఇంకా రెండు ప్రశ్నలున్నాయి, సహకరిస్తే మంచిది.

శ్రీ నారదాసు లక్ష్మణరావు: (స్థానిక సంస్థలు - కరీంనగర్) అధ్యక్షా, ఈ చేప పిల్లల పెంపకం కార్యక్రమంలో కేవలం కొర్రమట్ట పిల్లలను మాత్రమే సప్లై చేశారు. వీటితోబాటు బొమ్మె పిల్లలను కూడా సప్లై చేసే అంశాన్ని పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్: అధ్యక్షా, ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాలు ఈ కార్యక్రమానికి కేవలం ఒకకోటి రూపాయలు మాత్రమే ఇచ్చాయి. కానీ నేడు రూ.104కోట్లు ఇచ్చినట్లుగా మంత్రిగారు చెప్పడం జరిగింది. ఆవిధంగా పెద్ద మొత్తంలో ఇచ్చినందుకు ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ చేపల వృత్తికి సంబంధించి బెస్త కుటుంబాలు, ముదిరాజుల కుటుంబాలు మాత్రమే చెరువుల మీద ఆధారపడి బతుకుతున్నారు. వీళ్లకి నూరు శాతం సబ్సిడీపై చేప పిల్లలను సరఫరా చేయడం జరుగుతోంది. మా ఊరిలో 200 మత్స్యకారుల కుటుంబాలున్నాయి. ఒకప్పుడు ఆ కుటుంబాలు బాగా బతికాయి. కానీ ఊర్లో బతుకు లేక హైదరాబాదుకు వచ్చి దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట ప్రాంతాలలో బతుకుతున్నారు. అయితే మన ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి ఊరికి వెళ్లాలనే ఆలోచన వాళ్లు చేస్తున్నారు. నా రిక్వెస్ట్ ఏమంటే - గంగపుత్రులు, ముదిరాజులే గాకుండా మాకు కూడా మత్స్యశాఖ ద్వారా చేప పిల్లలను నూరు శాతం సబ్సిడీ మీద సరఫరా చేయాలని వేరే కమ్యూనిటీస్ వాళ్లు కూడా డిమాండ్ చేస్తున్నారు, మాకు కూడా ఆ హక్కు కల్పించండని డిమాండ్ చేస్తున్నారు. అడవులకు సంబంధించి అటవీ విధానం ఉన్నట్లుగా రాష్ట్రంలో ఏదైనా మత్స్య విధానం తీసుకొచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? వాళ్లకి ద్విచక్రవాహనాలు ఇవ్వాలని అడుగుతున్నారు. ఆవిధంగా వాహనాలు ఇస్తే చేపలను మార్కెట్‌కి తీసుకెళ్లి అమ్ముకునే అవకాశముంటుంది. దాని గురించి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సంకూరి రాజు: (స్థానిక సంస్థలు - రంగారెడ్డి) అధ్యక్షా, కేవలం పెద్ద పెద్ద చెరువులను ఐడెంటిఫై చేసి అందులో చేప పిల్లలను వేస్తున్నారు. వాటితోబాటు గ్రామాలలో ఉండే చిన్న చిన్న కుంటలు,

చెరువుల్లో కూడా చేప పిల్లలను వేస్తే బాగుంటుందని మంత్రిగారికి నా సూచన.

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్: అధ్యక్షా, సభ్యులు నారదాసు లక్ష్మణరావు గారు మాట్లాడుతూ బొమ్మెల గురించి చెప్పారు. అవి సాధారణంగా చెరువుల్లో ఉత్పత్తి అవుతుంటాయి కాబట్టి వేరేగా వాటిని వేయవలసిన అవసరం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మత్స్యకారులు గతంలో సొసైటీలు ఏర్పాటు చేసుకున్న విషయం మనందరికీ తెలుసు. కానీ ఏ ప్రభుత్వాలు కూడా వారిని ఆదుకోవడానికి ముందుకు రాలేదు. గత ఉమ్మడి రాష్ట్రంలో దీని బడ్జెట్ రూ.5కోట్లు, కానీ ఖర్చు పెట్టింది మాత్రం ఒక కోటి రూపాయలే. అయితే తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత, ముఖ్యంగా మన ముఖ్యమంత్రిగారు పేద ప్రజల పట్ల ఉన్న తన నిబద్ధతని చాటుకోవడానికి ఈరోజు రూ.101కోట్ల బడ్జెట్ పెట్టడమే గాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఆయా గ్రామాలలో ఉన్న చెరువుల గురించి నిర్ణయం తీసుకోబోతున్నారు. పెద్ద ఎత్తున జరిగిన చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, సర్పంచులు, జడ్పిటిసిలు, ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయడం జరిగింది. దీంతోబాటు కేజ్ కల్చర్‌ను కూడా ప్రమోట్ చేస్తున్నాం. మత్స్యకారులకు భవిష్యత్తులో మార్కెటింగ్ ఫెసిలిటీస్ కల్పించే విషయమై గౌరవ సభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రతి ప్రాంతంలో ఒక చేపల మార్కెట్ ఉండాలి కాబట్టి మీరేదైనా సైటును ఐడెంటిఫై చేసి, సంబంధిత రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులతో మాట్లాడి స్థలం ఇప్పిస్తే అక్కడ చేపల మార్కెటుని ఏర్పాటు చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సొసైటీల సంఖ్యను పెంచడానికి ఒక విధానం తీసుకోమని ప్రభాకర్ సూచించారు. గత ప్రభుత్వాలు ఆదుకోలేదు కాబట్టి మేము సొసైటీలలో ఉండి ఏమి ప్రయోజనం అని భావించి మత్స్యకారులు సొసైటీలలో సభ్యులు కాలేదు. పెద్ద ఎత్తున కార్యక్రమం జరుగుతోంది కాబట్టి అవసరమైతే కొంత సడలింపు చేసుకొని, ఒక పాలసీ తీసుకొచ్చి పెద్ద ఎత్తున సొసైటీలను ఏర్పాటు చేసి, సభ్యులను చేర్పించాలి. ఈ చేపల మీద సంబంధిత కమ్యూనిటీస్ వారికే పూర్తి అధికారం ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. కాబట్టి ఈ విషయంలో అందరికీ పూర్తిగా సహకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. చేపల పెంపకం జీవనోపాధిగా ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం రెడీగా ఉంది.

మత్స్యకారులకు ద్విచక్ర వాహనాలు ఇచ్చే విషయం గురించి సభ్యులు అడిగారు. 75శాతం సబ్సిడీ మీద మోపెడ్స్ మాత్రమే గాకుండా అవసరమైతే పెద్ద వాహనాలు కూడా ఇస్తున్నాం.

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారికి రిక్వెస్ట్, సమయం అయిపోయింది, దయచేసి కూర్చోవాలి. సమయాభావం వల్ల మిగతా ప్రశ్నలను వాయిదా వేయడమైంది.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి : (స్థానిక సంస్థలు – నల్గొండ) దేవాలయాల మీద మాట్లాడడానికి ఎక్కువ సమయం కేటాయించారు గానీ ఎంతో ప్రధానమైన మెడికల్ అండ్ హెల్త్ మీద వేసిన క్వశ్చన్‌కి సంబంధించి మాత్రం ఎక్కువ సమయం ఇవ్వలేదు. దేవాలయాలకు వేల కోట్ల ఖర్చు పెడుతున్నారు కానీ ప్రజా వైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్: ఆరోగ్యం మీద క్వశ్చన్ వచ్చినపుడు నేను చెప్పాను, ఈ క్వశ్చన్‌ని ఆపేసి మరొకసారి చర్చ పెట్టుకుందామని సూచిస్తే మీరెవ్వరూ వినలేదు. అధికార పక్షం నుంచి అభ్యంతరం వస్తే .. చర్చ పెట్టుకుందామని చెప్పాను. తప్పకుండా ఆరోగ్యం మీద మాట్లాడుదాం. టెంపుల్స్ విషయం వచ్చినపుడు అందరికీ అవకాశం ఇచ్చాను, ఆవిధంగా ఇవ్వడం వల్ల నాకు రెండు ప్రశ్నలు మిగిలిపోయాయి. అవకాశం ఇవ్వకపోతే సభ్యులు బాధపడతారు, ఇస్తే ఈవిధంగా నాకు రెండు ప్రశ్నలు పోయాయి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : సార్, ఈ మెడికల్ అండ్ హెల్త్ గురించి మనం బిఏసి లో కూడా మాట్లాడుకున్నాం కాబట్టి ఆ అంశాన్ని షార్ట్ డిస్కషన్ క్రింద టేకప్ చేస్తే బాగుంటుందని నా సూచన.

మిస్టర్ ఛైర్మన్: తప్పకుండా షార్ట్ డిస్కషన్ క్రింద టేకప్ చేద్దాం. Now, Special Mention.

## 1. SPECIAL MENTION

SRI MOHAMMED ALI SHABBIR: Thank you Chairman Sir. I would like to submit following issues during the Special Mention.

(1) Payment of PRC-2014 arrears of NINE months to the Government Employees and Pensioners are pending since two & half years.

(2) Immediate release of arrears as the Government is getting surplus revenue generations.

అధ్యక్షా, తమరు కూడా ప్రభుత్వోద్యోగుల సంఘ నాయకులుగా పని చేశారు. అలాగే చీఫ్ విప్ పాతూరి సుధాకర్ రెడ్డి గారు కూడా ఉపాధ్యాయుల సంఘ నాయకులుగా పని చేశారు. ఆ ఉద్యోగులందరికీ 2014లో ప్రకటించిన పిఆర్‌సి కి సంబంధించి తొమ్మిది నెలల బకాయిలు గత రెండున్నర సంవత్సరాలుగా పెండింగులో ఉన్నాయి. ఫైనాన్స్ మినిస్టర్‌గారు కూడా సభలోనే

ఉన్నారు కాబట్టి, వెంటనే ఆ బకాయిలను రిలీజ్ చేయాలని మీరు వారికి ఆదేశాలు ఇస్తారని ఆశిస్తున్నాను.

**2. వాయిదా ప్రతిపాదన :**

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు ఇతరులు ... ఒకవైపు నీతివంతమైన పాలన, అవినీతి రహిత సమాజమంటూ, రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ, అవినీతికి ఆస్కారం కలిగించే విధంగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ అనైతిక చర్యలపై వెంటనే చర్చించాలంటూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైంది.

టీ విరామం కొరకు సభను పదిహేను నిముషాలు వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 11.35 a.m. for 15 minutes for tea break)

**11.40 ఉ.** (తేనీటి విరామానంతరం సభ తిరిగి 11.55 గంటలకు సమావేశమయింది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఛైర్మన్ : పెద్దనోట్ల రద్దు – రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రకటన చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

III. లఘు చర్చ

**పెద్దనోట్ల రద్దు – రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం**

శ్రీ కె.చంద్రశేఖర రావు : గౌరవ ఛైర్మన్ గారు, దేశంలో విపరీతంగా పెరుగుతున్న నల్లధనాన్ని నిర్మూలించడం, నకిలీ నోట్ల చలామణిని అడ్డుకోవడం, రాజకీయ అవినీతిని సమూలంగా నిర్మూలించడం, రాజకీయ వ్యవస్థను సంపూర్ణంగా ప్రక్షాళన చేయడం, తీవ్రవాదాన్ని ఉగ్రవాదాన్ని నియంత్రించడం, తద్వారా అవినీతి రహిత భారతదేశ నిర్మాణం లక్ష్యమని చెబుతూ భారత ప్రధాని గౌరవనీయులు శ్రీ నరేంద్ర మోదీ గారు చలామణిలో ఉన్న పెద్ద నోట్లను రద్దు చేస్తున్నట్లు నవంబర్ 8న ప్రకటించారు. ప్రజలు తమ వద్ద ఉన్న పాత రూ.500 మరియు రూ.1000 నోట్లను డిసెంబర్ 30వ తేదీలోగా బ్యాంకులలో జమ చేసుకోవాలని కోరారు. ఇదే విషయాన్ని తెలియచేస్తూ భారత ప్రధాన మంత్రి గారి నుండి ముఖ్యమంత్రికి లేఖ కూడా అందింది.

దేశ ప్రయోజనాల కోసం చేపట్టిన ఈ చర్యను తెలంగాణ ప్రభుత్వం మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నది. అదే సమయంలో అన్ని రూపాలలో ఉన్న నల్లధనాన్ని నిర్మూలించే దిశగా భారత ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నది. కేవలం కరెన్సీ రూపంలోనే కాకుండా.. వజ్రాలు, బంగారం నిలువల రూపంలో, షేర్ల రూపంలో, విదేశీ కరెన్సీ రూపంలో, క్రోనీ కాపిటలిజం మార్గంలో... ఇంకా బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్ నుంచి, మారిషస్, సింగపూర్ దేశాల నుంచి మనీ లాండరింగ్ ద్వారా మన దేశంలోకి ప్రవహిస్తున్న నల్లధనాన్ని పూర్తిగా కట్టడి చేసే దిశగా భారత ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం పక్షాన సూచిస్తున్నాము. ఈ ప్రక్రియ పూర్ణక్రాంతిని సాధించే వరకు కొనసాగినప్పుడే ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయని ప్రభుత్వం బలంగా నమ్ముతున్నది.

ఈ అంశం అమలులో ప్రజలు ఎదుర్కొంటున్న సాధక బాధకాలను, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో, ఆర్.బి.ఐ.తో

సంప్రదింపులు జరుపుతున్నది. ఎప్పటికప్పుడు తగు పరిష్కారాలు సూచిస్తున్నది. రాష్ట్రముఖ్యమంత్రిగా నవంబర్ 19న నేను స్వయంగా ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్రమోది గారిని కలిసి రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితిని నివేదించాను. చేపట్టాల్సిన చర్యలు సూచించాను. ఇదే క్రమంలో అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజీవ్ శర్మ గారు నవంబర్ 22న ఒక లేఖను, నవంబర్ 26న మరో లేఖను రిజర్వు బ్యాంకు గవర్నర్‌కు రాశారు. రాష్ట్రానికి అవసరమైన సుమారు 5000 కోట్ల రూపాయలను చిన్న నోట్ల రూపంలో పంపించవలసిందిగా లేఖలో విజ్ఞప్తి చేశారు. రిజర్వు బ్యాంకు అధికారులు డిసెంబర్ 15న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమాధానమిస్తూ, రాష్ట్ర ప్రజల అవసరాలకు తగినట్లు నగదు పంపనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణరావు గారు నవంబర్ 21న రిజర్వుబ్యాంకు అధికారులకు లేఖ రాస్తూ, రాష్ట్ర అవసరాలను తగినంత నగదు పంపడంలో జరుగుతున్న లోపాలను పేర్కొన్నారు. ఆసరా పింఛన్లు ఇచ్చే విషయంలో ఏర్పడుతున్న ఇబ్బందులను తెలియచేశారు. రైతులు, చిన్న వ్యాపారులు, దినసరి కూలీలపై పడుతున్న ప్రభావాన్ని వివరించారు. ఐదువేల కోట్ల రూపాయల మొత్తాన్ని రూ.500, రూ.100 నోట్ల రూపంలో సత్వరమే పంపాలని కోరారు. ఇదే విషయంపై ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి ప్రదీప్ చంద్ర గారు

కూడా డిసెంబర్ 8న లేఖ రాస్తూ, ఎటిఎంలలో తగిన డబ్బు ఉండడం లేదనే విషయాన్ని దృష్టికి తెచ్చారు. తెలంగాణ ఆర్థికశాఖ మంత్రిగారు రెండుసార్లు జరిగిన జి.ఎస్.టి. కౌన్సిల్ సమావేశాల్లో చిన్న నోట్లు ఎక్కువగా పంపించవలసిన అవసరాన్ని బలంగా తెలియచేశారు. ప్రభుత్వ శాఖలలో పాత నోట్ల ద్వారా బిల్లుల చెల్లింపుకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర మున్సిపల్ శాఖా మాత్యులు చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగా స్పందించి, దేశమంతా అన్ని రాష్ట్రాల్లో పాత నోట్ల ద్వారా బిల్లుల చెల్లింపుకు అనుమతిచ్చింది. తర్వాత గడువును పెంచమని చేసిన విజ్ఞప్తిని కూడా కేంద్రం పరిగణలోకి తీసుకుంది. ఆర్.బీ.ఐ ఇచ్చిన లెక్కల ప్రకారం... ఇప్పటి దాకా మన రాష్ట్రానికి వచ్చిన నగదు 19,109 కోట్ల రూపాయలు. రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకులలో ప్రజలు డిపాజిట్ చేసిన మొత్తం 57,479 కోట్ల రూపాయలు. ప్రజల సమస్యలను మానవీయ దృక్పథంతో అర్థం చేసుకున్న ప్రభుత్వం బ్యాంకుల వద్ద మహిళలకు, వృద్ధులకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయవలసిందిగా బ్యాంకర్లను కోరింది.

పెద్దనోట్ల రద్దు తర్వాత ఉత్పన్నమైన పరిస్థితిని ప్రభుత్వం జాగ్రత్తగా అంచనా వేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకున్నది. వెనువెంటనే నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి చర్యలు ప్రారంభించింది. నగదు రహిత లావాదేవీలు జరపడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ అధ్యయన సంస్థలు ఇప్పటికే తేల్చాయి. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా సిద్దిపేట నియోజక వర్గాన్ని నగదు రహిత లావాదేవీల నియోజకవర్గంగా మలిచేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఇప్పటికే అదే నియోజకవర్గంలోని ఇబ్రహీంపూర్ గ్రామాన్ని నగదు రహిత లావాదేవీల గ్రామంగా మార్చగలిగింది. ఇటీవల జరిగిన కలెక్టర్ల సదస్సులో నగదు రహిత లావాదేవీల కోసం తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా చర్చించింది. ప్రతీ జిల్లాలో కూడా కొన్ని గ్రామాలను త్వరలోనే నగదు రహిత లావాదేవీలు నిర్వహించే గ్రామాలుగా ప్రకటించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు కలెక్టర్లు చెప్పారు.

నగదు రహిత లావాదేవీల విషయంలో విధానపరమైన నిర్ణయాల కోసం ఒక కేబినెట్ సబ్ కమిటీని నియమించింది. అమలును వేగవంతం చేయడం కోసం ఒక టాస్క్‌ఫోర్స్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. ప్రజలలో విశ్వాసం కలిగించే విధంగా నగదురహిత లావాదేవీల కోసం టిఎస్ వ్యాలెట్‌ను ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకరాబోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో నగదు రహిత లావాదేవీలు ఎక్కువగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నది.

**12.00 మ.** మిస్టర్ ఛైర్మన్ : పెద్ద నోట్ల రద్దు – రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారిని చర్చను ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్ద నోట్ల రద్దు – రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం గురించి మాకు నోట్ ఇవ్వడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కౌన్సిల్‌కి వచ్చినందుకు, మా కౌన్సిల్ తరఫున మరియు అపోజిషన్ తరఫున వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, దాని కంటే ముందు కొన్ని వివరాలు చెబుతాను. దయచేసి మీరు కొంచెం ఓపికతో మా సభ్యులు చెప్పే కొన్ని మంచి సలహాలు విని, ప్రధానమంత్రి గారికి తెలియజేస్తే బాగుంటుంది. 8th November, 2016 is the dark day for India. ఎవరు ఊహించలేని విధంగా రాత్రికి రాత్రే భారతదేశానికి ఒక సునామి వచ్చినట్లుగా పెద్ద నోట్లను రద్దు చేయడం జరిగింది.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : సభ్యులందరికి తమ ద్వారా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. వాస్తవానికి Broad Fiscal Policy lies with the Government of India. దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినటువంటి పాలసీ నిర్మాణం, ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం. అది మన రాష్ట్ర పరిధిలోని అంశం కాదు. అయినప్పటికీ మొన్న జరిగినటువంటి బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశానికి నేను హాజరు కావడం జరిగింది. ఇక్కడ హాజరు కాలేదు. అక్కడ శాసనసభ ప్రతిపక్షనాయకులు శ్రీ జానా రెడ్డి గారు ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేశారు. పెద్ద నోట్ల రద్దు వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మీద పడ్డటువంటి ప్రభావం, Impact of the demonetization on the economy of the State అనే పరిమితమైన సబ్జెక్టును మనం చర్చించాలని వారు అన్నారు. ఎందుకోసమని అడిగితే ప్రజలు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రైతాంగం, చిన్న వ్యాపారులు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు, ఆ విషయాలను మనం ఎఫెక్టివ్‌గా మాట్లాడి, మన వరకే పరిమితమై, కేంద్రానికి తెలియజేద్దామని చెప్పారు. అందుకు నేను అంగీకరించడం జరిగింది. సభ్యులకు నా విజ్ఞప్తి ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి పాలసీ మీద చర్చించేటటువంటి అధికారం మన రాష్ట్ర లెజిస్లేచర్‌కు లేదు. మన అసెంబ్లీకిగాని, కౌన్సిల్‌కిగాని లేదు. ఇది మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఒకవేళ అలా చేసినట్లయితే రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన వాళ్లమవుతాము. బిఏసిలో కూడా అంత వరకే అనుమతి ఇచ్చారు.

నా రిక్వెస్ట్ ఏమిటంటే, ప్రధాన మంత్రి, సభలో లేని వ్యక్తుల గురించి కేంద్ర ప్రభుత్వ పాలసీ విషయంలో విమర్శించేటటువంటి అధికారం, అవకాశం చట్టపరిధిలో లేదు. అందువల్ల తెలంగాణ రాష్ట్రం

మీద ఉన్న ఇంపాక్ట్ గురించి గౌరవ సభ్యులు ఏమైనా సూచనలు చేయదలచుకున్నా, మాట్లాడదలచుకున్నా మంచిదే. కాని బ్లాక్ డే, వైట్‌డే, సునామి అంటువంటి మాటలు అనడం కరెక్టు కాదు. మనం ఎవరినో విమర్శించడం కోసం చేయడం లేదు. దీని ద్వారా మన రాష్ట్రంలో జరగబోయే పరిణామాల మీద చర్చించుకుందాం. అనవసరంగా వివాదాలకు దారితీసుకోవద్దని, సభ్యులందరికి వినయపూర్వకంగా తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పెద్ద నోట్ల రద్దు గురించి మాట్లాడడానికే కదా ఈ చర్చకు వచ్చింది. పెద్ద నోట్ల రద్దు వల్ల ప్రజలు పడే ఇబ్బందుల గురించి ఒక రెండు మూడు నిమిషాలు మాట్లాడి, మన రాష్ట్ర విషయమై తమరు నోట్ ఇచ్చిన దాని గురించి మాట్లాడతాను. బ్లాక్‌డే అని ఎందుకన్నానంటే నవంబర్ 8వ తేదీన వెయ్యి, ఐదు వందల నోట్లను గౌరవ ప్రధానమంత్రిగారు సడన్‌గా రద్దు చేశారు. దాని తరువాత మూడు అంశాల గురించి వివరించారు.

ఒకటి – నల్ల ధనం లేకుండా చేసి, వచ్చిన ఆ డబ్బులను మన భారతదేశంలో సంక్షేమ పథకం కొరకు ఉపయోగిస్తామని అన్నారు. అందుకు అందరితోపాటు, నేను సమర్థించాను.

రెండు – ఈ నల్ల ధనం టెర్రరిస్టులకు దిగుమతి అవుతుందని, దాని వల్ల టెర్రరిజం బాగా పెరిగిపోతుందని, అలాగే నక్సలైట్లకు కూడా ఈ నల్లధనం చేరుతుందని, అందువల్ల ఈ రెండింటిని ఆపేందుకు అని చెప్పారు.

మూడు – అలాగే దొంగ నోట్లు కూడా ముద్రిస్తున్నారని.

ఈ మూడు కారణాల వల్ల పెద్ద నోట్లను రద్దు చేయడం జరిగిందన్నారు. కానీ సడన్‌గా రద్దు చేసి చిన్న నోట్లను కాకుండా, రెండు వేల నోట్లను విడుదల చేశారు. దాని వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. తమరు కూడా ప్రజల ఇబ్బందుల గురించి ప్రధానమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారని పేపర్లో చూశాం. ఇప్పటికీ 38 రోజులు గడుస్తున్నా ప్రధాన మంత్రిగారు చెప్పిన విషయాలలో ఏ ఒక్కటి పూర్తి కాలేదు. అందులో

మొదటిది – రూ.15.40 లక్షల కోట్లు ముద్రించామని చెప్పారు. దాంట్లో 95 శాతం అన్ని బ్యాంకులకు వచ్చేశాయి. అయితే, చలామణి అవుతున్న దాంట్లో నల్లధనం వచ్చేసినట్లే, దొంగ నోట్లు వచ్చేసినట్లే.

రెండవది – నవంబర్ 8వ తేదీన పెద్దనోటన్లు రద్దు చేయడం జరిగింది. 11వ తేదీన కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ జరిగిన చోట కొత్త రెండు వేల నోట్లు దొరికాయి. కొత్త ఐదు వందల నోట్లు ఇంకా బయటికే రాలేదు అక్కడ పట్టుకోవడం జరిగింది.

మూడవది – రాష్ట్ర ప్రభుత్వం దొంగనోట్లు 13 – 14 లక్షల కోట్లు వస్తాయని అన్నారు. ఇప్పటికే 15 లక్షల కోట్లు వచ్చేసింది. అంటే ప్రధానమంత్రి గారు అనుకున్న ఈ మూడు అంశాలన్నింటిలో విఫలమయ్యారు. భారతదేశం మొత్తం 125 కోట్లమంది ప్రజలలో 40 కోట్ల మంది ప్రజలు ఎక్కడ ఉన్నారు సార్... బ్యాంకుల ముందు, ఏటియమ్‌ల ముందు, పోస్ట్ ఆఫీస్ ముందు లైన్‌లో డబ్బులు జమ చేసేందుకు, తీసుకునేందుకు ఉన్నారు. లేదా టి.వి.ల ముందు కూర్చున్నారు. ఎందుకు టి.వి.ల ముందు కూర్చున్నారంటే..... మీకు ఒక ఉదాహరణ చెబుతాను. ఏవరైనా వివిపి ఆసుపత్రిలో ఉంటే బులెటిన్ ఇస్తారు. కుమారి జయలలిత గారు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నప్పుడు ప్రతి నాలుగు, ఐదు గంటలకు ఒకసారి ఆసుపత్రి వారు ఒక బులెటిన్ ఇచ్చారు. పేషెంట్ వెంటిలేటర్ నుండి బయటకు వచ్చారని, బిపి అదుపులో ఉందని, షుగర్ అదుపులో ఉందని ఒక అఫీషియల్ బులెటిన్ ఇస్తారు. తమకు తెలియని విషయం కాదు.

అలాగే టి.వి.లలో చూశాం, కేంద్రప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని ప్రతి ఐదు గంటలకు ఒకసారి ఆ నిర్ణయాన్ని మార్చుకుంటున్నారు. ఒకసారి డిసెంబర్ పదిహేనవ తేదీ వరకే అని, లేదు పదవ తేదీ వరకే అని, ఒకసారి చెక్‌లు చెల్లుతాయని ఒకసారి చెల్లవని, వెయ్యి రూపాయల నోట్లు చెల్లుతుందని, ఐదు వందల నోట్లు చెల్లదని, తరువాత వెయ్యి రూపాయల నోట్లు చెల్లదని, రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ గారు ఒకసారి అనౌన్స్ చేస్తున్నారు, రిజర్వ్ బ్యాంకు వారు ఒకసారి అనౌన్స్ చేస్తున్నారు, ప్రధానమంత్రి గారు ఒకసారి అనౌన్స్ చేస్తున్నారు. ఈ పెద్దనోట్ల రద్దు వల్ల మహిళలు బంగారం కొనుక్కుంటున్నారు. మన రాష్ట్రంలోనే దాదాపు తొమ్మిది మంది చనిపోయారు. ముఖ్యమంత్రిగారు – కేంద్ర ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుందని ప్రకటనలో చెప్పారు. వారి ఉద్దేశ్యాన్ని తప్పు పట్టడం లేదు కానీ, నోట్ల రద్దు నిర్ణయం అసంపూర్తిగా ఉన్నది.

అదేవిధంగా కో–ఆపరేటివ్ బ్యాంకులలో రైతులు దాచుకున్న డబ్బులు అడిగితే ఇవ్వడం లేదు. అంటే రైతులు దొంగలా సార్? అన్ని బ్యాంకులలో, పోస్ట్ ఆఫీసులలో వారానికి రూ.24,000/– ఇస్తున్నామన్నారు. మన అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్నటువంటి బ్యాంకులోకి డబ్బులు తీసుకోవడానికి వెళితే రూ.4,000/– కంటే ఎక్కువ ఇవ్వడం లేదు. ఇంకో రోజు వెళితే సర్వర్ డౌన్ ఉందని అన్నారు. అంటే ఒక్క అసెంబ్లీ బ్యాంకులోనే రూ.24,000/– ఇవ్వలేక

పోతున్నారు. అన్ని బ్యాంకులు, పోస్టాఫీసుల్లో కనీసం రూ.24,000/– అయిన ఇవ్వండని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ వారు కేంద్ర ప్రభుత్వానికి చెప్పడం జరిగింది.

దాదాపుగా ఒక ఐదు లక్షల మంది దగ్గర నల్లధనం ఉండవచ్చు. ఆ విషయం కేంద్రప్రభుత్వానికి తెలియదా సార్? దానిగురించి 125 కోట్ల మంది మంది ప్రజలను బ్యాంకుల ముందు క్యూలో నిలబెట్టారు. మన దేశంలో సుమారు యాభై వేల బ్యాంకులు ఉండవచ్చు. ఉన్నటువంటి బ్యాంకులు కూడా మన అదుపులో లేనప్పుడు పెద్ద నోట్లు రద్దు చేస్తే నల్ల ధనం ఎంత వరకు దొరికింది. ఇవ్వాళ నెల్లూరులో శేఖర్‌రెడ్డి అనే వ్యక్తి దగ్గర డెబ్బై కోట్ల దాకా కొత్త రెండు వేల నోట్లు దొరికాయి. అంటే బ్యాంకులనే అదుపులో ఉంచనప్పుడు కోట్లాది ఖాతాదారులను ఎలా కంట్రోల్ చేస్తారు? బంగారం కొన్న వారిని ఎలా కంట్రోల్ చేస్తారు? నేను చెప్పేది ఏమంటే, మొత్తంగా కేంద్ర ప్రభుత్వం విఫలమయింది. మీరు డబ్బులు పూర్తిగా మన రాష్ట్రానికి వచ్చే వరకు క్యాష్‌లెస్ సొసైటీగా చేద్దామని, దానివలన ట్యాక్స్ విషయంలో ఒక పారదర్శకత ఉంటుందని అన్నారు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు ః అధ్యక్షా, నేను మళ్లీ మళ్లీ విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం విఫలమయిందని మనం అనటానికి లేదు. మన సభ పరిధి కాదు. కాబట్టి సభలో లేని వారి గురించి మనం అనడానికి లేదు. ఆన్ రికార్డు పోవద్దు. రికార్డులో పెడితే, అందులో ఉండిపోతుంది. దయచేసి ఆ పదాన్ని రికార్డు నుండి తొలగించండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ ః అధ్యక్షా, ఏడు మండలాల గురించి అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయానికి గాను ఖమ్మం జిల్లాకు వ్యతిరేకంగా నిర్ణయం చేయడం జరిగింది. ఇదే హౌస్‌లో ఐదు మండలాలు మాకు ఇవ్వమని రిజల్యూషన్ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం పూర్తిగా అమలు కాలేదంటే, ఆ విషయాన్ని ఆన్ రికార్డులో నుండి తీసేయమంటే, అది unconstitutional కాదు. నేను అనేది ఏమిటంటే, తమరు మన బ్యాంకుల్లో రూ.54 వేల కోట్లు జమ అయిపోయిందని అన్నారు. కానీ, వెయ్యి కోట్ల రూపాయల వరకే ప్రజలకిచ్చారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అంచనా ప్రకారం ఎన్ని వేల కోట్ల రూపాయలు మనకు నష్టం జరుగుతుంది. తరువాత ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టులు ముందుకు పోవాలి, తెలంగాణ ప్రజలకు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో అష్యూరెన్స్ ఇచ్చారు. ఈ సంవత్సరం ఒక లక్షముప్పైవేల కోట్ల రూపాయలను మనం బడ్జెట్‌లో పెట్టుకున్నాము. అలాంటి సమయంలో మనకు ఎంత రెవెన్యూ లాస్ అవుతుంది. కేంద్ర ప్రభుత్వం తమరికి హామీ ఏమైనా ఇచ్చిందా? లేదా వేరే సోర్స్ ద్వారా పూర్తి చేస్తున్నారా? ఇవాళ క్యాష్‌లెస్ సొసైటీని సిద్ధిపేటలోని ఇబ్రహీంపూర్‌లో చేస్తామంటున్నారు. చాలా సంతోషం.

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలైంది. ఇంత వరకూ మనం నూరు శాతం అక్షరాస్యతను సాధించలేకపోయాము. ఇంకా దేశంలో 70 శాతం అక్షరాస్యత ఉంటే, తెలంగాణా రాష్ట్రం మాత్రం 64 శాతం మాత్రమే ఉన్నది. మన రాష్ట్రంలో ఉన్న మొత్తం బ్యాంకులు 5,259. అందులో నుండి 4 కోట్ల ప్రజలు ఆర్థిక లావాదేవీలు ఎంతవరకూ జరుపుకోగలరు? అలాగే, 8,458 ఏటిఎమ్‌లు ఉన్నాయి. వాటిల్లో 80 శాతం ఏటిఎమ్‌లు పనిచేయడం లేదు. ఇవాళ పొద్దున నేను వచ్చేదారిలో చూస్తే ఏటిఎమ్‌ల దగ్గర పెద్ద క్యూలైన్ ఉన్నది. ఎప్పటి వరకూ వాళ్లు అలా క్యూలో నుంచోవాలి? వాళ్లు కష్టపడి సంపాదించిన సొమ్ము తీసుకోవడానికి కూడా కేంద్రం ఆంక్షలు పెడుతుంది. కేంద్ర ప్రభుత్వానికి ఏం హక్కు ఉంది?

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి కేంద్రప్రభుత్వానికి ఏం హక్కు ఉంది అని అడగవద్దు. అటువంటి మాటలు తొలగించబడతాయి.

**12.20 మ.**

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): Unorganized sector کے اندر بے روزگاری بڑھتی جارہی ہے۔ آپ کسی بھی ہوٹل میں جائیے، چھوٹی سے چھوٹی ہوٹل میں جائیے۔ وہاں کہہ رہے ہیں کہ تیس تا ساٹھ فیصد کا بزنس نہیں ہے۔ ہوٹلوں والے پریشان ہیں، بنڈی والے پریشان ہیں، موزی بنڈی والے بھی پریشان ہیں۔ 2000 روپے لے کر جائیں تو وہ کہہ رہا ہے کہ تم ایک سو روپے کا فروٹ خرید رہے ہیں، میں 1900 روپے کہاں سے لا کر دوں گا؟ یہ آج کا problem ہے۔ 1900 روپے کیسے دے گا؟ آپ بول رہے ہیں کہ سواپ کی مشین دیں گے تو وہ دو سے پانچ ہزار کا مشین ہے، کیا موزی بنڈی والا، کیا ٹوکرے میں لا کے لے کر آنے والا، ہماری بہن گاؤں سے آنے والی، ہماری ماں اور ہمارا کسان، جس کا sale ہی پورا پانچ سو روپے میں ہوتا ہے، کیا وہ مشین لے کر اپنی ساڑی میں باندھ کر یا پلو میں باندھ کر مشین اور کارڈ لے کر آئیں گے۔ کیا گاؤں سے آنے والے کے پاس credit card, debit card and machine ہوں گے؟ تو میں یہ کہنا چاہ رہا ہوں کہ ہمارے سوسائٹی ابھی امریکہ نہیں، جہاں تیس فیصد ڈالرس ہیں اور ستر فیصد پلاسٹک کارڈس ہیں۔ اسی طریقہ سے آپ نے سنگاپور کی بات کی، وہاں پچاس پچاس فیصد ہے۔ چین میں دس فیصد کارڈس ہیں، جیسا کہ ہندوستان میں تھا کہ 95% چین میں بھی اتنے بڑے ملک میں ویسا ہی 90% ہے تو میں یہ کہنا چاہ رہا ہوں کہ تلنگانہ میں ہمارے 64.4% literary percent ہے تو جب ہم 100% ہی نہیں ہے اور یہ انگریزی میں زیادہ ہوتا ہے تو انگریزی ایپ میں سب کو انگریزی آتا ہے تو اس کے لئے میں یہ کہنا چاہتا ہوں کہ میں credit and debit cards استعمال کرسکتا ہوں مگر ایپ میں جا کر میرا ٹیلیفون کا بل بھرنا، میرا ایپل فون کا بل بھرنا مجھے ہی نہیں آتا۔ میں نے بل کمپنی والوں سے کہا کہ بھائی تم کیا کررہے ہو کہ آپ کے موبائل میں ہم نے بل بھیج دیا ہے۔ ہمارے موبائل میں مجھے بہت کم واٹس ایپ دیکھنا آیا مجھے SMS دیکھنے کا وقت نہیں ملا، آپ مجھے ہارڈ کاپی بھیجا کرو۔ میں نے written میں Idea company کو لیٹر لکھا کہ آپ فائن ڈال رہے ہیں، کٹ کر دے رہے ہیں۔ اسی طرح سے ATM کے اندر ایم صاحب، آپ کو بھی معلوم ہے کہ جب ہم credit card استعمال کرنے کے بعد وقت پر پیسے نہیں بھریں گے تو وہ 9%-14% تک interest لگ رہا ہے۔ اس کو کیا معلوم کہ اس کے پاس بل کب آیا، کٹ گیا، کتنے دن ہوگئے وہ جا کر بل کیسے pay کرے گا، کہاں بینک کو جائے گا، کیا وہ روز کے تین سو روپے کا کام چھوڑ کے گیا ایک دن بینک جا کر حساب چکا کر آئے گا؟ تو اس طریقہ سے ATM میں debit card میں بھی interest amount ڈال رہا ہے، ڈال کر بھی interest ڈال رہا ہے۔ اس کا کیا ہوگا؟ تو میں یہ بول رہا ہوں کہ ہماری بہن جو ٹوکرے میں لاکر لے کر آتی ہو تو کیا ساتھ میں اس کو مشین بھی لانا پڑے گا؟ پھر مشین کے پیسے کون دیں گے؟ پھر اس کو save کرنے کا طریقہ کون بتائیں گے؟ یہ ایک طرف ہے۔ اب رہی آج کیا ہمارے پاس، آپ بھی کسان ہیں، ہم بھی چھوٹے موٹے کسان ہیں مگر میں آپ کو کسانوں کے بارے میں معلومات نہیں ہیں بول کر نہیں بول رہا

SRI SYED HALTAF HYDER RAZVI: First of all I am thankful to the Hon'ble Chairman for having given me this opportunity to speak on the Short Discussion in the impact of demonetisation on the State of Telangana. As we are all aware that 08th November, 2016, a decision was taken by the Government of India and the same was announced at 8.00 p.m. on the same day that 80% of the currency of this country in the denomination of Rs. 500/- and Rs. 1,000/- would be withdrawn with immediate effect.

صاحب! ہم یہاں discuss کر رہے ہیں کہ ریاست تلنگانہ اس غیر ذمہ دارانہ فیصلے سے کس طریقے سے نقصان، تلنگانہ کی عوام کو ہو رہا ہے، اسے حکومت تلنگانہ کے سامنے نہ چاہتے ہوئے بھی جس میں آج غریب کسان، بنڈی والا، ٹھیلے والا، ایک middle class والا، ایک بہت بڑی سوسائٹی ہے ہماری ریاست میں۔ That means a large section of the population in our State has been put to trouble for their no fault of their own, ان کی کوئی غلطی نہیں ہے، انہیں یہ accept کرنا چاہئے کہ اگر ملک کو بہتری کی طرف لے جا رہے ہیں تو اس کے اندر جو فیصلے ہوتے ہیں، اس کے دور رس کیا effects ہو سکتے ہیں، اس کے بارے میں ہمارے سوچا جا رہا ہے لیکن اس فیصلے میں آج 39 دن ہو گئے، اس میں ہمیں یہ سمجھ میں آیا ہے کہ جو فیصلہ لیا گیا ہے یہ غریب کی کمر توڑنے والا فیصلہ ہے۔ میں یہ بات اس لئے کہہ رہا ہوں کہ آج آپ دیکھئے کہ demonetization کرنے کے بعد جو نوٹ اس ملک کو دی گئی ہے وہ 2,000 روپے کی ہے اور جو withdraw کیا گیا وہ ہزار اور پانچ سو روپے کے نوٹ تھے۔ آپ اس gap کو اگر دیکھیں گے تو ہزار اور اس کے بعد سو روپے، مارکٹ میں چھوٹی نوٹ نہیں ہے۔ وہ ہزار کی نوٹ ہے، لیکن پانچ سو کی نوٹ نہیں ہے۔ پتہ نہیں کیوں تلنگانہ کے ساتھ یہ ناانصافی ہو رہی ہے کہ تلنگانہ میں پانچ سو کی نوٹ نہیں ہے۔ BJP ruled States میں آج دو، پانچ سو کی نوٹ available ہے، اتنے دن کے بعد بھی اگر اس gap کو fill نہیں کیا گیا تو یہ جو عام آدمی پر ہو رہا ہے کہ اگر آپ دو ہزار کی نوٹ مارکٹ میں لے جائیں گے تو تقریباً جگہ لکھا ہوا ہے کہ دو ہزار کی نوٹ قبول نہیں کی جائے گی۔ یہ کیسے ہوگا؟ میں خود پٹرول پمپس پر جاتا ہوں تو کئی جگہ لکھا ہوا رہتا ہے کہ دو ہزار کی نوٹ نہیں چلے گی تو یہ کس قسم سے فیصلہ کیا گیا ہے؟ اس کے پیچھے ہم کو بتایا گیا ہے کہ کالے دھن کو eradicate کیا جائے گا جبکہ یہ بتایا گیا ہے کہ black money component صرف 5-6% ہے تو اس کو eradicate کرنے کے لئے پورے ملک کو تکلیف میں ڈالنا تھا تو کم از کم اس کا preparedness تو ہونا چاہئے۔ ہمارے سی ایم صاحب نے کہا کہ مرکزی نے جو policy decision لیا وہ صحیح تھا، غلط تھا، کیا تھا، ہم اس پر یہاں بات نہیں کریں گے۔ لیکن جو تکالیف اس فیصلے سے آ رہی ہیں، ہم اس پر بات کرتے ہوئے ہم کہیں گے کہ ہماری ایک نئی ریاست ہے اور دو سال ہو گئے اور تیسرا مانسون بہت اچھا رہا، اللہ کا شکر ہے کہ یہ بہت اچھا مانسون رہا، پچھلے دو مانسون صحیح نہیں تھے۔ اچھے مانسون کے بعد اگر کسان پریشان ہے تو یہ کیا پالیسی ہے؟ ہم کو اس بارے میں سوچنا پڑے گا کہ آج باوجود اس کو پانی ملنے کے باوجود اس کو اچھی طرح سے ترقی پیداوار کرنے کے، آج ہمارا کسان پریشان ہے تو یہ صرف اور صرف ایک ایسے غیر ذمہ دارانہ فیصلے کی وجہ سے آج کسان seeds خریدنے کے لئے پریشان ہے، اس کی مدد کرنا چاہئے۔ ریاستی حکومت کو میں مشورہ دوں گا کہ اس میں بیٹھ کر کوئی طریقہ نکالے کہ کس طریقے سے کسان seeds procure کر سکے، کس طریقے سے جو agricultural labour ہیں ان کا جو ہے ان کو کس طریقے سے payment ہو سکے۔ فینانس منسٹر صاحب یہاں پر ہیں۔ صاحب! کسی بھی اسکیم پر comprehensive discussion کرنے کے بعد اس کا ہم ایک حل نکالیں گے، کسان کو ہم ایسی حالت میں اس کی کچھ مدد کر سکیں۔ صاحب! ایک اور چیز جو کسان پر میں ایک بہت بڑا setback اور impact میں کہوں گا جو ہوا ہے، پچھلے دنوں یہ demonetization کا اعلان ہوا تو ان co-operative banks کو exchange of notes سے دور رکھا گیا۔ اس کا کیا مطلب ہے؟ ہم جانتے ہیں کہ ہماری 80% آبادی زراعت کرتی ہے، اور آپ جانتے ہیں جو زراعت کرتے ہیں وہ rural co-operative banks کے ذریعہ کام کرتے ہیں۔ اس میں جو exchange کو نہیں دیا گیا، اس کی وجہ یہ بتائی گئی کہ وہ counterfeit currency میں آ جائے گی۔ کیا normal times میں rural co-operative banks کو یا bankers کو اتنی سمجھ بوجھ نہیں ہوتی کہ وہ اصلی اور جعلی نوٹوں میں فرق کر سکیں؟ Are they ineligible to detect fake notes? یہ کوئی وجہ نہیں ہوئی ان بینکوں کو باہر رکھنے کی۔ اور اس کی وجہ سے کسان کو harvest آنے کے بعد جو کسان تھوڑا بہت جمع کر کے رکھا تھا، لاکھ، دو لاکھ، تین لاکھ روپے، پچاس ہزار روپے، وہ لے جا کر آج بینکس میں ڈالنے کے لئے بھی پریشان ہے۔ کل رات اعلان کیا گیا کہ پٹرول اور ڈیزل کے prices بڑھا دئے گئے۔ GST یکم اپریل سے آنے والا ہے۔ یہ ساری چیزیں، ایک ریاست جو youngest State ہے، economically flourish ہونے کی کوشش کر رہی ہے، struggle کر رہی ہے کہ اوپر آئے تو ایسے وقت میں خاص طور پر دوسری ریاستوں کے بارے میں میں نہیں کہوں گا، ہماری ریاست کے لئے بہت بڑا setback ہے۔ صاحب! آج جو petty vendors ہیں، footpath پر کام کرنے والے ہیں، آج ہم cashless economy کی بات کر رہے ہیں۔ Cashless economy کے بارے میں بھی میں کچھ کہنا چاہوں گا کہ cashless economy کا مطلب یہ ہوتا ہے کہ پہلے آپ کو پاور سپلائی دینا ہے، internet facility دینا ہے، technology دینا ہے اور security کی technology دینا ہے۔ یہ چار اہم چیزیں ہیں۔ جب ہم cashless economy کی بات کر رہے ہیں، میں صرف تلنگانہ کی بات کر رہا ہوں۔ تلنگانہ میں جو cashless economy چلے گی، وہ point of sale machine سے چلے گی۔ Swipe کرنے کے مشینس آتے ہیں۔ یہ جو آج کے figures ہیں، اس کے حساب سے وہ صرف 78,000 ہیں، whereas the requirement is of 10 lakh machines، اور اس سے بھی حیرت کی بات ہے کہ 10 lakh machines آنے کے باوجود آپ صرف 30% of the State economy کو cashless کر سکتے ہیں۔ You require another 25 lakh machines to completely make the State cashless. ٹھیک ہے، وہ practically ہونے والا نہیں ہے۔ اس سسٹم میں cash ہوتا ہے۔ آج ہم cashless کی بات کیوں کر رہے ہیں؟ آج آپ کے پاس 14.5 to 15 lakh rupees which were in the denomination of 1,000 and 500 which were withdrawn, are being replaced. Slow process ہو رہا ہے جو بھی ہو رہا ہے، نوٹ آنے میں printing capacity نہیں ہے۔ وہ ساری چیزیں رکھتے ہوئے نوٹس replace کئے جائیں گے۔ That is what we understand from what the Central Government has said. تو جو پیسہ گیا، وہ پیسہ واپس آ جائے گا۔ Instead of 500 and 1000 old notes اس میں نئے نوٹ واپس آ جائیں گے۔ تو پھر یہاں cashless کا کیا provision ہے؟ یہ سمجھ میں نہیں آ رہا ہے۔

a very comprehensive report, but یہ financial aspects ہیں، میں نے کہا ہے کہ these are the financial aspects of the Muslims in our State. تو میں چاہوں گا کہ ہمارے سی ایم صاحب ان تمام چیزوں پر غور کریں اور in depth تھوڑا سا analysis ہو، اور آخر میں میں یہ کہوں گا کہ ہماری ریاست بھی دیکھ رہی ہے اور سارا ملک بھی دیکھ رہا ہے کہ ''اچھے دن'' کا جو definition ہمیں بتایا گیا تھا، کہ اچھے دن آ رہے ہیں، تو وہ کس طریقہ سے آ رہے ہیں، ان تمام چیزوں کے اندر ہم چاہتے ہیں کہ ہماری حکومت غریبوں کو جو relief دے سکتی ہے، وہ دے اور اس میں ایسا اسکیمس نکالے جن میں short term measures بھی ہوں اور long term measures بھی ہوں۔ میں پھر سے کہوں گا کہ پورے ملک میں cashless economy کی بات چل رہی ہے، اس میں تھوڑا رک کر ایک بار سوچیں کہ آج سے پانچ سال کے بعد eventually where it will lead، کیا ہوگا اگر اس طریقہ سے ہوگا تو۔ ان تمام چیزوں کے ساتھ میں آپ کا شکریہ ادا کرتا ہوں اور سی ایم صاحب کا بھی شکریہ ادا کرتا ہوں۔ شکریہ صاحب۔

శ్రీ యన్. రామచంద్రరావుః అధ్యక్ష్యా, షార్ట్ డిస్కషన్‌లో మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ముఖ్యమంత్రిగారు సభకు విచ్చేసినందుకు, రాష్ట్రం యొక్క ఆర్థిక మార్పు కోసం కేంద్రప్రభుత్వం తీసుకున్నటువంటి ఒక నిర్ణయంపై నమ్మకం ఉంచుకొని, తెలంగాణ రాష్ట్రాన్ని అదే దిశలో క్యాష్ లెస్ స్టేట్‌గా ప్రకటించినందుకు, ప్రయత్నం చేస్తున్నందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ నిర్ణయం తీసుకునే ముందు ప్రధానమంత్రిగారు స్పష్టంగా చెప్పడం జరిగింది. నల్లధనం ఒక్కటే కాదు, దీని వెనుక రాజకీయ అవినీతి, ఉగ్రవాదం, దానితోపాటు దొంగనోట్లు, వీటితోపాటు రాబోయే రోజుల్లో ఈ భారతదేశాన్ని నగదు రహిత లావాదేవీల వైపు తీసుకుపోయే ప్రయత్నంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది ఒక పెద్ద నిర్ణయం. పెద్ద నిర్ణయం తీసుకునే ముందు, తీసుకున్న తరువాత దాని యొక్క ప్రభావం తప్పనిసరిగా ఉంటుంది. ఉదాహరణకు మనం ఒక డ్యామ్ కట్టేటప్పుడు అనేకమంది దగ్గర భూములను తీసుకోవడం జరుగుతుంది. కష్టం ఉంటుంది. కష్టం తరువాత అంటే డ్యామ్ కట్టిన తరువాత, ఆ నీరు పొలాలలో ప్రవహిస్తున్నప్పుడు వారి సంతోషాన్ని చూసి మనం ఆనందపడతాము. ఏ పెద్ద నిర్ణయమైనా సరే దాని వెనుక కష్టం ఉంటుంది. భారతదేశ సరిహద్దులలో సైనికులు దేశాన్ని కాపాడటానికి తమ ప్రాణాలను అర్పిస్తున్నారు. దాదాపు 70 సంవత్సరాలకు పైగా నల్లధనం, దొంగనోట్లు, పాకిస్థాన్ చేసిన కుట్రల ద్వారా దేశ ఆర్థికవ్యవస్థను దెబ్బతీస్తే దానిని మార్చడానికి ప్రధానమంత్రి తీసుకున్న నిర్ణయంలో కొన్ని కష్టాలుంటాయని చెప్పడం జరిగింది. నిర్ణయం తీసుకోగానే దేశ ఆర్థికవ్యవస్థ వెంటనే మారిపోతుంది అనే విషయం కాదిక్కడ.

12.40 మ. దేశంలో నల్లధనాన్ని అరికట్టడానికి ఈ పెద్దనోట్ల రద్దు చాలా దోహదపడుతుంది. ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే ప్రయత్నంలో ఇదొక భాగం. ఈ నిర్ణయం తీసుకోగానే ఒక్కసారిగా ఈ దేశం బాగుపడిపోతుందని చెప్పలేదు. ప్రజలకు కొంత కష్టం ఉంటుందని ప్రధానమంత్రిగారు ముందుగానే చెప్పారు. ఈ రోజు రాష్ట్రప్రభుత్వం కూడా అందుకు మద్దతు పలకడం సంతోషకరం. It is not purely 'Cashless' transaction, but it is 'less-cash' transaction ఇంతకుముందు రిజ్వీగారు చెప్పినట్లు లేబరర్స్ విషయంలోగాని, ఫార్మర్స్ విషయంలోగాని నగదు వాడకం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఆయా రంగాలలో నగదును వాడుకుంటూ, సర్వీసెస్ సెక్టారులో క్యాష్‌లెస్ ట్రాన్సాక్షన్ జరగాలని, అలాగే manufacturing and trading sectorsలో కూడా cashless transaction జరగాలని ఆలోచన. అంతేగాని ఎవరిదగ్గరా నగదు ఉండకూడదని ఉద్దేశ్యం కాదు. అనేకమైన దేశాల్లో ఈ రోజు మొత్తం ప్రపంచవ్యాప్తంగా cashless transaction జరుగుతున్నది. ముఖ్యంగా developed nationsలో ఈ cashless transactions ఎక్కువగా జరుగుతున్నాయి.

ఈ రోజు పెద్దనోట్ల రద్దు జరగగానే ప్రజలకు కావలసిన పరిజ్ఞానం లేదు అంటున్నారు. ఆ రోజు ఎడిసన్ బల్బును కనుగొన్నప్పుడు, మొదటగా ఆ బల్బును హోటల్స్‌లో వాడడం జరిగింది. కస్టమర్స్ ఆ రోజుల్లో బల్బును చూసి భయపడేవారు. అందుకే వారు అక్కడ ఒక పోస్టర్‌ను పెట్టారు - 'This room is equipped with Edison Electric Light. Do not attempt to light with the match-stick.' అంటే అప్పట్లో ప్రజలకు దాని వినియోగం తెలిసేది కాదు. అందుకే స్పష్టంగా నోటీస్ బోర్డు పెట్టి, దాని ఉపయోగం గురించి ప్రజలకు చెప్పేవారు. The use of electricity for lighting is in no way harmful to health, nor does it affect the soundness of the sleep. అంటే మన నిద్రకు ఎలాంటి ఆటంకమూ ఉండదని ప్రజలను ఎడ్యుకేట్ చేసేవారు. అంటే ఒక ఇన్‌వెన్షన్ను ప్రజలు వాడుతున్నప్పుడు, ఆ దిశలో వారిలో అవేర్‌నెస్ కల్పించడమున్నమాట.

ప్రజలకు కొన్ని అనుమానాలు ఉంటాయి. వాటిని తొలగించే ప్రయత్నం మనం చేయాలి. అది ఎవరు చేయాలంటే రాజకీయ పార్టీలు చేయాలి. What I request the political parties is, because of this decision, we need to educate them properly. We also need to create confidence among the people, but not confusion.

ఆ నాడు అమెరికాలో ట్విన్ టవర్స్‌ను బ్లాస్ట్ చేసిన తరువాత, అమెరికా అఫ్ఘనిస్తాన్ పైన దాడి చేయడానికి సిద్ధమైపోయింది. ఆ నాడు అమెరికాలో ఉన్న రాజకీయ పార్టీలు అందుకు ప్రభుత్వానికి మద్దతు పలకడం జరిగింది. That is a bilateral decision. Even, the decision taken by the Hon'ble Prime Minister today is for the Nation. ఇది ఒక కుటుంబం కోసమో, లేదా ఒక పార్టీ కోసమో తీసుకున్న నిర్ణయం కాదు. మొత్తం దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని తీసుకున్న సాహసోపేత నిర్ణయం. దేశంలో ఉన్న బీదవారికోసం, వారికి ఎంపవర్‌మెంట్ కల్పించడం కోసం తీసుకున్న నిర్ణయం. ఈ దేశంలో ఉన్న నల్లడబ్బుని వెలికితీయడం కోసం తీసుకున్న నిర్ణయం కాబట్టి, ప్రతి ఒక్కరూ ప్రభుత్వాన్ని సపోర్ట్ చేయవలసిన అవసరం ఉంది. మన ముఖ్యమంత్రిగారు కూడా he is above political party, కేంద్రానికి మద్దతు పలికారు. టిఆర్ఎస్‌తో మాకు రాజకీయంగా విభేదాలు ఉండొచ్చు. సైద్ధాంతికంగా మాకు వారితో విభేదాలు ఉండొచ్చు. కాని ముఖ్యమంత్రిగారు దేశం కోసం, తెలంగాణ కోసం, కేంద్ర ప్రభుత్వంతో కలిసివస్తున్నందుకు వారికి నా తరఫున, మా పార్టీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను. I salute him and I congratulate him and I thank him for this decision.

ఈ cashless transaction సక్సెస్ అవుతుందా, లేదా అని మనం ఆందోళన పడవలసిన అవసరం లేదు. కొత్తలో సెల్‌ఫోన్ వినియోగం మనకు తెలియదు. ఈ రోజు రిక్షావాడు కూడా సెల్‌ఫోన్ మాట్లాడుతున్నాడు. కూరగాయలు అమ్మేవ్యక్తి కూడా సెల్ వాడుతున్నాడు. It is not a difficult thing to educate the people. Indian people are intelligent people. నలభైరోజులు గడిచినా ప్రజలు బ్యాంకుల దగ్గర లైన్లలో గంటల తరబడి నిల్చుని, ఒక్కొక్క రూపాయి కొరకు వాళ్లు అల్లాడిపోతున్నారు. వారు చూపుతున్న సహనానికి మనం నమస్కరించవలసి ఉంటుంది. ఈ నిర్ణయం వెనుక వారు అండగా నిలబడి ఉన్నారని మనకు స్పష్టమవుతున్నది. I congratulate them for this.

ఎల్‌ఓపిగారు మాట్లాడుతూ కొంతమంది ఎకనామిస్టులు, శ్రీ మన్మోహన్ సింగ్ లాంటివారు ఈ నిర్ణయాన్ని క్రిటిసైజ్ చేశారని చెప్పారు. 1971లోనే శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఈ నిర్ణయం తీసుకుని ఉంటే పరిస్థితి ఈ రకంగా ఉండేది కాదు. 2004లో మన్మోహన్ సింగ్ గారు ఈ నిర్ణయం తీసుకుని ఉంటే దేశం ఆర్థిక పరిస్థితి మెరుగుపడి ఉండేది. Today our country is having a parallel economy. ఒక వైపు human trafficking, child trafficking and armed trafficking, ఇలా ఎన్నో రకాల కుంభకోణాలు జరుగుతున్నాయి. వాటిని సరిదిద్దే ప్రయత్నమే ఈ డీమానిటైజేషన్. Next step will definitely be to bring back the black money from foreign countries. ఈ పెద్ద నోట్ల రద్దు ఆలోచన ఏ అర్ధరాత్రో సడన్‌గా వచ్చిన ఆలోచన కాదు. ఏ రోజయితే ఈ ఆలోచన వచ్చిందో అప్పుడే "జన్‌ధన్ ఖాతా "ల ఆలోచన వచ్చింది. దాని ఫలితమే రూపే కార్డ్ ప్రవేశపెట్టారు. రూపే కార్డుల వాడకం దేశంలో దాదాపు ముప్పై శాతం పెరిగింది. ఇది భారతదేశంలో ఉన్న నేషనలైజ్డ్ బ్యాంకులకు సంబంధించిన కార్డు. సంక్షేమ పథకాలకు సంబంధించిన డబ్బును కూడా డైరెక్టుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. కాబట్టి ఈ నోట్ల రద్దు గురించిన ఆలోచన ఒక్క రోజులో వచ్చిన ఆలోచన కాదు. జన్‌ధన్ ఖాతాల్లో జమ చేయబడిన నల్లడబ్బును దేశ ప్రజల అవసరాల కొరకు ఉపయోగిస్తారనే నమ్మకం ఉంది. కాబట్టి డీమానిటైజేషన్ వలన వచ్చిన కష్టాలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంటుంది. కొన్ని ఇబ్బందులు ఉన్నమాట నిజం. కాని అవి తప్పకుండా తీరిపోతాయి. రేపటి ప్రయోజనాల కొరకు ఈ రోజు కొన్ని కష్టాలను ఎదుర్కోక తప్పదు అని మన పెద్దలు చెబుతుంటారు. ప్రపంచంలోని అనేకమంది ఆర్థిక నిపుణులు ఈ నిర్ణయాన్ని సపోర్ట్ చేస్తున్నారు. మన రాష్ట్రప్రభుత్వం కూడా ఈ విషయంలో మద్దతు తెలుపుతున్నందుకు నా యొక్క ధన్యవాదాలు తెలుపుతూ, ముగిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : పెద్దనోట్ల రద్దుపై జరిగిన చర్చకు రాష్ట్ర ముఖ్యమంత్రిగారిని సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పేముందు మేము కొన్ని విషయాలు మాట్లాడవలసి ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : చర్చ సందర్భంగా అన్ని పార్టీల వారికి అవకాశం ఇచ్చాము. అన్ని పార్టీల వారు ఇప్పటికే మాట్లాడారు. దయచేసి మీరు అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు దయచేసి కూర్చోవాలి. చర్చలో మీ పార్టీకి అవకాశం ఇచ్చాము. మీ నాయకుడు మాట్లాడాడు.

(అంతరాయం)

ఎల్‌ఓపిగారు మాట్లాడారు. అయిపోయింది. దయచేసి మీరు కూర్చోవాలి.

## REPLY BY THE HON'BLE CHIEF MINISTER

శ్రీ కె. చంద్రశేఖర రావు: ఇది ఒక ప్రధానమైన విషయం. అంత సులభంగా అర్థమయ్యే విషయం కూడా కాదు. ఇది రొటీన్‌గా, రోజువారీగా జరిగే వ్యవహారం అంతకన్నా కాదు. ఇది చాలా సాహసోపేతమైన నిర్ణయంగా మనం గుర్తించాలి. It is an abnormal decision. ఇటువంటి నిర్ణయం తీసుకోవాలంటే చాలా ధైర్యం కావాలి. తమాషాకు తీసుకున్న నిర్ణయం కాదు. నేను నిన్న శాసన సభలో కూడా చెప్పాను. ఈ రోజు మండలిలో చెప్పడానికి తమరు అవకాశం ఇచ్చారు. దేశంలో ఏం జరుగుతుందో అందరికీ తెలుసు. తెలియనట్లు నటించి, ఆత్మవంచన చేసుకోవడం మంచిది కాదు. ఏ చిన్న స్కీం

جو بھی آپ شروع کرو، راشن کارد دینے کے لئے آپ کوشش کرو، اس میں corruption ہوگا، duplicate cards دیں گے، کسی جگہ ایم آر او چوری کرتا، کسی جگہ کوئی اور چوری کرتا، ہم لوگوں کو پریشان کرتا، ہم کو بھی حکومت چلانا ہے۔ شادی مبارک اور کلیان لکشمی میں چوری کرتے ہیں، نوٹ print کرے تو جالی نوٹ بھی print کرتے، یہ حالات ہندوستان میں کیوں پید ہوئے؟ اس کے بارے میں کچھ ہونا یا نہیں ہونا؟ پورے ملک کے سامنے یہ مسئلہ ہے۔

ఈనాడు ఏర్పడిన పరిస్థితుల గురించి మనందరికీ తెలుసు. ఎవరూ అమాయకులు కారు. ఏమీ తెలియనట్లు ఒక భ్రమలో, భ్రాంతిలో ఉండడం కరెక్టు కాదు. ఈ సభకు, గౌరవ సభ్యులందరికీ నేను మనవి చేసేది ఏమిటంటే – నిజానికి ఈ అంశం మన పరిధిలోని కాదు. దేశంలో ఉన్న ఇరవై తొమ్మిది రాష్ట్రాలలో మనది ఒకటి. మిగతా ఇరవై ఎనిమిది రాష్ట్రాలలో ఏమి జరుగుతున్నదో, ఇక్కడ మన దగ్గరా అదే జరుగుతున్నది. ఒక్క హైదరాబాద్‌లోనే, సిద్దిపేటలోనే, నల్గొండలోనే, ఒక్క మహబూబ్‌నగర్‌లోనే ప్రజలు బ్యాంకుల దగ్గర క్యూలలో లేరు. హర్యానాలో, పంజాబ్, కాశ్మీర్, కేరళ, తమిళనాడు అంతటా ఉన్నారు. ఎల్ఓపిగారు ఇందాక అన్నారు ప్రజలు ఇంకా ఎంతకాలం లైన్లలో నిలబడాలని. అయ్యా ప్రధానమంత్రిగారే స్వయంగా చెప్పారు,

نہیں، یہ بالکل مکمل روشنی کی طرف ہے۔ مکمل طور پر روشنی کی طرف میرا قدم ہے، میرا ارادہ ہے۔

యాభై రోజుల సమయం ఇవ్వండని ప్రధాన మంత్రిగారు స్వయంగా చెప్పారు నాకు యాభై రోజుల సమయం ఇవ్వండని. నేను ఒక్క మాట చెప్పదలచుకున్నాను. ఇక్కడ పార్టీల సిద్ధాంతం కాదు. పార్టీలు రొటీన్‌గా ఎన్నో చెప్పాయి. కాని ఈ చర్చ ఆ నాడు మన్మోహన్ సింగ్‌గారు కూడా డీమానిటైజేషన్ చెయ్యాలని చెప్పారు. ఆ నాడు యుపిఎ ప్రభుత్వం ప్రయత్నం చేసింది. కారణం తెలియదు గాని, అది అమలులోకి రాలేదు. కాని ఈ నాడు నరేంద్ర మోదీగారు చేయగలిగారు. దేశంలో ఇప్పటివరకు కూడా ఏ ప్రధానమంత్రి కూడా ఈ ప్రయత్నం చెయ్యలేదు. మనం దీనిని గుడ్డిగా సపోర్ట్ చెయ్యనక్కర లేదు, అలాగే గుడ్డిగా వ్యతిరేకించనూ కూడా అక్కరలేదు.

ప్రధాన మంత్రిగారు నోట్ల రద్దు నిర్ణయం ప్రకటించిన తరువాత I am the first political leader to meet the Hon'ble Prime Minister. నేను ఫోన్‌లో మాట్లాడుతూ నేను వారిని ఒక విషయం అడిగాను.

آپ نے جو یہ قدم اٹھایا، یہ کیا مکمل روشنی کی طرف ہے یا پھر کھجلی کر کے چھوڑ دینا ہے؟

సభ దృష్టికి తేవాలని నేను ఈ విషయాలన్నీ చెబుతున్నాను. నేను గుడ్డిగా వారిని సపోర్ట్ చేయడం లేదు. చారీగారని ఒక సీనియర్ జర్నలిస్టు ఉండేవారు. వారు ఆంధ్రభూమిలో చీఫ్ కరస్పాండెంట్‌గా పనిచేసారు. రామకృష్ణగారని ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఒక జర్నలిస్టు ఉండేవారు. చారీగారు చనిపోయారుగాని, రామకృష్ణగారు ఉన్నారు. నేను రవాణా శాఖ మంత్రి పదవి చేపట్టడానికి ఒకటి, రెండేళ్ల ముందునుంచి కొన్ని చర్చలు జరిపి, హైదరాబాద్‌లో ఒక సెంటర్ ప్రారంభించాము. దాని పేరు Centre for Subaltern Studies. ఇది ఇరవై రెండేళ్ల క్రితం మాట. చాలామంది దేశవిదేశీ ప్రముఖులను ఆహ్వానించాము. మేము పేపర్లలో ఎలాంటి ప్రచారం చేసుకోలేదు. మెగాసెసే అవార్డు గ్రహీతలు మా సెంటర్‌కి వచ్చారు. మాజీ కేంద్ర మంత్రి అరుణ్‌శౌరీగారు వచ్చి, చర్చల్లో పాల్గొన్నారు. ఒక పేపర్ కూడా సబ్మిట్ చేసారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అణగారిన జాతులు, suppressed sections of the Society. వీరిని సాటి మనుష్యులే ఎందుకు అణచివేస్తారు, అలా అణచివేయడంలో రాక్షసానందం ఎందుకు పొందుతారు, అసలు మనుష్యులలో ఈ ప్రవృత్తి ఎక్కడనుంచి వస్తున్నది, దీనిని తగ్గించడానికి ప్రక్రియలు ఏమిటి, అటువంటి ప్రయత్నం జరిగిందా అనే విషయం గురించి మేము స్టడీ చేసాము. అవినీతి, టెంప్టేషన్, డబ్బుకోసం ఏమైనా చేసే పరిస్థితి, విలువలు పోతున్న సమయంలో ఏకానమీని ప్రక్షాళన చేయాలంటే ఏమి చేయవచ్చు? చేయడానికి సాధ్యమవుతుందా అని మేము ఆ నాడు అధ్యయనం చేశాము. చాలామంది ఆర్థిక శాస్త్రవేత్తలను మేము వెళ్లి కలిసాము. వారు మా దగ్గరకు వచ్చారు. బిపిఆర్ విఠల్‌గారి వంటి పెద్దలతో కూడా చర్చలు చేశాము. మంచి సబ్జెక్టు కాబట్టి వారు మాతో సహకరించారు. సలహాలు చెప్పారు.

అధ్యక్షా, ఈ రోజు నరేంద్రమోదీగారు తీసుకున్న ఈ నిర్ణయం చాలామందికి అర్థం కావడం లేదు. ఇది ఒక్క నోట్ల రద్దుకే పరిమితం కాదు. నల్లధనం అనేది ఎన్ని రూపాలలో ఉన్నా దానిని కక్కించాల్సిందే, బయటకు తీసుకురావలసిందే.

1.00 మ. నల్లధనమన్నది ఎన్ని రూపాలలో ఉన్నా దాన్ని తప్పకుండా కక్కించవలసిందే, బయటకి తీసుకురావలసిందే. అప్పుడే దేశం బాగుపడుతుంది. బంగారం మీద పడ్డారని షబ్బీర్ అలీ గారు అన్నారు. గ్యారంటీగా పడతారు, పడాలి కూడా. ఏ బంగారం మీద పడతారు? మోదీగారు నన్నే అడిగారు. అప్పుడు నావేలికున్న ఉంగరం చూపించాను. బంగారం ఎన్ని రకాలుగా ఉంటుందో ప్రధాన మంత్రిగారికి స్పష్టంగా చెప్పాను. ఇంట్లో పిల్లలుంటారు. తన పిల్లగాడు వెండి పళ్లెంలో తినాలని తండ్రి అనుకుంటాడు. డబ్బులు లేకున్నా, మధ్య తరగతి కుటుంబమైనా ... నా పిల్లగాడు వెండి పళ్లెంలో తినాలి, గొప్పవాడు కావాలని ఒక వెండి పళ్లెం కొనేసి దాంట్లో పిల్లవాడికి తిండి పెడుతుంటారు ప్రేమతో. చాలా కుటుంబాలలో మనం ఇది చూస్తుంటాం. వీడికి ఉండదు కానీ మనవడికి పెడతాడు. అలాగే ఒక కాయిన్ ఇస్తారు. పెళ్లయితే, ఒక మంచి కార్యక్రమం జరిగితే కట్నాలు, కానుకలు పెడతారు, ఒక తాకు తెచ్చి పెడతారు. ఇది మన తెలంగాణ సాంప్రదాయం. అనుకోకుండా, అప్రయత్నంగా రకరకాలుగా గోల్డ్ జమవుతుంది సార్, మీరు ఏకదమ్ దానికి సంబంధించి లెక్క చెప్పమంటే కష్టాలు వస్తాయని చెప్పాను.

ఇంకొక పెద్ద పాయింట్ కూడా చెప్పాను. మీ గుజరాతులో ఏముందో మాకు తెలియదు కానీ మాదగ్గర మాత్రం .. అది తెలంగాణ కావచ్చు, ఆంధ్రప్రదేశ్ కావచ్చు, నాకు బాగా గుర్తున్నది, మా సాంప్రదాయం ఏమంటే తల్లి చచ్చిపోతే ఆ తల్లి నగలు బిడ్డకి వస్తాయి. అధ్యక్షా, ఈవిషయం తమరికి కూడా తెలుసు. కోడలికి పోవు. నలుగురు బిడ్డలుంటే నలుగురు పంచుకుంటారు, ఇద్దరుంటే ఇద్దరు పంచుకుంటారు, ఒక్కరే ఉంటే మొత్తం నగలన్నీ ఆమెకే పోతాయి. ఒక 20 తులాల బంగారు ఇచ్చి పదేళ్ల క్రితం తల్లి చనిపోయిందని అనుకుందాం. ఇప్పుడు లెక్క చెప్పమంటే యాడికెళ్లి చెప్పాలె? ఆ తల్లికి వాళ్ల మామ పెట్టాడో, వాళ్ల నాన్న పెట్టాడో, లేక ఆమె భర్త కొనిచ్చిండో ఆమెకే ఎరుక. నేను బిడ్డను కాబట్టి నాకు వచ్చింది. దాని గురించి చెప్పమంటే కహా సే బతానా? ఇలా ఉంటుంది విషయం.

రెండో విషయం – దేవతా విగ్రహాలుంటాయి. రాగి విగ్రహాలుంటాయి, వెండి విగ్రహాలుంటాయి, బంగారు విగ్రహాలుంటాయి, రకరకాలుగా ఉంటాయి. ఎవరి శక్తిని బట్టి వాళ్లు చేయించుకుంటారు. ఆ విగ్రహాలు కూడా ఎన్నో పీడీల నుంచి వస్తాయి. ఆరో పీడి, ఏడో పీడి అని విగ్రహాలుంటాయి. ఎన్ని పీడీలు పూజిస్తే ఆ విగ్రహానికి అంత పవర్ ఉంటుందని ఒక విశ్వాసం. అవి వారసత్వంలో ఇస్తారు. అత్త కోడలికి ఇస్తే, ఆమె తన కోడలికి ఇస్తుంది. ఇట్లా దేవతా విగ్రహాలు వస్తాయి. ఎంత కష్టమొచ్చినా చచ్చిపోతారేమో కానీ ఆ దేవతా విగ్రహాలను అమ్ముకోరు. మా తరతరాల నుంచి వచ్చిన మా కులదేవత అటువంటివి కూడా ఉంటాయి. ఆ పూజ రూములో వాడేటటువంటి వెండి సెమ్మెలు, పంచపాళీ, తీర్థం పెట్టే ఉద్ధరిణెలు అన్నీ కూడా వారసత్వంలో వస్తాయి. అత్త కోడలికి ఇచ్చి పోతుంది. ఇటువంటి నగలు కూడా ఉంటాయి సార్ అని చెప్పాను నేను. ఇంత చెప్తున్నారు కదా మీ దగ్గర ఎంత ఉందని నన్నే నేరుగా అడిగారు ఆయన. నాకైతే రెండు, మూడు ఉంగరాలు, నా మెడలో ఒకచైను ఉందని చెప్పాను. మా భార్య దగ్గర 50, 60 తులాల బంగారం ఉంటుంది. మా కోడలి దగ్గర కూడా అంతే ఉంటుందనుకుంటాను. నేను అడగలేదు. తెలుసుకోలేదు.

అధ్యక్షా, నేను 1985లో మొట్టమొదటిసారిగా శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాను. శాసనసభ్యులు తమ ఆస్తులు, ఆభరణాలు ప్రకటించాలని అప్పుడు ఒక ఆదేశం వచ్చింది. అప్పటి శాసనసభ రికార్డులను పరిశీలిస్తే ఇప్పుడు కూడా ఉంటుంది. తమరు కార్యదర్శిగారిని ఆదేశిస్తే తీసిస్తారు. నేను 1985 సంవత్సరంలో శాసనసభలో రిటర్న్స్ ఫైల్ చేశాను. నాకు తెలియదు కాబట్టి నేను మా నాన్నని అడిగాను. ఇవన్నీ శాసనసభలో అడుగుతారా అని ఆయన అంటే, అవును అడుగుతున్నారంటే, ఆయన మొత్తం లెక్క తీశారు. అప్పుడు మా అమ్మగారు, మా వదినగారు, నా భార్య ఉన్నారు. మన వరకే ఇవ్వాలా లేక మన బిడ్డలది కూడా కావాలా అని వారంటే, మన బిడ్డలది అక్కర్లేదు మన కుటుంబం వరకే అని చెప్పాను. మొత్తం లెక్కతీసి మన ఇంట్లో 115 తులాల బంగారం ఉన్నదని చెప్పారు. నేను ఆ వివరాలను 1985 సంవత్సరంలో శాసనసభకు సమర్పించాను. మాది ఉమ్మడి కుటుంబం. మా తల్లి, మా వదిన, నా భార్య దగ్గరున్న బంగారం గురించి చెప్పాను. నేను ఎందుకు ఈ మాట చెప్తున్నానంటే, ప్రధానమంత్రిగారికి నేను చెప్పాను. నోట్ల రద్దు కాదు ఇది. Big scheme of things. స్కీమ్ ఆఫ్ థింగ్స్‌లో మొట్టమొదట నోట్ల రూపంలో ఉండే ధనం. ఆ తరువాత బంగారు ఆభరణాలను డిక్లేర్ చేయమంటారు. స్త్రీల దగ్గరుండే బంగారం గుంజుకోరు. ఎవని దగ్గరైతే దొంగ బంగారం కడ్డీలు, బిస్కెట్లు, అక్రమ నిల్వలు ఉంటాయో అవి లాక్కుంటారు. సామాన్యుల దగ్గర ఇంచుమించు ఒక కేజీ బంగారం దాకా ఉండే దానిని ప్రభుత్వం ముట్టుకోదు. ఆభరణాల రూపంలో ఉండే బంగారానికి సంబంధించి

మన మహిళలకు ఎటువంటి ధోకా లేదు. అటువంటి ధోకా వస్తే తెలంగాణ ఉద్యమం అంత ఉద్యమాన్ని తెస్తాను నేనే అందరికంటే ముందుగా.

(సభలో హర్షధ్వానాలు)

అట్లా ఎట్లా గుంజుకోనిస్తాము? మహిళల దగ్గర ఉండే బంగారాన్ని గుంజుకుంటే మనం చేతులు ముడుచుకొని కూర్చుంటామా? అది కాదు అసలు సంగతి. మనం చూస్తున్నాం. వింటున్నాం. అవుట్ ఆఫ్ అకడమిక్ ఇంట్రస్ట్‌లో నేను ఒక చార్టర్డ్ అకౌంటెంట్‌ను అడిగాను. ప్రకటన రాగానే ఎవరిదగ్గరైతే నల్లధనం ఉందో వాళ్ళంతా గాభరాగా అయిపోయి గందరగోళమంతా చేస్తున్నారు. ఏం చేస్తున్నారంటే బంగారం కొంటున్నారు. ఇప్పుడు మన హైదరాబాద్‌లో కూడా ఆ బంగారం దుకాణాలలో ఒకర్నో, ఇద్దర్నో జైల్లో వేస్తామని చెప్తున్నారు. ఒక్కటే రోజు ఆయన 3600 మందికి బంగారాన్ని అమ్మినట్లు రశీదులు కేటాయించినారు. ఇరవైనాలుగు గంటలు కాకముందే చేశారు. అక్రమంగా తెచ్చినటువంటి ఇటువంటి బంగారం ఎక్కడైతే ఉంటుందో, వెల్లడి చేయని నల్లధనం ఉంటుందో దానిని తప్పకుండా తీసుకుంటారు. ఆభరణాలను వెల్లడి చేయమంటారు. దానితరువాత ఆస్తులు వెల్లడి చేయమంటారు. నీకున్న ప్రతి ఆస్తిని నువ్వు ప్రకటించాలి. బినామీ ఆస్తులు ఉండడానికి వీల్లేదు. నీకు భూమి ఎంత ఉన్నది, జాగా ఎంత ఉన్నది, స్థలాలు, ఫ్లాట్స్, కార్లు, బంగళాలు, పరిశ్రమలు, వాటన్నింటి విలువ ఇలా అన్నింటినీ వెల్లడి చేయమంటారు. చెప్పలేని ఆస్తులుంటే అవి ప్రభుత్వానికి వెళ్ళిపోతాయి. బినామీలు ఉంటే పోతుంది. దాని తరువాత షేర్‌మార్కెట్ క్లీనప్ చేస్తారు. షేర్స్ రూపంగా ఉండే బ్లాక్‌మనీ అంతా టాప్ టు బాటమ్ క్లీనప్ అవుతుంది. అలాగే ఫారిన్ కరెన్సీ. దినపత్రికలలో మనమంతా కూడా చదివాము. బాధ కూడా కలుగుతుంది. డాలర్ల రూపంలో కొన్నారు. దేశంలో ఎన్ని డాలర్లున్నాయో అన్ని కొని పడేశారు దాచిపెట్టడానికి. విదేశీ కరెన్సీ కూడా ఎంత ఉందో వెల్లడి చేయమంటారు. బినామీ ఆస్తులు పోతాయి. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న నల్లధనం పోతుంది. బంగారం, వజ్రాలు వగైరా ఉన్నటువంటి నల్లధనం పోతుంది. డబ్బు రూపంలో ఉండే నల్లధనం పోతుంది. మనీ లాండరింగ్.. ట్రిప్పింగ్.. బ్రిటీష్ వర్జీనియా ఐలాండ్స్ నుంచి కావచ్చు, సింగపూర్, మారిషియస్‌లాంటి విదేశాలనుండి కావచ్చు. మనీ లాండరింగ్ పేరిట చేతులు మారేటటువంటి అక్రమ లావాదేవీలను ఖతం చేస్తారు. ఇవన్నీ జరుగుతూ, జరుగుతూ చివరికి ఒక ఆంక్షవిధిస్తారు. సమాంతరంగా ఇవన్నీ జరుగుతూ పోతుంటే బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తారు. బ్యాంకు అంటే ఇప్పటి వరకు మనకొక అలవాటుంది, దానికి ఒక బంగళా, దానికొక బ్రాంచ్, బోర్డు, మేనేజర్ ఇదంతా ఉండాలని. క్యాష్‌లెస్ అంటే రూపాయినోటు కనబడకుండా చేస్తారని కాదు. అది సాధ్యంకూడా కాదు. క్యాష్ ఎంతవరకూ ఉంచాలో, మనిషి అవసరాలకు ఎంత అవసరమో అంతవరకూ ఉంచుతారు. చెక్కు ఇచ్చి మార్కెట్‌లో చేపలు కొనుక్కోమని చెప్పే ఒక్కర్ని నాకు చూపిస్తారా ఈ దేశంలో అని నేనే చాలా అమాయకంగా ప్రధానమంత్రిగారిని అడిగాను.

مچھلی کی مارکٹ میں جاتے ،کوئی چیک دے کر آج تک مچھلی خریدا؟

మొన్న మైన్స్ వ్యాపారానికి చెందిన ఒక పెద్ద మనిషి చాలా ఎక్కువగా డబ్బు ఖర్చుపెట్టి పెళ్ళి చేశారు. అటువంటి పెళ్ళిలో కూడా కుంకుమకానీ, పూలువంటి కొన్ని వస్తువులు మార్కెట్లో పైసలిచ్చి కొంటారు తప్ప చెక్కులిచ్చి కొనరు.

ఒక ముగ్గురు వ్యక్తులున్న కుటుంబం ఉంది. వాళ్ళకు అన్నం తిన్న తరువాత ఒకపండు తినే అలవాటు ఉందనుకోండి. అరటిపండ్లు కొనుక్కుంటారు.

وہ چھ موز خریدتے ۔موز کے لئے کوئی چیک دیتے کیا؟ میں پوچھا وزیر اعظم سے ۔

నేను ప్రధానమంత్రిగారితో 70 నిమిషాలు మాట్లాడాను. సరే షబ్బీర్ సార్ దయ. కె.సి.ఆర్‌గారు నల్లడబ్బు మార్చుకోడానికి పోయారు ప్రధానమంత్రిగారి దగ్గరకు అన్నారు. పెద్దమనిషిఆయన. ఆయన దయ. నేను ఇప్పుడేమీ అనను.

جب کیا بات ہوئی میں بتا رہا ہوں شبیر صاحب کو۔ مجھے غلط نہیں سمجھنا۔ وزیر اعظم صاحب اب تو موقع دے پچاس پچاس کا۔ بولو آپ کے دوستوں میں کوئی ہے تو کالے کو سفید کرنے کے لئے۔ کالا نہیں رہ سکتا ہندوستان میں، یہ بات میں پکی بتا رہا ہوں۔ میں اسی لئے بتا رہا ہوں کہ میں نے وزیر اعظم سے بات کی ہے۔ ان سے پوچھا میں کہ اگر clean up کرنا ہے، 20-22 سال پہلے ہم نے جو محنت کی تھی، ہم نے پوچھا کہ کیا یہ اسی شکل میں ہے، تو بولے کہ اسی شکل میں ہے۔

అప్పుడు ఏమవుతుంది? ఇవన్నీ అయ్యాక దేశంలో ట్యాక్సేషన్ సిస్టమ్ కూడా మారుతుంది. ట్యాక్సేషన్ సిస్టమ్ కూడా డెమాలిష్ అవుతుంది. ఇప్పుడున్న గందరగోళ ట్యాక్సేషన్ ఉండదు. మొత్తం క్లీనప్ అంటే అదొక రిలెంట్‌లెస్ ఎఫర్ట్. ఒక్కరోజుతోనో, ఒక్క వారంతోనో, ఒక పదిరోజులతోనో అయ్యేది కాదు. ఇది నోట్ల రద్దువరకే పరిమితమైన అంశం కాదని, నెక్స్ట్ స్టెప్స్ ఇప్పుడు మొదలవుతాయని నిన్న ప్రధానమంత్రిగారు ప్రకటించారు.

ఇంకొక మాట కూడా షబ్బీర్ అలీగారికి మనవి చేస్తున్నాను. తమద్వారా, సభద్వారా ప్రజలకి కూడా పోవాలి. పదిహేను లక్షల కోట్లన్నారు. అదంతా ఎవ్వరూ అనలేదు. అవన్నీ కథనాలు. మందిదంతా ఎందుకు? నా సంగతే చెప్తున్నాను. ఏదో ఊహించుకుని ఏదో మాట్లాడతారు. అధికారికంగా అసలు నేను ఏమీ అనలేదు. పెద్ద నోట్ల రద్దు తరువాత నేను ఎక్కడా మాట్లాడలేదు. ప్రకటన చేయలేదు. కోపంలేదు, తాపంలేదు. ఎవడో పేపరు వాడు రాస్తే దాన్ని పట్టుకుని మాట్లాడతారు. మొదటిసారి అధికారికంగా నేను మాట్లాడింది ప్రధానమంత్రిగారిని కలిసి వచ్చిన తరువాత ప్రధాన కార్యదర్శికి అందరికీ చెప్పి ఇక్కడున్నటువంటి మన మాజీ ఆర్.బి.ఐ గవర్నర్లు వేణుగోపాలరెడ్డిగారిని, దువ్వూరి సుబ్బారావుగారితో సంప్రదింపులు జరిపి, ఇంకా చాలామంది ఆర్థికవేత్తలతో మాట్లాడి మన దగ్గరున్న సీనియర్ అధికారులతో మాట్లాడి ఒక అవగాహన కుదిరిన తరువాత కేబినెట్ సమావేశానికి పిలిచాము, ఏం చెయ్యాలి, మన ముందున్న కర్తవ్యం ఏమిటని? ఆరోజు కేబినెట్ తరువాత ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టినేను మాట్లాడిన మాటనే అధికారికంగా మాట్లాడిన మాట తప్ప నేను ఎక్కడా మాట్లాడలేదు. ఆరోజు మాట్లాడాను. మళ్ళీ నిన్న శాసనసభలో మాట్లాడాను. ఇవాళ షబ్బీర్ సాబ్ ముందు కౌన్సిల్‌లో మాట్లాడుతున్నాను. నేనెక్కడా మాట్లాడలేదు.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): پہلے جو اخباروں میں آیا، جیسے ہی وزیر اعظم declare کرنے کے بعد economy گھٹ جائے گا، اس کا effect غریبوں پر پڑے گا، جیسے ہی آپ وزیر اعظم سے ملے، اس کے بعد آپ نے کہا کہ یہ پالیسی ٹھیک ہے۔ آپ اندر ان سے کیا بات کئے ہمیں تو پتہ نہیں تھا۔ ہم سمجھے کہ دونوں کے درمیان کچھ ملاقات ہوگی، یہ سمجھ کر کہ کچھ understanding ہوگی، اس لئے الزام لگائے لیکن اگر آپ یہی بات کہہ دیتے تو اچھا ہوتا۔ اب نوٹ بندی کا مسئلہ نہیں ہے، اس کے بعد سونے پر بھی بات آئے گی، اس کے بعد زمین کی بھی بات آئے گی، اس کے بعد گھر کا بھی declaration آئے گا۔ یہ تمام چیزیں ہمیں تو معلوم نہیں تھیں۔ اور یہ کوئی نئی چیز بھی نہیں ہے۔ اسمبلی میں آپ نے 1985 میں declare کیا کہ میرے پاس کتنا سونا وغیرہ ہے۔ جیسے ہی ہم oath لیتے ہیں ہر سال income tax assessment داخل کرتے ہیں۔ میں ہر سال داخل کرتا ہوں گا۔

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః థ్యాంక్యూ సార్. టోటల్‌గా క్లీనప్ దిశగా పోతామని ప్రైమ్ మినిష్టర్‌గారు చెప్పారు. దాని తర్వాత ప్రశ్న ఈనాటి రాజకీయాలు. మనందరమూ కూడా దానికి బాధితులమే, ఈరోజు మనందరమూ దానికి విక్టిమ్స్. మన మీద కార్టూన్లు ఏమిటి? మన మీద జోకులేమిటి? పొద్దున లేస్తే మనమేదో దుర్మార్గమైన పనులు చేస్తున్నట్లు, ఇక రాజకీయాల్లోకి వచ్చుడే తప్పనే పరిస్థితి ఉంది. చాలా మంది నిజాయితీగా పని చేసే వాళ్లుంటారు. విలువలు లేకుండా పోతున్నాయి. ఒక వాతావరణం క్రియేట్ అయింది. నేను అడిగితే ప్రధానమంత్రి గారు చెప్పారు. సార్, ఎలక్షన్ రీఫార్మ్స్, పొలిటికల్ రీఫార్మ్స్ రావాలి కదా, పొలిటికల్ రీఫార్మ్స్ రాకుండా ఎలా క్లీనప్ అవుతుందని అడిగాను. టోటల్ క్లీనప్ అంటే రాజకీయాలలో పెట్టే నల్ల డబ్బు మొత్తం బంద్ కావాలి, Recognized political parties కి ఎన్నికల ఖర్చుల కోసం కేంద్ర ప్రభుత్వమే ఫండింగ్ చేయాలి, దానికి మీరు సిద్ధంగా ఉన్నారా అని అడిగాను. He said, I am ready అన్నారు. ప్రక్షాళన ఒక చోట ఉండదు. It is a continuous process. 100% ప్రతి చోటా జరగాలి. Ultimately, at the end వచ్చేది ఏమంటే – రూపాయి ఇచ్చే వాడు ఉండడు, రూపాయి తీసుకునే వాడుండడు. ఎందుకంటే ఫలానా మనిషి నాకు డబ్బు ఇస్తానన్నా కూడా ఎక్కడ దాచుకోవాలి? భూమి రూపంలో దాచుకోలేను, డబ్బు రూపంలో దాచుకోలేను, బంగారు రూపంలో దాచుకోలేను, వజ్రాల రూపంలో దాచుకోలేను, ఇంకెక్కడ దాచుకోవాలి? Corruption free society వచ్చే ఆస్కారం ఉంటుంది. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిష్టర్‌గారు సభలోనే ఉన్నారు, ఆయన సిద్ధిపేట ఎమ్మెల్యేగా ఉన్నారు. మొన్న సిద్ధిపేటలో నగదు రహితం గురించి ప్రయత్నం చేస్తుంటే ఆయన వచ్చి నాకు చెప్పారు. షబ్బీర్ అలీ గారికి, అందరికీ తెలుసు, సిద్ధిపేటలో పెద్ద సంఖ్యలో వ్యాపారస్తులుంటారని. వాళ్లంతా మంత్రిగారి దగ్గరికి వచ్చి ఒక ప్రశ్న అడిగారు. సార్, మేము బేగంబజారు నుంచి సరకులు తెచ్చుకుంటాం, ఇంతకు ముందు వాళ్లు సగం బిల్లు ఇచ్చేవారు, సగం ఇవ్వలేదు. ఇప్పుడు మమ్మలను మొత్తం క్యాష్‌లెస్ చేసి దందా చేయమంటే కొనేవాళ్లు మాదగ్గర కొనకుండా గజ్వేల్‌కి వెళ్లి కొంటారు, లేదంటే హుస్నాబాద్‌కి వెళ్లి కొంటారు, మేము మునిగిపోతాం కదా సార్ అని అడిగారు. Yes, they are right. ఏకదమ్ స్విచ్ ఆఫ్ చేస్తే ఇబ్బందులు వస్తాయి. మీరన్న మాట కరెక్ట్, I agree with you. overnight సాధ్యం కాదు. Overnight చేయమని ప్రధాన మంత్రిగారు కూడా చెప్పలేదు. కానీ ఆ దిశగా ప్రయాణం ప్రారంభం కావాలి. మనకి తెలియదు, ఆ ప్రయత్నం గతంలో జరగలేదు. కానీ డీమానిటైజేషన్ తర్వాత జరిగిన అసెస్‌మెంటు ఏదైతే ఉందో, electronic transactions, bank transactions కి సంబంధించి In India, Telangana State is number one State. Yes, we are number one. ఇది నా స్టోరీ కాదు. కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లీ గారు చెబుతున్నారు, ఆర్‌బిఐ చెబుతున్నది. మొత్తం సర్వే చేసిన ఎకనామిస్టులు తేల్చి చెబుతున్నారు. ఎందుకంటే our strength is our I.T. employees.

حیدرآباد میں سات آٹھ لوگ آئی ٹی employees ہیں۔ ان کو پہلے سے عادت ہے، وہ use کرتے۔ اس کا ایک دوسرا پہلو بھی ہے۔

جو ہم بولے وہ بالکل صحیح ہے، ہمارے حیدر صاحب نے جو کہا وہ بالکل صحیح ہے۔ راتوں رات کوئی بھی total cashless society نہیں کرسکتے۔ ہم بھی نہیں بول رہے ہیں۔ وزیر اعظم بھی نہیں مانتے۔

నేను బ్యాంకర్స్‌ని పిలిచి మాట్లాడితే ఒకసీనియర్ బ్యాంక్ ఆఫీసరే చెప్పారు. ....

ہم لوگ سب دیکھیں گے۔ اگر ملک کا کچھ اچھا ہوتا ہے تو ملک کے لئے، غریب کے لئے کچھ اچھا ہو رہا ہے، عوام کے لئے، کیوں اعتراض کرنا چاہئے، یہ سوال ہے ملک کے سامنے، ہم سب کے سامنے۔

The Prime Minister is also very clear. ఆ బ్యాంకు అఫీషియల్ ఏమి చెప్పాడంటే .. సార్, మా ఉద్యోగులే, మావాళ్లే నేరుగా కార్డు వాడరు. కార్డు స్వైప్ చేస్తారు, ఎటియం నుంచి డబ్బులు తీస్తారు, ఆ డబ్బులను వాడుతారని చెప్పారు. అది జరుగుతోంది. కారణమేమంటే – దేశంలో ఇంత కాలమున్న ప్రభుత్వాలు ఎలా చేశాయి. జరిగింది కాబట్టి అందరూ జరిపించారు. ఎవరూ మినహాయింపు కాదు, మనం కూడా క్యాష్ వాడాం. కానీ ఇప్పుడు ఒకమార్పు దిశగా, అందులో జరిగే గోల్‌మాల్ అంతా పోయి clean country, clear society వస్తుందంటే ఎందుకు వ్యతిరేకించాలన్నది ఇక్కడ పాయింట్. పార్టీల సిద్ధాంతాలు ప్రక్కన పెడితే, నరేంద్ర మోదీ పార్టీ ఏమిటో నాకు సంబంధం లేదు, today Narendra Modi is the Prime Minister of the Country. The Prime Minister of the country has taken an initiative. Why should we oppose bluntly? Why should we support bluntly?

ہم لوگ سب دیکھیں گے۔ اگر ملک کا کچھ اچھا ہوتا ہے تو ملک کے لئے، غریب کے لئے کچھ اچھا ہو رہا ہے، عوام کے لئے، کیوں اعتراض کرنا چاہئے، یہ سوال ہے ملک کے سامنے، ہم سب کے سامنے۔

నిజంగా మంచి జరుగుతుందంటే ఎందుకు వ్యతిరేకించాలి. ఏ కారణం చేత వ్యతిరేకించాలి. మనం గుడ్డిగా వ్యతిరేకత అక్కర్లేదు. గుడ్డి సపోర్టు అక్కర్లేదు.

అధ్యక్షా, ప్రికాషనరీ స్టెప్స్ చెప్తున్నారు మిత్రులు. నిర్ణయం తీసుకున్న తరువాత జరుగుతున్న అక్రమాలేమిటి? నేను అందర్నీ అనడంలేదు. షబ్బీర్ సాబ్ మాట్లాడినప్పుడు శేఖర్‌రెడ్డి దగ్గర రూ.70కోట్లు దొరికాయని చెప్పారు. ఇంకొక దగ్గర రూ.60కోట్లు దొరికాయి. రూ.70కోట్లు కాదు రూ.140కోట్లకు వెళ్ళింది. తెల్లవారి మళ్ళీ దొరికాయి. బ్యాంకు ఉద్యోగస్తులంటే మనకు గౌరవముంది. మంచివాళ్ళు, సిన్సియర్‌గా ఉంటారనుకున్నాము. మరి ఎవరు చేస్తారు ఇది. బ్యాంకు ఉద్యోగస్తులందర్నీ అనడంలేదు నేను. ఎవరైతే దుర్మార్గం చేస్తున్నారో వాళ్ళను అంటున్నాను. ఎందుకు చేయాలి వాళ్ళు.

మా మిత్రుడు ప్రిపేర్డ్‌గా లేరని అంటున్నారు. ప్రిపేర్డ్ అంటే, చిన్న లీక్ అయితే లక్షల కోట్లు తారుమారవుతుంది. యస్, ఈ స్టెప్స్ అట్లే ఉంటాయి. ప్రధానమంత్రిగారు స్వయంగా చెప్పారు. కొన్ని కష్టాలు ఉంటాయి. దయచేసి యాభైరోజులు ఓర్చుకుందాము. నాకు గడువు ఇవ్వండి. వీలైనంత తొందరగా మళ్ళీ సాధారణ స్థితికి తెద్దాము. కానీ అంతిమ ఫలితాలు తప్పకుండా మీరు కోరుకున్నట్లే నాన్ కరప్ట్ కంట్రీని నేను డెలివరీ చేస్తానని, నేను చెయ్యకపోతే మీరు ఏ చౌరాస్తాకి రమ్మంటే అక్కడి వస్తాను, నన్ను కొట్టి చంపండి అని ప్రధానమంత్రిగారు చెప్పారు. He said it. బాధ్యతగల దేశ ప్రధానమంత్రిగారు ఇంత పెద్ద మాట చెప్పినప్పుడు ఎందుకు దానిని మనం గుడ్డిగా వ్యతిరేకించాలి? కష్టాలున్నాయి, తప్పకుండా ఉన్నాయి.

1.20 మ. కష్టాలు ఉన్నాయి, వంద శాతం ఉన్నాయి. లేవని ఎవరు అంటున్నారు. ఒక తెలంగాణలోనే ఉన్నాయా? ఒక హైదరాబాద్‌లో, ఒకమన దగ్గరే ఉన్నాయా? ఢిల్లీలో, ముంబాయిలో, కలకత్తాలో ఉన్నాయి. అన్ని ప్రాంతాల్లో ఉన్నాయి. అధ్యక్షా, మీకు ఇంకో మాట చెప్పాలి. చెప్పక తప్పదు. చాలా సర్వే రిపోర్టులు వస్తున్నాయి. చాలా చోట్ల ఎన్నికల ఫలితాలు వస్తున్నాయి. సామాన్య ప్రజానీకం ఈ దేశంలో ఆశలు పడ్డారు. మొన్న కర్ణాటక నుండి నా స్నేహితులు వస్తే మీ రాష్ట్రంలో ఏమనుకుంటున్నారని నేను వారిని అడిగాను. సార్ 65శాతం ప్రజలు సపోర్టు చేస్తున్నారని, మాకు లాభం జరుగుతుందని ప్రజలు అనుకుంటున్నారని చెబుతున్నారు. మేము ఇంటలిజెన్స్ రిపోర్ట్స్ తెప్పిస్తే, ప్రజల విస్తృత అభిప్రాయం అదే ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇంత పెద్ద స్టెప్ తీసుకుంది. ఏమన్న లాభం జరుగదా అనిచెప్పి ఈరోజు ప్రజలు అనుకుంటున్నారు.

50:50శాతమని ప్రధానమంత్రి గారు ఎప్పుడైతే amnesty పెట్టారో, amnestyలో 25శాతానికి 4 సంవత్సరాలు లాకింగ్ పీరియడ్ పెట్టారు. నాలుగు సంవత్సరాలు లాకింగ్ పీరియడ్ పెట్టి, ఇంట్రెస్ట్ ఫ్రీగా, ప్రభుత్వానికి ఇంట్రెస్ట్ ఇచ్చే అక్కర లేకుండా దానికి గరీభ్ కళ్యాణ్ యోజనా అని పేరు పెట్టినారు. అది ఖచ్చితంగా పేదల కోసమే ఖర్చు పెడతామని చెప్పినారు. తప్పకుండా ప్రజల్లో ఆశ కలుగుతుంది. ఎవరెవరు గొప్ప పని చేసినా అవి చరిత్రలో ఉంటాయి. పార్టీలు కాదు. వాటి సిద్ధాంతాలు ఉండవు.

అవును ఇందిరాగాంధీ గారు ల్యాండ్ సీలింగ్ తెచ్చారు. ఆమె చరిత్రలో ఉంది. దానిని చరిత్రలోంచి ఎవరు తీసేయలేరు. ఎవరు తెచ్చారయ్యా భూసంస్కరణలు అంటే, ఇందిరాగాంధీ తెచ్చారు.

ఖచ్చితంగా వారే తెచ్చారు. ఆ భూ పంపిణీ అయింది. మూడు, మూడు – ఆరు, ఆరు – పది, పది వేల ఏకరాలు జమిందారుల దగ్గర నుంచి ఈరోజు పేదల వద్దకు భూమి పోయింది. దానికి కారణం ఎవరంటే, ఇందిరాగాంధీ. ఆమెనే తెచ్చింది. అది చరిత్రలో ఉంటుంది.

అట్లనే, ఈరోజు నరేంద్ర మోదీ గారు నల్ల ధనం తీసేస్తా, తప్పకుండా పేదలకు సహాయం చేస్తానంటే మనం ఎందుకు వ్యతిరేకించాలే? దయచేసి నా ప్రార్థన ఒకటే. గౌరవనీయులైనటువంటి సభ్యులుగా, ప్రజలకు ప్రాతినిధ్యం వహించే వ్యక్తులుగా మనమే ఓటికోటి మాట్లాడి ప్రజల్లో ఓ భయోత్పాతం సృష్టించవద్దు.

مجھے معاف کرو، آپ کو مشکلات کا سامنا کرنا پڑ رہا ہے۔ پچاس دن کی مہلت دو۔

నిరక్షరాస్యులు ఉన్నారు, కరెక్టేనండి. భారతదేశంలో మొబైల్ ఫోన్‌వాడని మనిషి ఉన్నడా అధ్యక్షా? రిక్షా తొక్కే వ్యక్తి కాదు, తట్టమోసె మనిషి కూడా మొబైల్ ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. చదువు రాకున్నా కూడా నేర్చుకొని మాట్లాడుతున్నాడు. అందువల్ల దయచేసి నా ప్రార్థన ఏమిటంటే, ప్రజలను ఒక భయోత్పాతంలోకి నెట్టకుండా, కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేయకుండా ఎంతమంది వస్తే అంతే సంతోషం రానివ్వండి. 50శాతం వస్తరా, 60శాతం వస్తరా, 70శాతం వస్తరా రానివ్వండి.

సాగునీటి పారుదల శాఖ మంత్రి గారు ఒక ప్రయత్నం చేశారు. ఒక విలేజ్ క్యాష్‌లెస్ అయిపోయింది. It is 100% Cashless. గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మిగతా సభ్యులంతా వెళ్లి మాట్లాడి వస్తానంటే, అంత బందోబస్తు చేసి పంపిస్తా, మీరు వెళ్లి మాట్లాడి రండి. ఆ గ్రామ ప్రజలను తారీఫ్ చేసి రండి. వారి గ్రామంలో ఒక ఆర్వో మిషన్ పెట్టుకొని నీళ్లు కొనుక్కుంటారు. దానికి కూడా కార్డు వాడుతున్నారు. ఒకాయన జేబులో డబ్బులు పెట్టుకొని ముస్తాబాద్ పోతున్నాడు. గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి ముస్తాబాద్ తెలుసు. నీదగ్గర క్యాష్ ఉందికదా ఇయ్యవయ్యా అంటే, లేదు లేదు నేను ముస్తాబాద్ పోతున్నా, ఆ ఊర్లె క్యాష్‌లెస్ కాలేదు కదా, నాకు అక్కడ కావాలి కదా ఇక్కడ కార్డుతోని ఇస్తా అని కార్డుతో ఇచ్చి పోయిండు. అంటే, ఆ గ్రామంలో అంత చైతన్యం వచ్చింది. వాళ్లు అలవాటు చేసుకున్నారు. అయిపోయింది. ఇప్పుడు అకోదర అని ఇంకో గ్రామం అయింది. నిన్న ఆదిలాబాద్‌లో ఒక గ్రామం ప్రకటించారు. నేను మొన్న జిల్లా కలెక్టర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్లకి చెప్పాను. నాకు తెలిసి బహుశా రాబోయే పదిహేను, ఇరవై రోజుల్లో డెబ్బై, ఎనభై, వంద గ్రామాలు క్యాష్‌లెస్‌కి వస్తా ఉన్నాయి. సిద్ధిపేటలో నిన్న కూడా మీటింగ్ జరిగింది. రెండు వారాల్లో సిద్ధిపేట శాసనసభ నియోజకవర్గానికి మొత్తానికి మొత్తం క్యాష్‌లెస్ అయిపోతది.

అకోదర గ్రామంలో వాళ్లు ఒక నియమం పెట్టుకున్నారు. అదేమంటే, ఒక రెండు వందల రూపాయలు నగదు వాడుకుందాం, రెండు వందల పైచిలుకు ఉండేదంతా క్యాష్‌లెస్ అన్నారు, చేసుకున్నారు. రెండు వందల లోపు నగదు వాడుకున్నారు. తరువాత మళ్లీ వాళ్లే సమావేశం పెట్టుకొని డిక్లేర్ చేసుకున్నారు.

جس حد تک ہو سکتا، ہم مدد کریں گے، اگر اچھا کام ہوتا ہے۔

మొత్తానికి మొత్తం క్యాష్‌లెస్ చేసుకున్నారు. ప్రయత్నం చేస్తే తప్పకుండా కొంత జరిగేటువంటి ఆస్కారం ఉంటుంది. అవునూ కష్టాలు ఉన్నాయి. ప్రధానమంత్రి గారే చెబుతున్నారు. నన్ను మాఫ్ కరో అని చెబుతున్నారు.

آپ کے فیصلے سے ہماری ریاست کو نقصان ہوا۔

చూద్దాం మనం, యాభై రోజుల్లో ఏమవుతుందో చూద్దాం. ఖచ్చితంగా నేను మోదీ గారికి యాభై రోజుల వరకు సపోర్టు చేస్తానని, next step start కావాలని కోరుతున్నానని శ్రీ నితీష్ కుమార్ గారే స్టేట్‌మెంట్ ఇచ్చారు. మనం కూడా చూద్దాం. ఎందుకు మనం perturb అవుదాం. ప్రజలని ఎందుకు కన్‌ఫ్యూజ్ చేద్దాం. నిజంగానే ఒకవేళ అటువంటి పరిస్థితి తలెత్తితే అధ్యక్షా, Government of India యొక్క ఆదాయం కావచ్చు, initiate Government of Telangana State కావచ్చు వీటి ఆదాయం multifolds, manifolds పెరుగుతుంది. గవర్నమెంట్ మనీ అంటే, పబ్లిక్ ఫండ్ అధ్యక్షా, అది ప్రజల డబ్బు. ప్రభుత్వాల దగ్గర డబ్బు జమ అయితే అవి ఎక్కడికి పోతాయి. ఖచ్చితంగా సంక్షేమానికి, అభివృద్ధికి పోతాయి. ఊహించనటువంటి పరిణామాలు జరుగుతాయి. అందువల్ల దయచేసి గౌరవ సభ్యులకి నా ప్రార్థన ఏమిటంటే, మనం bluntగా వ్యతిరేకించే అక్కర లేదు, bluntగా సపోర్టు చేసే అక్కర లేదు. ఎటూ సైడ్ తీసుకోకుండా వేచి చూద్దాం, మంచి గొప్ప reform అనుకున్నప్పుడు మనం చూద్దాం. చూసి ఒకవేళ ఆ దిశగా పోకపోతే, total clean up కాకపోతే ఖచ్చితంగా వ్యతిరేకిద్దాం. ఖచ్చితంగా వ్యతిరేకిస్తాం, ఎందుకు వ్యతిరేకించమండి?

దేశానికి మంచి జరుగుతది, దేశంలో మనం కూడా భాగం కాబట్టి, మనకు కూడా మంచి జరుగుతదనే ఒక ఉన్నతమైన ఆశలో ఉన్నాం. ఖచ్చితంగా జరగాలి. కానీ ఏమైనప్పటికీ ఒక్క మాట మాత్రం ఈ సందర్భంగా I want to put it on record. ఇది చరిత్రలో ఉండిపోయే మాట. మనమే ఇబ్బందులు పడ్డాం. ఈ దేశంలో ఇంకా పేదలు సహనం మహించడానికి సిద్ధంగా లేరు. ఉన్నోడు, ఉండే పోతున్నాడు. లేనోడు లేకనే ఎండే పోతున్నాడు. ఇప్పటికే చాలా దూరం పోయింది. మనమే నక్సలిజం సమస్యతోని చాలా సఫర్ అయ్యాం. నక్సలిజం ఎందుకు వస్తుందండి. విపరీతంగా అసమానతలు ఉంటే, భరించరానటువంటి దోపిడీ ఉంటే, తిరుగుబాటు వస్తది. ఈరోజు తెలంగాణ రాష్ట్రం అయింది, ఎందుకైంది అధ్యక్షా? ఎక్కువ భరించ రాకుండా వ్యవహారం జరిగింది కాబట్టి, ప్రజలు విజృంభించారు. అందరూ ఒకటైపోయారు. మా రాష్ట్రం వస్తే మేము బాగుపడతామని ప్రజలు తెచ్చుకున్నారు. అట్లనే అసహనం కూడా హద్దులు దాటితే, ప్రజలకు పరీక్షలు పెడితే కష్టం అయితది. చిన్న, చిన్న అసౌకర్యం వేరు. శాశ్వతంగా నా గతి ఇంతే, నా బ్రతుకు ఇంతే అనుకుంటే కష్టం.

ఒక్క మాట అధ్యక్షా, ఈరోజు మన సంగతి ప్రక్కన పెడదాం. స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏండ్లు గడిచిపోయాయి. దళితులు మా బ్రతుకులు మారలేదని అంటున్నారు. ర్యాండమ్‌గా మనం ఎక్కడికైనా పోదాం, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు. మన రాష్ట్రంలో అలంపూర్ నుండి కాగజ్‌నగర్ దాకా. ఎటు అంటే అటు పోదాం. ఏ గ్రామానికైనా పోయి, ఆ గ్రామ చౌరస్తాలో బండి ఆపి ఈ ఊర్లో పేదోళ్లు ఎవరయ్యా అని అడిగితే దళితులు అని చెబుతారు. ఆ పరిస్థితి ఎందుకుండాలి? ఇంకా ఎన్ని ఏండ్లు ఉండాలి? ఎన్ని దశాబ్దాలు ఉండాలి? ఈరోజు గిరిజనులు, అట్లే Nomadic BCs, MBCs(Most Backward Classes), అగ్రవర్ణాల్లో ఉన్నారు దరిద్రులు. అగ్రవర్ణాల్లో బిక్షమెత్తుకునే వారు ఉన్నారు, జీతానికి పని చేసేవారు, వ్యవసాయ కూలీలున్నారు. ఏ కులం, మతం లేకుండా ఈ పేదలుగా ఇంకా ఎన్నేండ్లు ఉండాలి? వారి ఖర్మనా? సోషలిజం అని చెబుతాం, రైట్ అని చెప్తావు. ప్రాథమిక హక్కులంటావు. రాజ్యాంగముంటుంది. అందరుంటారు. అన్నీ బరాబరి ఉంటాయి. అక్కడ మాత్రం మార్పులేదు. ఇటువంటి వ్యవస్థ పోవాలంటే ఎప్పుడో ఒకచోట, ఎక్కడ్నో ఒకచోట కచ్చితంగా ప్రబలమైనటువంటి పని జరగవలసిన అవసరం ఈ దేశంలో ఉన్నది. ఆ పని ఈరోజు నేను చేస్తానని ఒక ప్రధానమంత్రి బయలుదేరిండు. నేను చెప్పలే ఈ మాట. ప్రధానమంత్రిగారు చెప్పారు. Let us also wait.

آپ کے فیصلے سے ہماری ریاست کو نقصان ہوا۔

ఆ ఒక్క మాట మాత్రం వాస్తవం షబ్బీర్ అలీగారు. మీరు చెప్పింది కరెక్టు. నోట్ల రద్దు కన్నాముందు కంటి నిండా నిద్రపోతుండేవాడ్ని. బహు సంతోషం ఉండేది నాకు. మంచిగా 31 జిల్లాలు చేసుకున్నాము. బ్రహ్మాండమైన రియల్ ఎస్టేట్ బూమ్ వచ్చింది. హైదరాబాద్‌లో కూడా అద్భుతమైన బూమ్ వచ్చింది. షబ్బీర్ అలీగారూ, గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 39 శాతం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ మీద గ్రోత్ వచ్చింది. State Owned Revenue(SOR) విషయం గురించి నేను గర్వంగా చెప్తున్నాను. నేను చెప్తే ప్రధానమంత్రిగారు కూడా షాక్ అయ్యారు.

شبیر صاحب نے پوچھا کہ کیا تبدیلیاں کر رہے ہیں؟ کتنا نقصان ہوا ہماری ریاست کا؟ بالکل نقصان ہوا ہے ہماری ریاست کا۔ کتنا ہوا، کیا ہوا، کتنا نہیں ہو رہا ہے لیکن کچھ حد تک ضرور نقصان ہے۔

అని చెప్పాను. నేను దాచుకోలేదు. నేను తాత్కాలికంగా ఫేజ్ అయ్యాను. క్యాష్ స్విచ్ ఆఫ్ అయినప్పుడు, మారకం లేనప్పుడు తప్పకుండా ఆ గ్రోత్ తగ్గుతుంది. తప్పదు. రూపాయి మారకం లేనప్పుడు ట్యాక్స్ ఎట్లా వస్తుంది. తగ్గుతుంది. కాకపోతే ఆర్.బి.ఐ మాజీ గవర్నర్లు, ఆర్థికవేత్తలు చెప్పిందేమంటే తాత్కాలికంగా మొదటి క్వార్టర్‌లో కొంచెం ఇంపాక్ట్ ఎక్కువగా ఉంటుంది. రెండవ క్వార్టర్ వరకూ కొంచెం కుదురుకుంటుంది. మూడవ క్వార్టర్‌లో మళ్ళీ సాధారణ స్థాయికి వచ్చేసి సానుకూల దృక్పథంలోకి పోతుందని చెప్పారు. ఆర్థికవేత్తలు ఇది వాపు, బలుపు అని అంటున్నారు. భూములకు ఏం ధరలు అధ్యక్షా. హైదరాబాద్‌లో ఏం ధరలు? ఎవరైనా మిడిల్‌క్లాస్, లోయర్ మిడిల్‌క్లాస్ వాళ్లు ఇల్లు కట్టుకోగలరా? ప్లాటు కొనగలుగుతారా హైదరాబాద్‌లో? అది వాపు. ఆ రియల్ ఎస్టేట్ బూమ్ ఏంటో, ఆ కథేంటో. మారుమూల గ్రామాల్లో ఎకరా పది లక్షలు, పదిహేను లక్షలు. ఏమైనా బంగారం పండిస్తున్నారా. ఇప్పుడు ఏమవుతుంది. ఆ వాపు దిగుతుంది. నిజమైన బలుపు ఉంటుంది. హెచ్చుతగ్గులు ఏదైతే ఉందో అది తగ్గుతుంది. నిజమైనటువంటిది, నిఖార్సయినటువంటిది ఉంటుంది. ధరలు అందుబాటులో ఉంటాయి. అవినీతి తగ్గుతుంది. మొత్తం క్లీనప్ కనుక జరిగితే 100 శాతం ఈ దేశం అన్ని విధాలా ముందుకుపోతుంది. అందులో ఎవరికీ సందేహం ఉండాల్సిన అవసరంలేదు. 22 సంవత్సరాల క్రితం మేము చేశాము. దీనిగురించి మాకు తెలుసు. దీనిలో ఎవ్వర్నీ వదలరు. స్టెప్ బై స్టెప్ ఈ స్కీము ఏదైతే ఉందో వందశాతం రాజకీయ నాయకులు కూడా దీనికి అతీతం

కాదు. చాలా సంతోషం. రాజకీయ నాయకుల మీద ఈరోజున్న చులకన భావన పోతుంది. మన గౌరవం పెరుగుతుంది. ప్రజా జీవితంలో ఉన్నందుకు తృప్తి మిగులుతుంది మనకు. అంతా కూడా ప్రక్షాళన అవుతుంది. ఒక ఆరోగ్యకరమైన వాతావరణం వస్తుంది. మనందరమూ కూడా ఆశిస్తున్నాం. జరిగితే అద్భుతం, బ్రహ్మాండం. మరి అట్లా జరుగుతుందనే వారు నాతో చెప్పారు. నిన్న కూడా స్టేట్మెంట్ అదే విధంగా ఉంది. అందువల్లనే మేము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని చెప్పాము. ఒక మంచి జరుగుతుంది. దేశంలోనే ఒక ర్యాడికల్ మార్పు వస్తుందన్నప్పుడు తప్పకుండా ఎవరో ఒకరు ముందడుగు వేయాలి. అట్లాగే ఉంటుంది. పది లక్షల కిలోమీటర్ల ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుంది. నేను తెలంగాణ కోసం బయలుదేరినప్పుడు

کیا کیا ہوگا؟ کیسے ہوگا؟ کیا ہوا ہے؟ یہ سوال کرتے ہیں۔ ہمت ہے تو ہر راستہ نکلتا ہے۔ اس کو کوئی روک نہیں سکتا۔
نہیں ہے ہر راستہ۔

అందువల్ల ఒక మంచి జరుగుతుందని ఆశించి మనందరమూ కూడా అనుకుంటున్నాము. షబ్బీర్ అలీ గారు అడిగిన ప్రశ్నలలోకి వెళితే తప్పకుండా రెవెన్యూ లాస్ కొంత ఉంటుంది మనకు. అయితే నా అభ్యర్థన ఒక్కటి. మన దగ్గర ఒక సిస్టమ్ ఉంటుంది. ఏ నెల ఆదాయం ఆ నెల రాదు మనకు.

روزانہ 16-17 کروڑ روپے ٹیکس آتے تھے، اب 11 کروڑ ساڑھے دس کروڑ 10 کروڑ کے نیچے تو نہیں گیا۔

అక్టోబర్ నెల కమర్షియల్ ట్యాక్స్ నవంబర్‌లో వస్తుంది మనకు. నవంబర్‌ది డిసెంబర్‌లో వస్తుంది. డిసెంబర్‌ది జనవరిలో వస్తుంది. ఈ క్యాష్ క్రంచ్‌వల్ల ఉండే ఇంపాక్ట్ మనకు వాస్తవంగా చెప్పాలంటే నెక్స్ట్ మంత్ మనకు యాక్యురేట్ ఫిగర్ వస్తుంది. కొద్దిగా తగ్గుదల ఉంది.

ఎక్సైజ్ ఉంది, దానిలో పెద్ద తరుగుదల లేదు అంటే పూర్తిగా కిందికి పోయినటువంటి పరిస్థితి లేదు. పెట్రోలు మరియు డీజిల్ అమ్మకాలు యథావిధిగా ఉన్నాయి. గౌరవసభ్యులకు ఈ విషయాలు తెలియాలి కాబట్టి నేను చెబుతున్నాను. మన రాష్ట్రానికి వచ్చేటటువంటి 48 శాతం వ్యాట్ ఎక్సైజ్, పెట్రోలు మరియు డీజిల్ పైననే వస్తుంది. మిగిలిన 52 శాతం వ్యాట్ వేరే అమ్మకాలపై వస్తుంది. కాబట్టి ఈ రెండు రంగాలలో ఇప్పటివరకూ అంతగా పెద్ద ఇబ్బంది కనపడడం లేదు. మిగిలింది,

25-30% کا نقصان تو ضرور ہے accurate figure ابھی آپ کو جنوری میں ملے گی، کس کا کتنا نقصان ہوا ہے exact کیا ہے
figure کیا ہے۔

దానిపై నేను మౌనం పాటించి రాలేదు, నేను ప్రధానమంత్రి గారిని అడిగాను. అయ్యా, మీరు ఇంత పెద్ద స్టెప్ తీసుకున్నారు, మీరు దయచేసి you have to take the people on board.

آپ نے جو سوال کیا، میں نے وزیر اعظم سے پوچھا۔ یہ میں نے کیا، میں نے پوچھا۔ شادی کرنے کے لیے بولے تو پیسے نہیں دے رہے، یہ کیا ہے
صاحب، یہ ہماری کا ہے؟ یہ کیا انصاف ہے؟ جو دے رہا ہے آپ نے بالکل صحیح کہا....

వెంటనే వివాహాల కోసం రూ. 2.50 లక్షలు తీసుకోవచ్చని ఇచ్చారు.

میں نے کہا کہ ایک طرف سے ... کی طرف ڈھائی لاکھ، کی طرف ڈھائی لاکھ تک کہا کہ ضرور ... کریں گے بول کر رہے۔

Indian is a cash economy even today.

అధ్యక్షా, informal sector అనేది చాలా పెద్ద వ్యాపారం. చేపలు అమ్మేవారు కావచ్చు, కూరగాయలు అమ్మేవారు కావచ్చు, మాంసం అమ్మేవారు కావచ్చు, చాలా ఉన్నాయి. హైదరాబాదులో రంజాన్ పండుగ సందర్భంలో మన రాష్ట్రంలో ఉండే మన ముస్లిం ఆడబిడ్డలు కావచ్చు, మన ముస్లిం సోదరులు కావచ్చు, వారు ప్రత్యేకంగా కొత్త బట్టలను కొనుగోలు చేస్తారు. ఆ బట్టలు ఎక్కడ పడితే అక్కడ అంతటా దొరకవు. హైదరాబాదులో చార్మినార్ వద్ద చార్ కమాన్ నుంచి పిస్తాహౌజ్ వరకూ ఉండే షాపులలో అవి దొరుకుతాయి. అక్కడ స్పెషల్ ఐటమ్స్ దొరుకుతాయి. అక్కడ ఏమైందంటే, వాడెవడో బాంబు పెట్టి పోయాడు. ఆ వెంటనే పోలీసువారు అక్కడకు వచ్చిన వారందరినీ తీసుకెళ్లారు.

ఆ నాలుగైదు లక్షల డబ్బు ఆయనది కాదు. అది బిజినెస్ టర్నోవర్. దానిలో 5 లేక 6 శాతం ఆయనకు మిగులుతుంది. రంజాన్ సమయంలో చార్మినార్ వద్ద మంచి సరుకు దొరుకుతుంది కాబట్టి సూర్యాపేట నుంచి, మహబూబ్‌నగర్ నుంచి, నల్గొండ నుంచి వస్తారు లేదా నిజామాబాదు జిల్లా కామారెడ్డి నుంచి వచ్చి సరుకు కొనుగోలు చేసి తిరిగి వెళ్లి వారు అమ్ముకుంటారు. బ్యాగులో రూ. 4 లక్షలు కనపడితే పోలీసులు వచ్చి ఈ డబ్బు ఎక్కడిది, ఏ బ్యాంకు నుంచి తీసుకువచ్చావు అని అడిగితే ఏ బ్యాంకు నుంచి తెచ్చింది ఎలా చెప్పాలి? చార్మినార్ వద్ద మొత్తం వ్యాపారం బంద్ అయిపోయింది. వాళ్లు నాకు ఫోన్ చేశారు. మక్దూమ్ బ్రదర్స్ అనే వాళ్లు నాకు బాగా పరిచయం. నాలుగవ, ఐదవ నిజాం జనరేషన్ నుంచి ఆ షాపు ఉన్నది. ముషారఫ్ సాబ్ పాకిస్థాన్ అధ్యక్షునిగా ఉన్నప్పుడు కూడా ఆయనకు షేర్వాణీని వాళ్లు పంపించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి గాంచిన షాపు అది. ఆయన నాకు స్నేహితుడు. పోలీసులు చాలా గందరగోళం చేస్తున్నారు, సార్‌ను ఒకసారి తిరిగి వెళ్లమని మా ఫారూఖ్ సాబ్‌తో ఆయన చెప్పి పంపాడు.

میں گیا، جا کر پورا یہاں سے وہاں تک پڑ یا ترا کیا۔

నేను అక్కడకు వెళ్లి "సంవత్సరానికి ఒకసారి రంజాన్ పండుగ వస్తుంది, ఆ సమయంలో వాళ్లని ఏడిపించే దుర్మార్గాన్ని బంద్ చేయాలని" నేను పోలీసు కమీషనరుతో మాట్లాడి చెప్పాను. అప్పుడు పరిస్థితి కొంచెం మెరుగైంది.

وہ کہیں سے آتا۔ حیدرآباد سکندرآباد میں دو چار لاکھ روپے کا سامان خریدتا۔ اپنے شہر میں بیچ لیتا، دس بیس ہزار کچھ کما لیتا۔

ఈ విధంగా informal sectorలో మనవద్ద చాలా బిజినెస్ ఉంది.

یہ کہاں کا پیسہ ہے؟ کون سے بینک سے لائے؟ کیا بولنا کون سے بینک سے لائے؟

రూ.24 వేలు ఇస్తామని అన్నారు. కానీ, అవి ఇవ్వకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బంది అయింది. దానిపై నిన్న కోర్టు కూడా డైరెక్షన్ ఇచ్చింది. ప్రారంభంలో ఒక వారం రోజులపాటు మేము చెప్పినట్లు అమలు కాలేదు, దానిని ఇప్పుడు రెస్టోర్ చేస్తున్నాము, తప్పకుండా చెప్పిన మేరకు డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చని మొన్ననే శ్రీ అరుణ్ జైట్లీ గారు చెప్పారు.

క్యాష్‌లెస్ అంటే నూరు శాతం క్యాష్‌లెస్ కాదు అని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ అరుణ్ జైట్లీగారే చెప్పినారు. నూరు శాతం కాదు. స్వీడన్‌లో, బ్రస్సెల్స్‌లో హయ్యస్ట్ క్యాష్‌లెస్ ఉంది. అక్కడ కూడా 83 శాతం ఉంది. నూరు శాతం అక్షరాస్యత ఉన్న అమెరికా దేశంలో కూడా 78 లేదా 79 శాతం క్యాష్‌లెస్ మాత్రమే ఉంది.

ہاں ایک بات صحیح ہے۔ آپ نے جو کہا میں اس سے متفق ہوں۔

మన భారతదేశంలో కూడా క్యాష్‌లెస్‌తో పాటు క్యాష్ కూడా ఉంటుంది. అంతేగానీ, నూరు శాతం వీలు కాదు.

یہاں ایک چیز بتانا ہے۔ یہ بہت ضروری ہے ہمارے لئے اہم ہے۔ تلنگانہ ریاست کی شکل میں ہم کو جیسا بچنا ہے، جینا ہے۔ جینا چاہتے ہم کو کیا کرنا چاہئے آج کے دن میں؟ جیسا کہ 29 States ہیں، ان میں سے ہم ایک ریاست ہیں۔ ہم اکیلے نہیں ہیں اس ملک میں۔ سب کے ساتھ جو ہو رہا ہے وہی ہمارے ساتھ ہو رہا ہے۔ ہوتا کیا ہے؟ جو جلدی جاگ جاتا، جو جلدی ہوشیار ہو جاتا وہ زیادہ فائدہ میں رہتا۔ اسی لئے میری آپ تمام لوگوں سے گزارش ہے۔۔۔

My humble request to all the Members, ఎవరు ముందుగా మేల్కొంటారో వారు బాగుపడతారు. ఈరోజు ఇది మన నిర్ణయం కాదు. మనది ప్రేక్షక పాత్ర. ఇది మన పరిధిలో లేదు. దానిలో మనకు హక్కు లేదు. ఏమి చేయాలని అంటే, ఉన్న పరిస్థితుల్లో మన ముందున్న మార్గం ఏందో మనం ఎంచుకోవాలి. ఎందుకు రాష్ట్రప్రభుత్వం నేడు క్యాష్‌లెస్ వైపు పోదామని అంటున్నది? దానికి కారణం ఏమిటి? ఈరోజు భారతదేశంలో ఒక పరిస్థితి ఉత్పన్నమైంది. ఈ పరిస్థితిలో

اس situation میں ہمیں اپنی ریاست کو بچانا ہے۔ تو کیسے کیا ہے؟ جتنا زیادہ circulation آپ مارکٹ میں لائیں گے، اتنا آپ کو نکلیں آئے گا۔ لانے کا طریقہ کیا ہے؟ اس کا ایک ہی طریقہ ہے۔ Cashless کی طرف لے کر جائیں۔ Bank transactions کی طرف لے کر جائیں۔ There is no way. کوئی چارہ ہی نہیں ہے تو کرنا کیا چاہئے ہم کو؟

అందువల్లనే రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుని, to bring back the normalcy, సాధారణ పరిస్థితులు మళ్లీ తేవడానికి maximum efforts చేద్దామని చెప్పి ప్రయత్నాలు ప్రారంభించడం జరిగింది. ఎవరైతే tech savvy ఉన్నారో, సురేష్ చందా గారు మన ప్రభుత్వంలో సీనియర్ కార్యదర్శిగా ఉన్నారు. పశుసంవర్థక శాఖలో కార్యదర్శిగా ఆయన పనిచేస్తున్నారు. వారిని అధ్యక్షులుగా పెట్టి ఒక టాస్క్‌ఫోర్స్‌ను నియమించడం జరిగింది. "టి వ్యాలెట్" అనే ఒక తేలికైన మొబైల్ యాప్‌ను తెచ్చే ప్రయత్నం మన ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ చేస్తోంది. అది అతి త్వరలోనే వస్తుంది. కార్డు లేదా స్వైప్ మెషీన్లు అని అనుకుంటున్నారు. అట్లా కాదు. అల్టిమేట్‌గా భారతదేశంలో క్యాష్ ఎన్ని రకాలుగా చెలామణీ కాబోతుందంటే,

Swipe machine کی بات آپ نے جو کہا شبیر بھائی، صحیح کہا۔ 78,000 میں سے 70% صرف حیدرآباد میں ہیں۔ باقی شہروں میں نہیں ہیں، کم ہیں۔ پورے ہندوستان میں 15 لاکھ ہی Swiping machines ہیں۔ ضرورت ہے دس کروڑ مشینوں کی۔ اور وہ بنتے بھی تین ملکوں میں، تین کمپنیوں میں۔ حیدر صاحب نے جو کہا وہ صحیح کہا۔ دوسرا کوئی لے ہی نہیں سکتا۔ اس کا password رہتا، کوڈ رہتا، اس کا alignment رہتا، وہ بینک سے رہتا۔

అవి ఎక్కడపడితే అక్కడ కొనలేము. అంటే, చెక్కు ద్వారా ట్రాన్సాక్షన్లు జరగాలి, స్వైప్ మెషీన్ ద్వారా జరగాలి, మొబైల్ యాప్ ద్వారా జరగాలి, ఇంకా రకరకాలుగా ఉన్నాయి. ఈరోజు 51 మొబైల్ యాప్స్ అందుబాటులో ఉన్నాయి.

ایک پے ٹی ایم ہے بول کر لوگ سمجھ رہے ہیں۔ اور کئی ہیں۔ اور کئی آگئے۔ حیدر صاحب نے کہا کہ cyber crime کی کیا guarantee ہے؟ کوئی guarantee نہیں ہے۔ چوری آج بھی ہیں، آج نہیں ہیں کیا؟ رہے تو کل بھی رہیں گے۔ لیکن اس کے لئے بھی وزیر اعظم اور مرکزی حکومت سوچ رہے ہیں کہ کس طریقے سے cyber laws ہم لا سکتے ہیں۔ آپ دیکھئے گوگل پوری دنیا میں چلتا۔ لیکن it is banned in China۔ چین میں گوگل نہیں ہے۔ ہم کو بھی کچھ ایسا کرنا پڑے گا۔ بجٹ کب ہو سکتا ہے گا۔ اس میں مرکزی حکومت لگی ہوئی ہے کہ ہم کس قسم کا قانون لا سکتے، کیا کر سکتے۔ ایک طرف پوری تیاریاں ہو رہی ہیں۔ یہ اندھا دھند نہیں کیا گیا۔ ہم لوگ بھی دیکھیں گے کہ کیا آتا، کیا نہیں آتا۔

ఈ విధంగా క్యాష్ ట్రాన్సాక్షన్ ఉంటుంది, చెక్ ట్రాన్సాక్షన్ ఉంటుంది, మొబైల్ యాప్ ట్రాన్సాక్షన్ ఉంటుంది, కార్డు స్వైపింగ్ ఉంటుంది, అనేక రకాలుగా బహుముఖంగా ఉంటుంది. అల్టిమేట్‌గా నాకున్న అవగాహన మేరకు అన్ని ట్యాక్సులు రద్దయిపోయి దేశంలో రెండే ట్యాక్సులు ఉంటాయి. ఒకటి, జి.ఎస్.టి., రెండవది, బి.టి.టి. అంటే బ్యాంకు ట్రాన్సాక్షన్ ట్యాక్స్ ఉంటుంది. అక్కడ ఎవరూ తప్పించుకోలేరు.

1.40 మ. నేను, షబ్బీర్ అలీ కూడా రైతులమే. రైతులు పంట అమ్మి డబ్బులు తీసుకొని వెళ్లిపోతారు. ఇప్పటి వరకు అలా నడిచింది కాబట్టి అలానే సాగుతుంది. అమెరికా లాంటి దేశాలలో కూడా రైతులకు ట్యాక్స్ లేదు. నేను రైతును, నాకు పంట పండుతది, ట్యాక్స్ లేదు కాబట్టి కట్టను. నా దగ్గర ఎన్ని పైసలు ఉంటాయో దానికి లెక్క ఉండదు. But now, those who are not liable for tax also have to file their returns. ఎవరైతే ట్యాక్స్ కట్టనవసరం లేదో వారు కూడా యాన్యువల్ రిటర్న్స్ ఫైల్ చేయాలి. అలా దాఖలు చేయడం వలన, షబ్బీర్ అలీగారు రైతుగా ఉన్నారు వారికి ఎంత పంట పండింది, ఎన్ని సార్లు బ్యాంక్‌లో చెక్కులు వేశారు? వారి యొక్క క్రెడిట్ హిస్టరీ రికార్డు అవుతుంది. అలా చేయడం వలన రైతుకే మంచిది. నా క్రెడిట్ హిస్టరీ బిల్లు అవుతుంది, దాని వలన యాసంగిలో, వానాకాలం పంటలో ఎంత వేశాము అనేది తెలుస్తుంది. ఎవరికీ భయపడవలసిన అవసరం లేదు. కొంత మందికి కొంత నష్టం జరిగిన మాట వాస్తవం.

నవంబర్ 8వ తారీఖున తీసుకున్న నిర్ణయం అప్పటికప్పుడు తీసుకున్నది కాదు. ఒకరైతు ఉన్నాడు మధ్యాహ్నం పొలం అమ్మాడు, ఇంట్లో డబ్బు పెట్టుకున్నాడు, రాత్రికి నోట్ల రద్దు నిర్ణయం జరిగింది. తెల్లవారేటప్పటికి డబ్బులు చెల్లడం లేదు. భూమి పోయింది. కొంత మందికి ఇలాంటి ఇబ్బందులు జరిగాయి. జరగటం లేదని అనడం లేదు, జరుగుతాయని ప్రధానమంత్రిగారు చెప్పారు. అంతిమంగా గొప్ప దేశాన్ని తయారు చేయడం కోసం, గొప్ప ఎకానమీ కోసం కొన్ని త్యాగాలు చేద్దామని వారు రిక్వెస్ట్ చేశారు. రామచంద్రరావుగారు చెప్పినట్లు ప్రజలను నిజంగా అభినందించాలి. ఎంత సహనశీలం! దేశ ప్రజలందరూ కష్టపడుతున్నారు. అధ్యక్షా డబ్బు కొరత, చిన్న నోట్లు లేకపోవడం ఇవన్నీ, నేను అనుకుంటున్న వ్యూహంలో భాగమే అయి ఉంటుంది.

టి.వి.లో చూశాం, కొందరు డబ్బును గంగానదిలో పారేసారని, కాల్చివేశారని, బంగారం కొన్నారని విన్నాం. అనేక విభాగాలలో డబ్బును దాచి పెట్టడం వలన మనిషి ఎక్కడో ఒకచోట దొరుకుతాడు. ఎవ్వరూ కూడా నల్ల డబ్బును కలిగి ఉండకపోతే, నల్ల ఆలోచనలు మాయమవుతాయి. తప్పకుండా మంచి సమాజం వస్తుంది. ఆ దిశగా ప్రయాణం చేద్దామని కేంద్రప్రభుత్వం చెప్పినప్పుడు దానిని వ్యతిరేకించవలసిన అవసరం లేదు. సానియా మీర్జాకి సంబంధించిన పెళ్లిలో ఇబ్బంది పడ్డారని తెలిసింది. కొన్ని ఇబ్బందులు వస్తాయి కాదనడం లేదు. ఎవరి దాకా ఎందుకు నాకే జరిగింది. ఢిల్లీకి వెళ్లాలి, డబ్బులు లేవు. బ్యాంకు మేనేజర్‌కి ఫోన్ చేసాను. ఢిల్లీలో కూడా నాకు బ్యాంక్ ఖాతా ఉన్నది, నేను పార్లమెంటు సభ్యుడిగా చేసినప్పుడు జీతంగా వచ్చిన డబ్బు రూ.10 లక్షలు దానిలో ఉన్నాయి. చెక్కు రాసి పంపగా నాకు రూ. 24 వేలు ఇచ్చారు వాటిని తీసుకొని వెళ్లాను. మా మనవడు అడిగితే రూపాయి కూడా ఇవ్వడం లేదు. డబ్బులు లేవు. సెల్ఫ్ డిసిప్లెన్ కూడా వస్తుంది. ఇదివరకు ఎలా ఖర్చు పెడుతున్నాం, ఇప్పుడు ఎలా ఖర్చు పెడుతున్నాం అనేది మనకే తెలుస్తుంది. దీని వలన నష్టం లేదు, కొంచెం అసౌకర్యం ఉంది. నాలుగు రోజులు ఓపిక పడితే చాలు.

میں اللہ سے دعاء کررہاہوں، ہردن دعاء کررہاہوں کہ یہ بالکل عمل ہوجائے، ایک سچا اوراچھا ہندوستان ہمیں حاصل ہوجائے۔ سب کے لئے اچھاہو۔ اس پر مکمل عمل ہوجائے، یہ پورے طور پر کامیاب ہوجائے۔

అది చాలా లాభం తెస్తుంది. ప్రధానమంత్రిగారు నాకేం పోయేది లేదు, అర్థం చేసుకొని సహకరిస్తే నేను సపోర్ట్ చేస్తా అన్నారు. మనం అన్ని రకాలుగా సపోర్ట్ చేయాలి. ఫెయిల్ అయితే చరిత్ర అవుతుంది. సఫలం అవుతాడా, విఫలం అవుతాడా అనేది కాలం చెబుతుంది. నా ప్రార్థన ఏమిటంటే ఇది మన పరిధి అంశం కాకపోయినా తమరు అంగీకరించారు. రాష్ట్రంలో కొంత ఇబ్బందిగా ఉంది వాస్తవమే కానీ దీనిగురించి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాట్లాడటం లేదని అనుకోవద్దు. తప్పకుండా మన కన్సర్న్ ఉండాలని రామచంద్రరావుగారు, షబ్బీర్ అలీగారు, రజ్వీగారు చెప్పడం జరిగింది. మేము కూడా కొన్ని పద్ధతులు ఆలోచిస్తున్నాము.

آپ کے صدر اسدالدین اویسی صاحب سے میں نے بات کی۔ کیا کیا کرنا چاہئے بولے تو وہ ایک مشورہ دئے۔ GHMC کے ذریعہ جو کھانا کھلایا جارہا ہے، وہ ڈبل کردو بولے تو میں نے اس کو ڈبل کردیا۔ غریب لوگوں کو اچھا کھانا مل رہا ہے۔

రియల్ ఎస్టేట్‌లో కూడా కొన్ని హెచ్చు, తగ్గులు ఉన్నాయి. వాటిని నాలుగు మూలలలో సరిచేయడం జరుగుతుంది.

تاکہ ان کو روزگار مل سکے۔

రాష్ట్రప్రభుత్వం వలన కాగలిగిన చర్యలు తీసుకుంటూ, కేంద్రం తోటి ఎప్పటికప్పుడు మంతనాలు సాగిస్తున్నాము. మన ఆర్థిక మంత్రిగారు జిఎస్‌టి సమావేశాలకు వెళ్లారు. ఖచ్చితంగా బలంగా చెప్పారు. మాకు అవసరం లేని పెద్ద నోట్లు పంపుతున్నారు, అలా కాదు మాకు ఖచ్చితంగా వెయ్యి లేదా రెండు వేల కోట్లు చిన్న నోట్లు పంపమని చెప్పడం జరిగింది. ప్రతిసారీ వాళ్ల దృష్టికి తెస్తూనే ఉన్నాము. మనం చేయాల్సిన ప్రయత్నం నిజాయితీగా ఇప్పటికి చేస్తాము.

నా ప్రార్థన ఏమిటంటే జనవరి 2017 సంవత్సరంలో పెద్ద డ్రైవ్ తీసుకుందామనే ఆలోచనలో ఉన్నాం. విలేజ్‌క్యాష్‌లెస్, టౌన్‌క్యాష్‌లెస్ దిశగా పోవాలని ప్రయత్నం చేస్తున్నాము. ఆ ప్రయత్నంలో దయచేసి అందరూ పాల్గొనండి. దానివల్ల రాష్ట్రానికి మంచి జరుగుతుంది. రాష్ట్రంలో ఆదాయం తిరిగి ప్రభుత్వానికి వస్తుంది. రాష్ట్రం నిలబెట్టుకున్న వాళ్లమవుతాము. క్యాష్‌లెస్ ట్రాన్సాక్షన్‌వైపు పోయే దిశగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి చదువుకుంటున్నటువంటి విద్యార్థులు, ఉద్యోగులు, లాయర్లు, డాక్టర్లు, ప్రజా ప్రతినిధులు ఎవరెవరు విద్యావంతులున్నారో వారందరూ దయచేసి భాగస్వామ్యం తీసుకోవాలి.

ఆ నాడు స్వాతంత్ర్య పోరాటం జరుగుతుంటే స్వాతంత్ర్యం రావడానికి ఎలాగైతే వెళ్లారో, అలాగే అంతకు ముందు తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు ఆ విధంగా చూశాం. నేను ఒక సందర్భంలో ఒక ఉదాహరణ చెప్పాను. అరె! ఇంత డబ్బు లేకున్నా ప్రజలను ఛానల్‌వాళ్లు ఇంటర్వ్యూ చేస్తే ఫరవాలేదండి, తాత్కాలికంగా ముందు ఇబ్బంది పడినా తరువాత లాభం జరుగుతుంది కదా అని ప్రజలు చెబుతున్నారు. కొంతమంది తిడుతున్నారు. కొంతమంది మెచ్చుకుంటున్నారు. ఎందుకు ప్రజలు రకరకాలుగా మాట్లాడుతున్నారని కొంత మంది మిత్రులు అడిగారు. నేను ఒక జ్ఞాపకం చేశాను. ఇప్పుడు కూడా చెబుతున్నాను. ప్రజలు ఎప్పుడు సహకరిస్తారంటే అంతిమంగా మాకేదో మంచి జరుగుతుందన్నప్పుడు.

అధ్యక్షా, మీరు ఆ రోజు టిఎన్‌జిఓ అధ్యక్షులుగా ఉన్నారు. నేను ఉద్యమ నాయకుడిగా ఉన్నాను. సకల జనుల సమ్మెకు పిలుపునిచ్చాం. ఆ సమ్మె 64 రోజులు జరిగింది. మధ్యలో తెలంగాణ ప్రజలు పెద్ద ఎత్తున జరుపుకునే బతుకమ్మ, దసరా పండుగలు వచ్చాయి. బతుకమ్మ పండుగకు బస్సు ట్రిప్పులు ఎక్కువ వేయించమని అడుగుతారు కానీ, మనం బస్సులు బంద్ పెట్టాము. తమకు గుర్తు ఉండే ఉంటుంది. 64 రోజులు తెలంగాణ కోసం సకల జనుల సమ్మె చేస్తే అద్భుతంగా ప్రజలు మనకు సహకరించారు. వాళ్లకు అసౌకర్యంగా ఉన్నా చేశారు ఎందుకు, అంతిమంగా మాకు తెలంగాణ వస్తుందని, వస్తే లాభం చేకూరుతుందని ఒక ఓపిక ఉంది కాబట్టి.

ఈ రోజు దేశం మొత్తం మీద పేదలు, చిన్న చిన్న రైతులు, నిజాయితీ పరులు, నల్లధనం పోవాలని కోరుకునేవారు, ప్రపంచాన్ని శాసించే మంచి భారతదేశం కావాలనుకునే వారు ప్రధానమంత్రి చేసిన పని విజయవంతం కావాలి, ఈ నల్లధనం పోవాలి, దుర్మార్గం పోవాలి అనే మాట చెబుతున్నారు. షబ్బీర్ అలీ గారికి నా యొక్క చిన్న విన్నపం.

آٹھ تاریخ کو declare کیا، آٹھ تاریخ کو encounter ہوا۔ اس سے پہلے کے پیچھے ہیں نہ بھائی؟ آج چھوٹے چھوٹے تاجروں کی ضرورت نہیں ہے۔ ایک اچھا کام ہو رہا ہے۔ اچھے کام کے لئے یہ قدم اٹھایا گیا۔ دیکھتے ہیں ہم بھی انتظار کریں گے۔ جب تک دو مہینہ تک ہے مدد کریں گے۔ بچھ جانے کا نہیں ہے۔ کسی حد تک تو ہم اپنی ریاست کو بازو کر سکے۔

ఇంత పెద్ద చర్య తీసుకున్నప్పుడు, ఎందుకు మనం సపోర్ట్ చేయకూడదు. నరేంద్ర మోదీ గారు భారతీయ జనతా పార్టీకి సంబంధించిన వారు. నేను తెప్పించిన ఇంటలిజెన్స్ రిపోర్టులో పేద ముస్లిం సోదరులు కూడా సపోర్టు చేసి మాట్లాడినట్లుగా తెలిసింది.

ہاں بھائی ہا اچھا ہوتا ہے تو سب کے لئے اچھا ہے۔ ملک سے غریبی جاتی ہے تو اس سے ہمارا بھی فائدہ ہوتا ہے۔

అనే మాట మాట్లాడుతున్నారు. వాళ్ల సిద్ధాంతాలు పక్కకు పెట్టారు. ఎందువల్ల, దేశం మొత్తానికి ఒక మంచి జరుగుతుందనే ఆశ. ఒక అవగాహన ప్రజలలో వచ్చింది కాబట్టి, తప్పకుండా జరగాలని కోరుకుంటున్నారు. అందులో మనం పాత్ర వహించ గలిగితే మనం కూడా చరిత్రలో ఉంటాం అధ్యక్షా!

మనమందరం వెయ్యి సంవత్సరాలు బ్రతకము. రాజకీయాలు నడుస్తూనే ఉంటాయి, డెమోక్రసీలో ఓటమి, గెలుపు జరుగుతూనే ఉంటుంది. మంచి చేస్తే గెలుస్తాం, మంచి చేయకపోతే ఓడిపోతాం. కానీ ప్రజలు శాశ్వతం, దేశం శాశ్వతం. ఆ ప్రయత్నం జరుగుతుంది కాబట్టి దయచేసి మనం కూడా మన పాత్ర వహిద్దాం. ఓపికతో సపోర్ట్ చేద్దాం. అప్పటికి ప్రధానమంత్రి విఫలమయితే ఆ బాధ ఆయనే మోస్తారు. ఆ క్రెడిట్ ఆయనకే పోతుంది. ఇంత పెద్ద నిర్ణయం తీసుకున్నప్పుడు ఆయన అసలు విజయవంతులు అవుతారా, కారా వేచి చూద్దాం. మన వంతు సహాయం మనం చేద్దాం. తెలంగాణ రాష్ట్రంగా తప్పకుండా క్యాష్‌లెస్ వైపు తీసుకెళదాం. దయచేసి సభ్యులందరూ జనవరి 2017 సంవత్సరంలో జరిగేటువంటి కార్యక్రమంలో మీరు కూడా పాల్గొనండి. ప్రజలను ఎంకరేజ్‌చేయండి. వారిని కన్ఫ్యూజ్ చేయకుండా ఉందాం. మంచి జరిగితే సమిష్టిగా ఆహ్వానిద్దాం, ఆస్వాదిద్దాం. చెడు జరిగితే అందరం కలిసి సమిష్టిగా పోరాటం చేద్దామని మనవి చేస్తూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సోమవారం 19వ తేదీ ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేయడమైనది.

(Then the House adjourned at 1.50 P.M. to meet again on 19th December, 2016 at 10.00 A.M.)

☺☺☺

**"Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad."**